# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

*A Literary Magazine from The Telugu Fine Arts Society, Inc.*





Bulk Rate
US Postage

Address Correction Requested


***April 1996***

# తెలుగు జ్యోతి

THE TELUGU FINE ARTS SOCIETY, INC.

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
**450 Westend Ave. # 60, North Plainfield, NJ 07060**

తెలుగు కళా సమితి

*********************************
సంపుటి:13 ఏప్రిల్ 1996 సంచిక:4
*********************************



**Board of Trustees 1996 & 1997**

*President*
Dr. Rama K. Jonnada
77 Hillcrest Avenue
Morristown, NJ 07960
P: (201) 267-1764
F: (201) 455-0874
emai: jonnada1 @ chelsea.ios.com

*Secretary*
Mr. Raghav Ponnaluri
450 Westend Ave., #60
No. Plainfield, NJ 07060
P: (908) 754-2063

*Treasurer*
Mr. Seshu Tatikola
P: (908) 238-1681
F: (908) 238-1681

**Committees**

*Annual Cultural Events*
Mr. C. Siva Kumar
(908) 417-5921

*Membership Services & Community Affairss*
Mr. Satyanarayana Jasti
(516) 294-8424

*Special Programs*
Dr. D. Srinivasa Rao
P: (914) 838-0840
email: dsr@vnet.ibm.com

*Editor, Telugu Jyothi*
*Dr. Kidambi Raghunath*
*1 Woodlake Drive*
*Piscataway, NJ 08854*
*P: (908) 463-0876*
*F: (908) 463-1221*


**ముఖచిత్రం:**
**కొమ్మల్లో కోయిల**
**–భారతి భావరాజు**
**Parsippany, NJ**

## మామాట

మన సంపాదకులు కిడాంబి రఘునాథ్‌గారి గుండెకి మార్చి 23న క్రొత్త 'ప్లంబింగ్' (బైపాస్) చేశారు. ఆయనది చలాకి అయిన గట్టి గుండె కనుక ఐదు రోజులలోనే ఇంటికి వచ్చేసి, త్వరత్వరగా కోలుకుంటున్నారు. అందుచేత ఈ నెల తెలుగుజ్యోతిని తయారు చేయవలసిన బాధ్యత భారతి, నేను పుచ్చుకున్నాం.

రఘునాథ్‌గారిని చూడడానికి వచ్చిన మిత్రులు రకరకాలుగా సలహాలు ఇస్తున్నారు. ఆయన చేయవలసినవి, చేయకూడనివి, తినవలసినవి, తినకూడనివి (ఇవే ఎక్కువ) , జీవిత ధోరణిలో అవసరమైన మార్పులను చర్చిస్తున్నారు. కొంతమంది అనుకున్నారుట రఘునాథ్‌గారి సతీమణి వంటలు బ్రహ్మాండంగా ఉండడం కారణం అయివుంటుందని. నాకు ఇవన్నీ తెలియదు కాని ఒక నమ్మకం మాత్రం ఉంది... చాల తృప్తి, ఆనందం ఇచ్చే పనులని చేయడాని ఎంత కష్టపడినా ఆరోగ్యం పాడవదని. రఘునాథ్‌గారు చేయవలసిన పనుల జాబితా తయారు చేసినప్పుడు తెలుగుజ్యోతినికూడా ఉంచుకుంటారని ఆశిద్దాం. ఇటువంటి పనులలో ఆసక్తి ఉన్నవాళ్ళు కొంత సహాయం చేయడానికి ముందుకు వస్తే ఇంకా బాగుంటుంది. ప్రభ రఘునాథ్, భారతి భావరాజు కథలు, పద్యాలు తెలుగులో టైపు చేస్తున్నారు గంటలు, గంటలు పడుతున్నా. తెలుగు టైపు చేయడానికి సహాయం అన్నిటికన్న ముఖ్యం. చిరునామా చీటీలు (లేబుల్స్) అంటించి, తెలుగుజ్యోతి ప్రతులను జిప్‌కోడ్ క్రమంలో సర్ది, తపాలా కచ్చేరికి అందించడం లాంటి పనులలో కూడ సహకరించవచ్చు. ఆలోచిస్తారుగా!

ప్రతి నెలలాగే ఈ మాటు జ్యోతి కూడ రకరకాల రచనలతో వెలుగుతోంది...కథలు, మెఱుపులు, లేఖలు, పద్యాలు, గేయాలు, విమర్శలు, విశేషాలు, ప్రకటనలతో. చాలాకాలంనుంచి ఈ దేశంలో ఉంటూ తెలుగు మర్చిపోతూన్న వాళ్ళు ప్రతినెల తెలుగుజ్యోతి చదువుతూంటే మరచిపోయిన మాతృభాష మళ్ళీ గుర్తుకు వస్తుంది. (మరేమనుకోకండి, తెలుగులో మాట, వ్రాత నాకు కూడా తడబడుతున్నాయి ఈమధ్య. జ్యోతిలో చక్కని తెలుగులో రచనలు వ్రాసేవారి మీద నాకు బోలెడు అసూయ!) – మూర్తి భావరాజు.

## విషయసూచిక


| | |
|---|---|
| మామాట ................................ | 2 |
| From the President ......... | 3 |
| పేలావతారం. ...సుధేష్ణారెడ్డి .............................. | 5 |
| 20 Questions....Bharati Kalasapudi..... | 9 |
| హైదరాబాదులేఖ......ముదిగొండ శివప్రసాద్..... | 11 |
| ఆలస్యం ..... రాధికా నోరి .......................................... | 12 |
| ముందు జాగ్రత్త .. ఎన్.ఎస్.ఎన్. మూర్తి ... | 14 |
| సత్యమేదైవం ..... సుదర్శన్ రాజ్..................... | 15 |
| మెఱుపులు .....వేమూరి వేంకటరామనాథం ... | 17 |
| మాటాడరా ... మంత్రవాది శ్రీరామమూర్తి ... | 18 |
| మనుషులూ, ... దేవరకొండ శ్రీనివాసరావు ... | 19 |
| యొర్హే లూయిస్ బోర్హేస్ కవితలు ... పి.వి.జి. | 20 |
| ప్రేమలేఖ వ్రాస్తే ... దూపాటి శేషకుమారాచార్యులు | 22 |
| నా రాముడు ... రాధికా.. శాస్త్రి ..... | 24 |
| నరసింహా ! ...దూసిధర్మారావు ... | 25 |
| పిల్లలు ....శ్రీనివాస ఫణికుమార్‌డొక్కా..... | 26 |
| సమస్యాపూరణం ..రామభద్ర, ఫణికుమార్ డొక్కా | 27 |
| ఉగాది ... ధూపాటి ... | 27 |
| ఆవాహన ... సీరియల్ ... ముదిగొండ శివప్రసాద్ .. | 29 |
| మాతృప్రేమ ... రాజ్యలక్ష్మీ రంగారావు ... | 32 |
| పెర్వర్టెడ్ జీనియస్ ... దివాకర్ పేరి ... | 33 |
| Love ... Bulusu Lakshman ... | 34 |
| Do not go gentle ... Kanaka Prasad ... | 34 |
| వడ్రంగి పిట్ట .... ఆర్.ఎస్.కె.మూర్తి ... | 35 |
| Application Form............. | 36 |
| Matrimonials....... | 37 |
| Answers to 20 questions..... | 38 |



EDITORIAL COMMITEE: Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Ms. Bharati Bhavaraju, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Dr. K. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Laxminarayana Tangirala.


++++++++++++++++++++++++++++++++++++++++++++


ADVERTISEMENT DONATIONS:
Inside full page: $300, Half Page:$175, Quarter Page: $100 per year. For cover ads please calll the editor. Our year starts in January and we usually prorate the ads thru December.


*********************************************


The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.


============================================


We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.........TFAS & TJ Committees.


============================================

## FROM THE PRESIDENT....

April 1996

### Dear Members/Guests:

On March 16, 1996, we had our first program for this year, namely, Sangeeta Murthy Traya Dinotsavam at Somereset, N.J. I am pleased to repor* to you that the program was a great success. One of the participants commented that coming to this program is like coming to a family function. The violin concert given by our own young artist Arun RamaMurthy was simply superb!

During the program, we conducted an opinion survey of participants and attendees about how we should organize TriMurthy Day in future years. Results of the survey are presented below. We want to express our thanks to all the participants and attendees who responded to the survey.

We want to thank the following twenty-four members of our community for providing lunch with home cooked food at the program: Vimala Arunachalam, Tara Balachandran, Vijayalaksmi Balu, Bharati Bhavaraju, Jayasri Bhupathy, Vijaya Chalikonda, Sulekha Cheruvu, Kanakadurga Devarakonda, Sudha Devulapalli, Saroja Ganapathi, Rama Gurumurthy, Savitri Jonnada, Nirmala Kocherlakota, Bhavani Krishnamurthy, Ramani Munagala, Madhavi Polepalli, Parvathi Ponnaluri, Prema Prasad, Padma Sridhar, Mythili Srinivasan, Sudha Sundararajan, Manu Das Tadepalli, Sarojini Tanabalasingham, and Kanaka Tatikola.

Prabha Raghunathan organized Sangeeta Murthy Traya Dinotsavam every year since its inception. However, due to some unavoidable circumstances, Prabha was not able to attend this year. In her absence, her *daughter* Usha took responsibility and did a superb job in running the program very smoothly. I was writing in these pages for the past three months that we should plan a transition of running our activities to our young adults. Here is a living example of what I am talking about. To Usha, I want to say that we all are *very* proud of you , and thank you for coming forward.

### *Results of Opinion Survey For Future Celebrations of Sangeeta Murthy Traya Dinotsavam*

TFAS has been celebrating Sangeetha Trimurthy Dinotsavam since 1983. Over the years, more than 500 adults and children performed on the stage and over 4000 people participated in the celebrations. It has been observed in recent times that many other organizations are conducting Trimurthy day about the same time every year. TFAS felt it is time to reassess its program to make it more relevant to the participants and attendees. As a result, on March 16, 1996, during its Trimurthy Dinotsavam, TFAS conducted a survey. Results of that survey are summarized below. TFAS will use these results in formulating agenda for its Trimurthy Dinotsavam programs in future years.

Total number of respondents to the survey are *forty-two.*

*Question 1:* Would you like to see competitions conducted in future programs?
*Results:*
I) Eighteen out of forty-two (18/42) want to see competition
ii) Ninteen out of forty-two (19/42) do *not* want to see competition
iii) Four out of forty-two (4/42) have no opnion
iv) One out of forty-two (1/42) wants competetion, and yet give opportunity to others

*Question 2:* Indicate your preferences: Group Singing
( ) Follow current practice ( ) Sing only one composition for each composer (Vatapi, Endaro, and Kamaskshi).
*Results:*
i) Twenty-eight out of forty-two (28/42) want current practice to continue
ii) ten out of forty-two (10/42) want to see limit on number of songs
iii) Four out of forty-two (4/42) have no opinion

*Question 2:* Indicate your preferences: Participants
( ) Follow current practice ( ) Reduce time by half by minimizing participants to: ( ) 30 adults and children
( ) 30 adults only ( ) Children willing to compete only
( ) other (please specify in additional comments)
*Results:*
i) Fourteen out of forty-two (14/42) wants current practice to continue
ii) Twenty-one out of forty-two (21/42) wants a reduction in time
a) Fourteen out of twenty-one (14/21) wants participation of thirty (30) adults & children
b) Four out of twenty-one (4/21) wants participation of children willing to compete only
c) Three out of twenty-one (3/21) offered other suggestions
iii) Seven out of forty-two (7/42) offered no opnion

*Question 2:* Indicate your preferences: Invited Artist
( ) Follow current practice ( ) Eliminate completely
*Results:*
i) Thirty-five out of forty-two (35/42) wants to continue having an invited artist program
ii) Three out of forty-two (3/42) wants to see elimination of invited artist program
iii) Four out of forty-two have no opinion

*Question 3:* Would you like to see the following new format in future programs? Restrict the program to four hours with Pooja, Group Singing, and 2 mini-concerts by talented local artists. In this format, there will be no individual participation.
*Results:*
i) Twenty-three out of forty-two (23/42) do not want to adapt the proposed new format
ii) Twelve out of forty-two (12/42) wants to see new format adapted
iii) Seven out of forty-two (7/42) have no opnion

SUGGESTION from one participant: Distribute printed copies of Pancharatna Kritis.

*Rama K. Jonnada*
*President, TFAS*

**మీ యింటిపై ఋణాలను తగ్గించవలెనన్నా , మీ వసతిసౌకర్యాలను ఉచితంగా చర్చించదలచుకున్నా**

**శ్రీ ఎర్రమిల్లి సత్యనారాయణమూర్తిగారిని సంప్రదించండి**

*కొత్త నివాసాన్ని కొనదలచుకున్నా, ప్రస్తుత నివాసపు ఋణాలను పొదుపుచేయదలచుకున్నా ఎన్నో ప్రణాళికలనివ్వగలము.*





U.S. MORTGAGE LENDERS

INCORPORATED

**BUYING OR SELLING A HOME ?**
BEFORE YOU PICK UP THE PAPER PICK UP THE PHONE CALL AND ASK FOR

**MURTHY YERRAMILLI**
YOUR COMMUNITY REALTORS AT

**WEICHERT REALTORS ®**

**908-297-0200** **908-821-7309**
**908-405-8863** **(PAGE 24 HOURS)**

**For your residential, commercial and business needs.**

We also offer free market analysis, free pre-qualification and free school reports.

I am a notary public too.

**Home Owners**



$ave
$50,000 to $100,000

ON YOUR EXISTING HOME LOAN

*Without* **REFINANCING !!!**

FREE INFORMATION AND A FREE COMPUTER MORTGAGE ANALYSIS

**908-297-0200** CALL: **908-821-7309**
**908-405-8863** **(PAGE 24 HOURS)**

# పేలావతారం

సుధేష్ణారెడ్డి, La Plata, MD

ఆ ఆదివారం మా అత్తగారున్నారని పెందరాళే లేచి కాఫీ చేస్తున్నాను. మా అత్తగారు స్నానం చేసి, పూజకానిచ్చి బీరకాయ కబుర్లు చెబుతున్నారు. ఈ అమెరికాలో బీరముక్కలు వేయించి ఆపళాన తినేస్తారు (పాన్ ఫ్రై అంటారు.) చక్కగా నువ్వుపొడి వేసి కాసిన్ని పాలుపోసి చేస్తే, ఆ కూర ఎంతవండినా చివరతినే వాళ్ళకి దొరకదట (ఇండియాలో ఇక్కడలాగా అందరూ ఒకేసారి ఆడా, మగా కలిసి కూర్చుని తినరుగా.) అందుకే ఈ కూరని ఆడబిడ్డల కూర అంటారట – అని మా అత్తగారు చెప్పున్నారు. పద్ధతి ప్రకారం చివర తినే కోడళ్ళకి ఆకూర దొరకదు గాబోలు. ఆ కబుర్లువింటూ కాఫీ ఆవిడ చేతికిచ్చి నేను ఆరంగుళాల పొడవున్న మగ్గులో కాఫీ తీసుకొని అత్తగారి దగ్గర మరికొన్ని బీరకాయ కబుర్లకోసం కూచున్నాను. మా అత్తగారి కబుర్లువింటే కాలం ఇట్టే రేసులో హార్సులా కదలిపోతుంది. నవ్వుతూ, తానొవ్వక, ఢమరుక చప్పుడు చేయక, పక్కింటి కప్పులేపువారు ధన్యులు సుమతీ! అన్నట్లు కొందరు చిన్నగా నవ్వుతూ ఇతరుల ఇంటికప్పు, నెత్తికొప్పు ఊడబెరికి ఊళ్ళో మంచివాళ్ళుగా చలామణి అయ్యేవాళ్ళున్నారు కాని, మా అత్తగారు కబుర్లలో ఏనాడు ఎవ్వరి పరువునుగాని, పవరునుగాని వేలం వేయరండి. నాఫ్రెండ్సంతా మా అత్తగారున్నారంటే ఆవిడతో కబుర్లు చెప్పుకుంటారు. నాకు మొదట్లో జెలసీగా ఉండేది. జాహ్నవి అత్తగారు వచ్చినపుడు–ఆవిడతో మాట్లాడితేనే చిరాకు పడిపోయేది. అందరూ ఊరుకుంటారా! గుసగుసలు ఊదేసారు. అదిచూసి నా జెలసీని పింక్ రంగులోకి మార్చుకున్నాను. ఆవిడకి కొడుకంటే ప్రాణం. గ్రాండు చిల్డ్రను అంటే వాళ్ళకు గాలి గట్టిగా తగలనివ్వరు. నాతరం మనిషి కాకపోయినా ఆడవాళ్ళ రైట్స్ అంటే మల్లెతీగలా అల్లుకుపోతారు. ఎనీవె, కాఫి సిప్ అవుతుండగా డోర్‌బెల్ వినిపించింది. తలుపు కన్నంలోంచి చూస్తే ఎదురింటావిడ నుంచుంది. ఆవిడెప్పుడొచ్చినా వెనకాలే ముగ్గురమ్మాయిలు, ఒక అబ్బాయి గునగున లాడుతూ వచ్చేస్తారు. ఆదివారం అంత పొద్దున్న ఏమిటా! అని నైట్‌గౌన్ సరిచేసుకుని తలుపు తీసాను––ఆవిడ మొహంలో గాభరాచూసి 'వ్వాట్ హాప్పెన్డ్' అని అడిగాను.

' ఐయామ్ సారి టు డిస్టర్బ్ యు ఆన్ సన్‌డే మార్నింగ్––లుక్ ఎట్ దిస్! హెల్ప్ మి వాట్ టు డూ.' అంటూ చేతిలో ఉన్న ప్లాస్టిక్‌బేగ్‌ను ఒక చేతిలోంచి మార్చి దూరంగా పట్టుకుంది. ఆ బేగ్‌ని, ఆమెని చూస్తున్న అత్తగారు, ' ఆ సంచిలో ఏముందే! మడికట్టుకున్నదన్లా అలా దూరంగా పట్టుకుంది'

' కిమ్! ఆ బేగ్‌లో ఏమిటి'

' ఐయామ్ వర్రీడ్. లుక్ ఎట్ దీస్ ఇన్‌సెక్ట్స్! ఐ ఫౌండ్‌దెమ్ ఇన్ కేటీస్ హెయిర్' పదేళ్ళ కేటి తలకి స్కార్ఫ్ కట్టుకుంది.

' మిసెస్ ఢీ ( నా పేరు దేవకి. పేరును కూనిచేయడంలో వీళ్ళను మించిన వాళ్ళు ఉండరు.) ఎస్టర్‌డే ఐ స్క్రాచ్‌డ్ మై హెయిర్– వావ్! యూ డోన్ట్ బిలీవ్ వాట్ఐగాట్! ఐ గాట్ లైవ్ ఇన్‌సెక్టట్ ఇన్‌మై నెయిల్.' అంటూ ఒక్క గుక్కలో చెప్పి, చేతిలోఉన్న నేప్‌కిన్ తెరిచి చూపించింది.

' దేవకీ! ఏమయిందట?' అత్తగారు ఆత్రంగా అడిగారు.

' తల్లో పేలున్నాయట.'

' థాంక్ గాడ్! నీ రూములోంచి మారుతాను. నా పిల్లోకూడ నువ్వే తీసుకో '

సిసింద్రీ లాంటి మిలనీ అంది.

కిమ్ పిల్లలందరిని టి.వి. ముందరకు తోసి నన్ను చేయి పట్టుకుని బాత్‌రూంలోకి తీసికెళ్ళి–– ప్లాస్టిక్ బేగ్‌లోని–సో కాల్డ్ ఇన్‌సెక్ట్స్‌ను చూపించింది. కేటీ బెడ్‌షీట్లన్నీ వాష్ చేసిందట. పేలని తెలిసినా ఒసారి షీటులోకి తొంగిచూసాను. అందులో చచ్చిన పేలున్నాయి. కేటి తల్లో ఇంకా ఉన్నాయి. ఏంచెయ్యాలి అని గాభరా పడుతూ అడిగింది. ' డు యు థింక్ షి షుడ్ సీ హర్ పీడియాట్రీషన్?అంది. అంత వర్రీ కావలసిన పనిలేదు. క్వెల్ షాంపూ వాడు అని చెప్పాను. పేలు తల్లోతప్ప ఎక్కడా ఉండవని మనకి తెలిసినట్లు వీళ్ళకి తెలీదు. అత్తగారు కేటి తల స్కార్ఫ్ ఊడదీసి తల పాయలుగాచేసి ఒ పేనుతీసి బొటనవేలి గోరుమీద పెట్టి గబుక్కున రెండో బొటనవేలి గోరుతో హత్య చేశారు. కిమ్ గుడ్లప్పగించి చూస్తోంది. ' అలా తల్లో చెయ్యిపెడ్తే వాళ్ళకి నచ్చదు.' అని చిన్నగా అన్నాను. అత్తగారు గబుక్కున చేయి తీసేసుకున్నారు.

' వాష్ యువర్ హేండ్స్. స్టోర్స్ తెరవగానే షాంపూ తెస్తాను.' అంటూ కిమ్ వెళ్ళిపోయింది.

' నల్లగా నిగనిగలాడుతూ ఉండాల్సిన జుట్టు– ఎండుగడ్డిలా, పీచుపీచు పిట్టలగూడులా ఉందేమిటి! ఆ పేలు గూడ పాలిపోయినట్లున్నాయి. వాళ్ళ రక్తంతాగి వాటికారంగు వచ్చిఉంటుంది. మన తల్లో పేలు నల్లగా ఉంటాయి.'

మన వెంట్రుకలు నలుపే కాని అందరి రక్తం ఒకేరంగులో ఉండాలే! ( రాయల్ బ్లడ్ బ్లూ అనుకునే విజ్ఞానులున్నారుగా!)

' అనిటా! డోంట్ టచ్ కేటీ, ఉయ్ విల్ త్రో హర్ ఇన్ టుది బేస్‌మెంట్' అదేదో కోరంటీన్ చేస్తున్నట్లు చెప్పింది.

' ఇదేం విడ్డూరమే! తల్లో పేలుంటే రోజు బట్టలన్ని వాష్ చేస్తానంటుందేమిటి! సన్న పళ్ళ దువ్వెనతో దువ్వేస్తే పోయె.'

' వీళ్లకవన్నీ తెలియవు. పేలకి షాంపూ వాడతారు. ఈర్లకి (ఎగ్స్) వినేగర్ నీళ్ళలో కలిపి వాడతారు'.

' నా చిన్నప్పుడు గొల్లరంగి అందరి తల్లో పేలు, ఈర్లు చేయితో తీసేసేది. దాని తొడమీద తలపెట్టి అది పేలు చూసేలోగా హాయిగా నిద్ర పోయేదాన్ని.'–అత్తగారు చిన్ననాటి మురిపాలు చెప్పున్నారు.

ఒకరోజు బీరకాయలు తెచ్చాను. అత్తగారు చెప్పినట్లు కూరచేయాలి. గుత్తిబీరకాయ కూర వండడానికి సరంజామ ఒకచోట చేర్చుతున్నాను. డోర్‌బెల్ వినిపించింది. అత్తగారు వెళ్ళారు.

' హల్లో పేలావతారం! కమిన్'

నా పక్కనే నన్ను సాధిస్తున్న అనిత ' మా మ్, కేటీ ఈజ్ హియర్. ఐ గాట్టుగో' ఝామ్మంటూ వెళ్ళిపోయింది......

*With Best Compliments from* **THOGA VISWAM**

# Viswam Financial Services

Financial Strategies for the 90's

- **Business** ✦ **Executive**
- **Professional** ✦ **Personal**

**Compensation**
**Benefit**
**Investment**
**College Funding**
**Pre-Retirement**
**Estate**
**Planning**

## VISWAM FINANCIAL SERVICES

25 Mechanic St.
Red Bank, NJ 07701
☎ (908) 530-9312

826 Inman Ave.
Edison, NJ 08820,
☎ (908) 396-4860

Our *Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality PROFESSIONAL, FINANCIAL, INVESTMENT AND INSURANCE SERVICES.

We are associated with the NORTHWESTERN MUTUAL LIFE and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

### INSURANCE PRODUCTS

- Life Insurance
- Insured Savings Plan
- Disability Income Plan
- Children's Education Plan
- Health Insurance Plan
- Visitors' Medical Insurance

### INVESTMENT PRODUCTS

- Stocks, Bonds, Mutual Funds
- C.Ds, Money Market Funds, Zero Coupon Bonds

### RETIREMENT PLANS

- IRA and Keogh Plans
- Pension Plan
- Profit Sharing Plan
- 401(k) Plan
- Funding Options - Securities and CDs

### ANNUITIES

- Fixed & Variable

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

**Hindu Temple And Cultural Society Of USA, Inc.**
**Sri Venkateswara Temple (Balaji Mandir) & Community Center**
(Non-profit tax exempt organization, ID# 22-3003436)
**780 Old Farm Road, Bridgewater, NJ 08807;**
**Telephone: (908) 725-4477**

---

*presents a scintillating*

## Carnatic Vocal Music Concert

*(to raise funds for the construction of Sri Venkateswara Temple*

**By**

# Padmashree Dr. K. J. Yesudas

*accompanied by*

**Bangalore Thyagarajan - Violin**
**Thiruvarur Bhaktavatsalam - Mridangam**
**Thirupanithura Radhakrishnan - Ghatam**
**Sritharan - Thambura**

## Saturday, May 4, 1996, 6:00 pm
## at New Providence High School, New Providence, NJ

**Admission:** **Sponsors $50/person,**
**General Admission: $20/person; $50/three persons**
**Students: $15/person (with student ID)**

---

**For tickets, please contact:**

| | | | |
|---|---|---|---|
| Temple: | (908) 725-4477 | Uma Vallabhaneni: | (201) 337-6283 |
| Geetha Prasad: | (201) 762-3720 | Sankara Rao Polepalle | (908) 264-7422 |
| S.S. Iyer: | (908)238-1119 | Ramakrishna Chalikonda: | (908) 873-3773 |

---

**Directions**: (1) Traveling on Rte.78 West(from Parkway, Turnpike, New York, etc.)
Take 78 West to Exit 43 (New Providence and Berkeley Hts). Turn right at the end of exit ramp. Turn right at 2nd light into Mountain Ave. At 3rd light turn left into South St. Then follow (3) below.
(2) Traveling Rte. 78 East (from 287, Western NJ, PA, etc.)
Take Rte. 78 East to exit 44 (New Providence & Berkeley Hts). Turn left at traffic light at the end of exit ramp into Glenside Ave. Go a short distance, and turn left into Glenside Rd and under Rte. 78. Cross Mountain Ave intersection (AT&T building is on your left). Then the road becomes South St. Then follow (3) below.
(3) At 1st light turn left into Central Ave. After A&P, look for Summit Speech School on right side. After the Speech School, turn right into Balcon Drive. Then turn right into Pioneer Drive and enter into the School parking lot.

# Investment Management & Estate Planning On a fee Basis

## Individual Asset Planning Corporation offers:

### Investment Management Services:

* Existing portfolio review
* Investment goal setting
* Investment policy statement preparation
* Investment selection & on going management
* Assets in custody with a NYSE member firm
* Quarterly performance reports in compliance with AIMR standards
* Year-end tax data reports
* On going financial planning services

### Estate Planning Services (wills & trusts):

* Designing of wills & trusts
* Zero estate tax strategies
* Assistance with implementation of planning strategies
* State of the art advice & 15 years of experience

**For a no-obligation initial consultation, please contact:**

**Ram Kolluri CFP**
**Principal, Individual Asset Planning Corporation**
**Registered Investment Advisors**
**103 Carnegie Center, Ste. 100**
**Princeton, NJ 08540**
**800-637-9955 / 609-452-2929**

Bharati Kalasapudi, New Hyde Park



## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

In this forum, every month Telugu Jyothi publishes 20 interesting questions and provides answers else where in this issue. The topic of this month, is "Earthquakes".

1. What did the early Greeks think caused an earthquake?
2. What is a standard measure for measuring an earthquake's magnitude?
3. Who invented the Richter scale?
4. What is the theory of plate tectonics?
5. What is the Elastic Rebound Theory?
6. What is an epicenter?
7. What are three kinds of waves an earthquake produces?
8. What is the importance of the Pacific Ring of Fire?
9. What is a fault?
10. What is a well known fault in the United States, where is it located and how long is it ?
11. When did the famous earthquake in Tangshan, China occur and what was the measure on the Richter scale?
12. What number and above on the Richter scale can a lot of damage occur?
13. What is the intensity of an earthquake measured by?
14. Who invented it?
15. What is a tsunami?
16. Where did the word tsunami originate from and what does it mean?
17. Where did an earthquake wipe an entire city from the face of the earth, what city was it and when did it happen?
18. Which one usually caused more damage, a tsunami or an earthquake?
19. What building in California is quakeproof?
20. How long does an earthquake usually last?




• 22 kt. GOLD SETS
EXCLUSIVELY DESIGNED With.
• Precious & Semi Precious Stones
• Ear Rings, Rings, Bangles,
• Bracelets, Pendants, etc.
• Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
• CHAINS, COINS etc.
• PEARLS • CORAL
• JADE • GARNET
• CRYSTALS etc.

• FASHION JEWELRY SETS
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

# DAMA VENKAIAH ASSOCIATES



## TAXES, INSURANCE & PENSION SERVICES (T.I.P.S)

## EXPERTISE ON ESTATE TAXES

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220
Fax: (718) 359-7384

Seminars on Estate Taxes, Insurance & Pension
Call for convenient locations

# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| **1942** | **Northwestern Mutual** | 1 |
| **1943** | **Northwestern Mutual** | 1 |
| **1944** | **Northwestern Mutual** | 1 |
| **1945** | **Northwestern Mutual** | 1 |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| **1947** | **Northwestern Mutual** | 1 |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| **1958** | **Northwestern Mutual** | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| **1962** | **Northwestern Mutual** | 1 |
| **1963** | **Northwestern Mutual** | 1 |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| **1970** | **Northwestern Mutual** | 1 |
| **1971** | **Northwestern Mutual** | 1 |
| **1972** | **Northwestern Mutual** | 1 |
| **1973** | **Northwestern Mutual** | 1 |
| **1974** | **Northwestern Mutual** | 1 |
| **1975** | **Northwestern Mutual** | 1 |
| **1976** | **Northwestern Mutual** | 1 |
| **1977** | **Northwestern Mutual** | 1 |
| **1978** | **Northwestern Mutual** | 1 |
| **1979** | **Northwestern Mutual** | 1 |
| **1980** | **Northwestern Mutual** | 1 |
| **1981** | **Northwestern Mutual** | 1 |
| **1982** | **Northwestern Mutual** | 1 |
| **1983** | **Northwestern Mutual** | 1 |
| **1984** | **Northwestern Mutual** | 1 |
| **1985** | **Northwestern Mutual** | 1 |
| **1986** | **Northwestern Mutual** | 1 |
| **1987** | **Northwestern Mutual** | 1 |
| **1988** | **Northwestern Mutual** | 1 |
| 1989 | State Farm | 2 |
| **1990** | **Northwestern Mutual** | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company® Where actions speak louder than words.

# హైదరాబాదు లేఖ – ఏప్రిల్ 1996

శ్రీ ధాత నామ సంవత్సరం వేడుకలు బాగా జరిగాయి. వేపపచ్చడి, కవి సమ్మేళనాలు సరేసరి! రాష్ట్రంలో ఎండలు ముదిరాయి. నలభై డిగ్రీల సెల్సియస్ దాటింది. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ప్రధాని పి.వి. నంద్యాల నుండి పోటీ చేస్తున్నారు. ఎందరో సినీతారలు రంగంలోకి దిగారు. రాష్ట్రంలో నీటికొరత, కరెంట్‌కోత తీవ్రంగా వుంది. దీనికి తోడు రాజకీయాలవేడి మొదలైంది. ఎన్.టి.ఆర్ కొడుకు జయకృష్ణ లక్ష్మీపార్వతి వర్గంలోకి చేరారు. ప్రస్తుత రాజకీయవేత్తల జోస్యం ప్రకారం లక్ష్మీపార్వతి వర్గం ఎక్కువ స్థానాలు సంపాదించగలదని ఊహిస్తున్నారు. దేశం మొత్తంమీద కాంగ్రెసు బలహీనంగా ఉంది. శ్రీమతి లక్ష్మీపార్వతి 'ఉగ్రశంఖారావం' పేరుతో తిరుపతిలో బహిరంగసభ నిర్వహించింది. 'అన్నకు వెన్నుపోటు వల్లనే గుండెపోటు వచ్చిందని' అందుకని, 'చంద్ర' గ్రహణం కోరుకుంటున్నానని ఆమె ప్రకటించింది.

ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు ఈ సారి డిసెంబరు చివరివారంలో హైదరాబాదులో జరుపుతున్నట్లు శ్రీ యు. విశ్వేశ్వరరావు ప్రకటించారు. సాధన సాహితీ సంస్థ నిర్వహించిన ఒక సభలో శ్రీ జొన్నలగడ్డ శివరామకృష్ణప్రసాద్ రచించిన 'లక్షణ దీపిక' అనే గ్రంథం ఆవిష్కరింపబడింది. ప్రసిద్ధ సాహితీవేత్త ఆచార్య కోవెల సుప్రసన్నాచార్యులవారి షష్టిపూర్తి సభ వరంగల్లో వైభవంగా జరిగింది. సుప్రసిద్ధ సినీగాయకుడు పిఠాపురం నాగేశ్వరరావు గుండెపోటుతో కన్నుమూశారు. హైదరాబాదులో ప్రముఖదాత టోకర్‌జీలాల్ కపాడియా, ఫిలిం కెమెరామెన్ లోక్‌సింగ్ కన్నుమూశారు. నగరంలోనూ, భద్రాచలంలోనూ శ్రీరామనవమి వేడుకలు బాగా జరిగాయి. హైదరాబాదు సమీపంలోని శిల్పారామంలో హస్తకళాప్రదర్శనలు ఏర్పాటుచేశారు. కిన్నెరసంస్థవారు ఉగాది పురస్కారాలు – నృత్యం – ఉమారామారావు, వాద్యం – ఎల్లా వెంకటేశ్వరరావు, సాహిత్యం – ముదిగొండ శివప్రసాద్, జర్నలిజం – ఐ. వెంకట్రావు (ఆంధ్రజ్యోతి), నాటకరంగం – బుర్రా, వైద్యరంగం – డాక్టర్ బి. సోమరాజు లకు రవీంద్రభారతిలో అందించారు. ఆధునిక తెలుగుసాహిత్యం పై నగరంలో రెండు సదస్సులు, ఉస్మానియా విశ్వవిద్యాలయం, ఆంధ్రసారస్వతపరిషత్ లు నిర్వహించారు. కళారాధన నిర్వహించిన ప్రముఖ గాయని శ్రీరంగం గోపాలరత్నం వర్ధంతిసభలో ఆమె శాస్త్రీయసంగీతానికి చేసిన సేవలగురించి కొనియాడారు. సాంస్కృతికసంస్థలు వ్యాపారధోరణిలోనికి దిగిపోతున్నాయని సినీ అవార్డుల ఉత్సవాలను శ్రీమతి జమున తీవ్రంగా విమర్శించారు. వంశీ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో శ్రీ కంభాలూరు నరసింహశర్మగారు రచించిన 'షోడశ సంస్కారములు' గ్రంథం ఆవిష్కరింపబడింది. సరళంగా అందరికీ అర్థమయ్యేభాషలో హిందూ శుభకార్యముల ప్రాముఖ్యతను ఇందులో వివరించారు.

ఈ ఉత్తరం ముగించే సమయానికి తెలుగుజ్యోతి సంపాదకులకు హార్ట్‌బైపాస్ ఆపరేషన్ గురించిన వార్త న్యూజెర్సీనుండి నాకు బంధువులు ఫోన్‌చేసి చెప్పారు. ఆంధ్రదేశంలోని కళా సాంస్కృతికరంగాలకు చెందిన వారి అందరిపక్షాన నేను అమెరికా తెలుగువెలుగు శ్రీ కిడాంబి త్వరగా కోలుకొని ఆయురారోగ్యములతో ఇతోధికంగా సాంస్కృతికసేవ చేయాలని ఆశిస్తున్నాను.

వచ్చేనెల కలుద్దాం. అందాకా సెలవు. ప్రేమతో మీ

**ప్రొఫె ఎర్ ముదిగొండ శివప్రసాద, 2-2-647/132B, Central Excise Colony, Hyderabad - 500 013, AP, Phone: 761 4668.**


తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

**TASNEEM, M.D.,**

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

**CALL INDIA FOR 59¢ / MIN**

**ANYTIME 24 HRS. / DAY - 7 DAYS / WK.**

| Country | ¢/minute | Country | ¢/minute |
|---|---|---|---|
| Australia | 49 | Japan | 59 |
| Canada | 29 | Singapore | 59 |
| Hong Kong | 59 | UK | 39 |
| Bahamas | 59 | Norway | 59 |
| France | 59 | Switzerland | 59 |

(Minimum Purchase $100 & $5
Processing fee = 170 Minutes to India)

**No** Activation Fees
**No** Added Surcharge
**No** Switching Present Carrier
**No** Monthly Fees
**No** Fine Print
**No** Minimum Usage Required

**SEND YOUR CHECK OR MONEY ORDER TO:**

U.S. Universal INC.
N5152 Summit Drive
Fond du Lac, WI 54935

1-800-929-9996
Tel: 414-929-8696
Fax: 414-922-7024

Laxman Kailas, President

**DOMESTIC LONG DISTANCE LOW RATE CARDS ALSO AVAILABLE**

# ఆలస్యం

రాధిక నోరి, Tallahassee, Fl

ఆ రోజు నేను సావిత్రి వాళ్ళింటికి వెళ్ళే సరికి వాళ్ళింట్లో వాతావరణం చాలా టెన్స్‌గా వుంది. లలిత బిక్కుబిక్కుమని చూస్తోంది. సావిత్రి వర్షించటానికి సిద్ధంగా వున్న మేఘంలాగా వుంది. నేను లోపలికి అడుగు పెట్టగానే ఒక ఏరోగ్రామ్‌ని నా మీద విసిరేసి ఇంక పిడుగులు కురిపించటం మొదలెట్టింది. 'చూసావా అన్నయ్యా, నీ మేనకోడలు నిర్వాకం! ఏం చేసిందో చూడు. మొన్న మనం చెప్పిన ఆ సంబంధం వాళ్ళ అబ్బాయి దీన్ని చూడటానికి దీని దగ్గరకు వెళ్ళి ఒక వీకెండ్ గడిపాడుట. ఆ అబ్బాయి టూ క్వైట్ అమ్మా, అతనితో జీవితం అంతా మౌనంగా నేను గడపలేను అంటూ ఏవో పిచ్చిరింతలు రాసింది.' అంది ఉక్రోషంగా వుత్తరం లోని ముఖ్యంమైనదాన్ని నేను చదవక్కర లేకుండానే చెప్పేస్తూ.

నోరు విప్పి ఏదన్నా అనేలోపే 'అసలు నేను అప్పుడే ఆడపిల్లకి అమెరికా చదువులేమిటని. చదివిన చదువులు చాలవా అంటే నా మాట ఎవరన్నా విన్నారా? నువ్వు కూడా విదేశాలు, భవిష్యత్తు, పై చదువులు, అవకాశాలు, నా తలకాయ అంటూ దాన్ని సపోర్టు చేసావు. ఇప్పుడు చూడు, అది మన మాట వినటం లేదు.' అంది నిస్పృహోయంగా, అక్కసునంతా నా మీద వెళ్ళబోస్తూ.

'సావిత్రీ! నువ్వలా ఆవేశ పడకు. నీకసలే బ్లడ్‌ప్రెషరు...' ఇంకా నేనేదో అనబోతూ వుండగానే 'ఇంకా ఎక్కువవనీ అన్నయ్యా! నష్టం ఏముంది? ఇలాగే ఏ జబ్బో ఎక్కువయి ఎప్పుడో నా గుండె ఆగిపోతుంది. అప్పుడుగానీ ఆ మొండిదానికి ఈ అమ్మ విలువ తెలిసి రాదు.' ఏం చెయ్యలేని నిస్పృహోయత్వం సావిత్రి గొంతులో స్పష్టంగా తెలుస్తోంది. సావిత్రి సంఘర్షణ చూస్తోంటే నాకూ గిల్టీగా అనిపించటం మొదలయింది. పరిస్థితి ఇలా మారటానికి అంతా కాకపోయినా కొంతవరకన్నా బాధ్యత నాదే! పల్లవికి ఇంజనీరింగులో పొరుగూరులో సీటు వస్తే వున్న వూళ్ళో అయితే ఫరవాలేదు, పైవూరికి ఆడపిల్లని ఎలా పంపిస్తామంటూ సావిత్రి వెళ్ళనివ్వ లేదు. మా వూళ్ళోనే బి.యస్సీ.లో చేర్పించింది. పల్లవి మొదట్లో మారాం చేసినా క్రమంగా ఆ సంగతి మర్చిపోయి పరిస్థితితో రాజీపడిపోయింది. కాని ప్రతీ ఏడూ ఫస్టు రాంకుతో పల్లవి బి.యస్సీ. పూర్తి చేసేయగానే పెళ్ళిమాట ఎత్తినప్పుడు మాత్రం పల్లవి నా దగ్గరికి చేరింది. 'నువ్వన్నా చెప్పు మావయ్యా! అప్పుడు పొరుగూరని ఇంజనీరింగులో చేరకుండా చేసారు. ఇప్పుడు వున్న వూళ్ళోనే యూనివర్శిటీలో ఎమ్. ఎస్సీ. చేస్తానంటే వద్దనటం అమ్మకేమన్నా న్యాయంగా వుందా? ఇప్పుడు పెళ్ళికి తొందరేముంది? మంచి రాంకుతో పాసయిన నన్ను నిరుత్సాహపరచటం ఏం బాగా లేదు.' అంటూ రాత్రింబగళ్ళు నా ప్రాణాలు తోడేసింది. ఇంక నేను కల్పించుకోక తప్ప లేదు. కానీ అప్పుడు సావిత్రిని రాజీ పరచటం మరీ అంత కష్టంమేమి కాలేదు. వున్న వూరేగా, ఎప్పుడు పెళ్ళి కుదిరితే అప్పుడు చేసేద్దాములే, చదువుకోసం పెళ్ళిని ఆపద్దు అని అంటే సావిత్రి పాపం తేలికగానే ఒప్పుకుంది. కానీ మరి ఆ కళ్యాణ ఘడియ ఇంకా రానందువల్లనే అనుకుంటాను, మేంచూసిన సంబంధాలలో ఏ ఒక్కటీ పల్లవికి కుదరలేదు. ఏదో ఒక ఆటంకం వచ్చేది. సావిత్రి తొందర పడుతున్నప్పుడల్లా ఇంకా ఆ టైము రాలేదు అని నేను సర్దిచెప్పేవాడిని. ఇంతలో పల్లవి ఎమ్.ఎస్సీ. కూడా పూర్తయింది. యూనివర్శిటీ ఫస్టుతో బాటు బాగా లౌక్యంకూడా నేర్చుకుంది. ఎమ్.ఎస్సీ. ఫైనల్ ఇయర్‌లో వుండగా ఎప్పుడు టోఫెల్, జి. ఆర్.యి. పరీక్షలు రాసిందో అసలు మాకెవ్వరికీ తెలియనే తెలియదు. ఒక రోజు నాకు అమెరికాలో ఫలానా యూనివర్శిటీలో మాస్టర్స్ చేయటానికి అసిస్టెన్‌షిప్‌తో సహా అడ్మిషన్ వచ్చింది అని చెప్తే ఇంట్లో అందరికీ బాంబు పేల్చినట్లయింది. సావిత్రికి మళ్ళీ టెన్షన్ మొదలు.

సరిగ్గా అప్పడే ఒక చిత్రమైన సంఘటన జరిగింది. మేము ఎప్పటినుండో చూస్తున్న సంబంధం ఒకటి మా అమ్మాయికి అనుకోకుండా సడెన్‌గా కుదిరింది. అల్లుడు అమెరికాలో ఏదో యూనివర్శిటీలో ప్రొఫెసరు. వాళ్ళ యూనివర్శిటీలోనే పోస్ట్ డాక్టరేట్‌కి అమ్మాయికి కూడా ఎప్రూవల్ ఇప్పించాడు. తన గ్రీన్‌కార్డ్ మీద స్పాంసర్ చేస్తే అమ్మాయికి అమెరికా వెళ్ళటం ఆలస్యం అవుతుందని జె1 మీద అమ్మాయిని తీసుకెళ్ళే ప్రయత్నాలన్నీ చకచకా చేసాడు. వాళ్ళ పెళ్ళయిన వారం పదిరోజుల్లో ఇద్దరూ కలిసి అమెరికా వెళ్ళిపోయారు. ఇది పల్లవికి వాళ్ళమ్మతో పోట్లాడటానికి ఇంకొంచెం బలాన్నిచ్చింది. 'మావయ్యని చూడు, వాళ్ళమ్మాయిని ఎలా పంపించాడో! నువ్వెందుకింత వద్దంటున్నావో నాకు తెలియటం లేదు. భగవంతుడిచ్చిన తెలివిని వృద్ధి చేయడానికి బదులు నిరుత్సాహపరచి ఆ తెలివిని తుంచేయటానికి ప్రయత్నిస్తున్నారు మీరంతా! నా చదువు, నా తెలివి, నా రాంకులు ఇవేవీ మీకు కనిపించటం లేదు. నేను ఆడపిల్లననే ఒక్క విషయమే మీకు గుర్తుంది. అసలు ఆడపిల్ల అయితే ఏమిటి నష్టం? ఆడపిల్లలు చదువుకోకూడదా? అవకాశాలువస్తే విదేశాలకు వెళ్ళకూడదా? వెళ్ళినా వాళ్ళ జీవిత పరమావధి?' ఇలా పల్లవి తెగ వాదించింది. అన్నం, నీళ్ళు మానేసి సత్యాగ్రహాలు చేసింది. ఏడ్చి, రాగాలు పెట్టి మా కెవ్వరికీ మనశ్శాంతి లేకుండా చేసింది. ఈ సారి మళ్ళీ నేను కల్పించుకోక తప్పలేదు.

'ఇంటరునాటి పల్లవి కాదు సావిత్రీ ఇప్పుడది. పొరుగూరిలో వద్దు అని అంటే ఇంజనీరింగు వదులుకుని నీ మాట ప్రకారం బి.ఎస్సీ.లో చేరింది అప్పుడు. కానీ ఈ 5 ఏళ్ళలో దాని తెలివితేటలూ పెరిగాయి. తనకి తోచకపోయినా తోటివారిని చూసన్నా నేర్చుకునే రోజులు ఇవి. తన స్వశక్తి మీద ఎసిస్టెంట్‌షిప్‌తో సహా పాపం, అన్నీ సంపాదించుకుంది. ఇప్పుడు మనం వద్దంటేవినే స్థితిలో లేదు. మొండిగా, పూర్తిగా తాడుని తెంచకుండా ఒప్పుకో సావిత్రీ! ఇంక పెళ్ళంటావా? ఆ ప్రయత్నాలు ఆపాల్సిన అవసరం ఏముంది? కుదిరే దాకా ఏదో ఒకటి చేయాలిగా! అంతవరకూ దాని ముచ్చటకూడా తీర్చుకోనీ. ఎప్పుడు కుదిరితే అప్పుడే వెనక్కి వచ్చేయమని చెప్దాము. అసలు అమెరికాలో కూడా మనవాళ్ళు చాలామంది వున్నారుట. మా అమ్మాయికి, అల్లుడికి కూడా చెప్తాను ఎవరన్నా మంచివాళ్ళుంటే చూడమని.' ఇలా నేను శతవిధాలుగా సావిత్రికి నచ్చచెప్పాను. ఆఖరుకి పెళ్ళి కుదిరిన వెంటనే పల్లవి ఇండియా వచ్చేసే షరతుమీద సావిత్రి కూతురిని అమెరికా పంపటానికి ఒప్పుకుంది. ఒప్పుకుంది అనేకంటే చుట్టూ చేరి మేమందరం బలవంతంగా ఒప్పించాము అంటే బాగుంటుందేమో!

కానీ అప్పటినుండీ అన్నీ మేము అనుకోని రీతిలో జరగటం మొదలయ్యాయి. ఇండియాలో సంబంధాలు చూస్తే వాళ్ళు పిల్లని చూడాలి, ఫొటోకాదు అనేవారు. పల్లవిని రమ్మంటే నాకిప్పుడు పరీక్షలని ఒకసారి, సెమిస్టర్ మధ్యలో రావటానికి కుదరదని మరోసారి, ఇలా అస్తమానూ ఏదో ఒకటి చెప్పేది. 'ఇక్కడకు వచ్చిన మొదలు వెనక్కి రమ్మంటే ఎలాగ సరియైన సమయం చూసుకోవద్దా' అని విసుక్కునేది. ఈ లోపల రెండేళ్ళూ గడిచి మాస్టర్స్ అయిపోయింది. అప్పుడు వెనక్కి వచ్చేయవే చదువయిపోయిందిగా అంటే 'ఇప్పుడు నాకు కంప్యూటర్ సైన్సెస్ లో ఇంటరెస్టు కలిగింది. నా ఫిజిక్స్‌డిగ్రీకి ఇది కూడా వుంటే చాలా మంచిది' అంటూ పల్లవి ఇంకేదో యూనివర్శిటీలో కంప్యూటర్ సైన్సెస్‌లో మాస్టర్స్ ప్రోగ్రాంలో చేరింది.

ఈ విషయం తెలిసిన రోజున నిజంగా నేను దిగ్భ్రమచెందాను. ఇలా అవుతుందని నేను ఏమాత్రమూ ఊహించలేదు. ఔరా! ఈ రోజుల్లో పిల్లలు చాలా టక్కరి వాళ్ళుసుమా! ఇప్పుడు సావిత్రికి ఏం చెప్పాలి నేను? అసలు ఏం చెప్దామన్నా నా దగ్గర మాటలున్నాయా? అప్పుడే నా బుర్రలో ఇంకో ఆలోచన మెదిలింది. ఇండియాలో వున్న సంబంధాలైతే వాళ్ళు పిల్లని చూడాలని, పల్లవికి రావటం కుదరదని, ఈ సయస్యలన్నీ వున్నాయి.

అమెరికాలో వున్న సంబంధాలే అయితే ఈ సమస్యలేవీ వుండవుగా! అంతే! వెంటనే నేను పేపరులో ఒక యాడ్ ఇచ్చాను. ఫరవా లేదు, రెస్పాన్సెస్ బాగానే వచ్చాయి. రోజులు మారటం నేను గమనించలేదేమోకానీ ఇప్పుడు ప్రతీ ఫామిలీలోనూ కనీసం ఒకరన్నా అమెరికాలో వుంటున్నారు. వచ్చిన రెస్పాన్సెస్‌లో మంచివనుకున్నవి అబ్బాయి వివరాలు, ఫోను నెంబరు అవీ పల్లవికి చెప్పేవాళ్ళం. చేసుకునే వాళ్ళకి నచ్చితేచాలు, మేము చూడక పోయినా ఫరవాలేదు అనుకునేవాళ్ళం. కానీ ఇక్కడ కూడా సమస్యలు ఎదురవటం మానలేదు. పల్లవికి ఒక పట్టాన ఎవరూ నచ్చేవారుకాదు. 'ఆ అబ్బాయికి డిగ్రీలైతే వున్నాయి కానీ మెంటల్ మెచ్యూరిటీ లేదు మావయ్యా' అనేది. లేకపోతే 'ఈ అబ్బాయికి అన్నీ బాగానే వున్నాయి, కానీ మా ఇద్దరికీ మెంటల్ కేపబిలిటీ లేదు' అనేది. ఇదీ కాకపోతే 'ఆ అబ్బాయి ఇండియా వెళ్ళిపోవాలని షరతుపెడుతున్నాడు. వెళ్ళేదీ, లేనిదీ ఛాయస్ నాది కానీ ఇతరుల షరతులకి బందీనవటం నాకిష్టం లేదు' అనేది. ఇలా ఏదో ఒకటి అడ్డు చెప్పేది. చెప్పద్దూ, పల్లవి పెళ్ళి గురించి నాకు నిజంగా ఆందోళన మొదలైంది. సావిత్రి విషయం ఇంక చెప్పనే అక్కరలేదు.

ఇంతలో లలిత చదువు పూర్తిచేసి ఖాళీగా ఇంట్లో వుండటం ఎందుకని మా వూళ్ళోనే ఏదో జాబ్‌లో చేరింది. అనువైన సంబంధం చూసి కనీసం దీనికైనా పెళ్ళి చేసేయాలని వుంది నాకు. కానీ 'అప్పుడు పల్లవికి సంబంధం కుదరటం ఇంకా కష్టం అవుతుందేమో అన్నయ్యా! పెద్ద పిల్లకి కాకుండా చిన్న పిల్లకి పెళ్ళి ఎందుకు చేసారని అడిగేవారికి ఏం సమాధానం చెప్పాలి? పెద్దపిల్ల చదువు, డిగ్రీలు అంటూ మన చేయిదాటిపోయిందనా?' అంటూ సావిత్రి అడ్డు చెప్పబోయింది. కానీ మంచి సంబంధాలు మనం అనుకున్నప్పుడల్లా దొరకవనీ, మరీ ఆలస్యంచేస్తే లలితకూడా వాళ్ళక్కలాగా ఏ అమెరికాకో, ఆస్ట్రేలియాకో చదువంటూ బయలుదేరితే అప్పుడు ఇంకా సమస్యలు ఎక్కువవుతాయని, ఉద్యోగం చేస్తున్న పిల్లని ఎక్కువ రోజులు పెళ్ళిచేయకుండా ఇంట్లోనే వుంచుకుంటే లోకం రకరకాలుగా నిందలువేసే ప్రమాదం వుందని సావిత్రికి నచ్చచెపితే అతి కష్టం మీద ఒప్పుకుంది. అదీకాక లలిత పెళ్ళికి పల్లవి ఎటూ వస్తుంది అప్పుడు దానికి కూడా ఏదో ఒకటి కుదిర్చేద్దాం అంటూ సావిత్రికి ఆశ కూడా చూపాను. లలితకి కళ్యాణ ఘడియ కలిసి వచ్చిందేమో, మంచి సంబంధం అతిత్వరలోనే ఎక్కువ కష్టపడకుండానే కుదిరింది. పెళ్ళికి అనుకున్నట్లుగానే పల్లవి వచ్చింది. 'నీ పెళ్ళి కూడా కుదిరితే నీది కూడా లలిత పెళ్ళితో పాటు చేసెయ్యొచ్చు' అని సావిత్రి ఎంతో ఆశతో అంటే, 'నాకు నచ్చిన అబ్బాయైతే బాగానే వుంటుంది మరి. కానీ రెండు పెళ్ళిళ్ళు చేయాలని మాత్రం నచ్చకపోయినాకూడా ఒప్పుకోమని మాత్రం నన్ను బలవంతంచేయకండి' అంటూ పల్లవి ఖచ్చితంగా చెప్పేసరికి సావిత్రి మళ్ళీ కొంచెం నిరుత్సాహ పడింది, భయపడింది కూడా! దీని పెళ్ళి కుదర్చటం నాకొక మిషన్ అయి కూర్చుంది.

అమెరికా వెళ్ళిన తర్వాత పల్లవి ఇంకా అందంగా తయారయింది. బాగా రంగు వచ్చింది. రెగ్యులర్‌గా ఎక్సర్‌సైజ్ చేస్తుందిట. శరీరం సన్నగా నాజుగ్గా వుంది. మనిషిలో ఆత్మవిశ్వాసం కొట్టొచ్చినట్లు మెరుస్తోంది. లోకాన్ని చూసిన తెలివి, హుందాతనం మనిషిలో వుట్టిపడుతున్నాయి. ఇన్ని సుగుణాలువున్నా పల్లవికి ఎందుకు పెళ్ళి కుదరటంలేదు? ఎక్కడుంది లోపం? కేవలం ఆ టైము ఇంకా రాకపోవటమేనా? పెళ్ళిలో అప్పుడప్పుడు సావిత్రి కళ్ళు తుడుచుకోవటం నేను గమనించక పోలేదు. 'శుభమా అంటూ పెళ్ళి జరగబోతూ వుంటే ఇప్పుడీ ఏడుపులెందుకు?' అంటూ పల్లవి వాళ్ళమ్మమీద చాలా చిరాకుపడింది. 'నా మనసులో బాధ నువ్వర్థం చేసుకుని వుంటే నీకీపాటికి ఎప్పుడో పెళ్ళయిపోయివుండేది' అని సావిత్రి అంటే పల్లవికి కోపం ఇంకా ఎక్కువయింది. 'అమ్మా! నేను పుట్టిన మరు నిముషం నుండీ నా పెళ్ళి ధ్యాస తప్ప ఇంకో ఆలోచన లేదా నీకు? నా చదువు, తెలివి, రాంకులు, డిగ్రీలు ఇవేవీ నీకేమి కావా? ఒక్క పెళ్ళి కానందువలన ఇవన్నీ నీ దృష్టిలో విలువలేనివేనా? మాట్లాడితే ఆడపిల్ల అంటావు, ఆడపిల్లలు చదువుకుని విదేశాలకు వెళ్ళకూడదా? అసలు ఆడపిల్లగా పుట్టడం నా తప్పా?' అంటూ పల్లవి సూటిగా అడిగే సరికి సావిత్రికికూడా కోపం వచ్చిందనటం నిజం.

'నీది కాదే తప్పు, నాది. చదువులు చదువుతాను, వుద్యోగాలు చేస్తాను, వూళ్ళేలుతాను, అమెరికా పంపించు అంటే సరే అన్నాను చూసావా, అదీ నా తప్పు' అంది కోపంగా.

'సావిత్రీ! చిన్న పిల్లతో సమానంగా నువ్వు కూడా ఏమిటీ? పల్లవీ! ఒక పక్క పెళ్ళిల్లు అంటూనే ఇంకోపక్క అమ్మతో వాదులాటలేమిటి?' ఊరుకోండి ఇద్దరూ. ముందు లలితపెళ్ళి సజావుగా కానివ్వండి అంటూ ఆ ఇద్దరికీ సర్దిచెప్పే సరికి నా తలప్రాణం తోకకొచ్చింది. పులి, మేక వైరంలాగ వీళ్ళిద్దరి మధ్య నిశ్శబ్దంగా జరుగుతున్న పోరాటంలో మధ్య నేను నలిగిపోతున్నాను.

మా ప్రయత్నాలలో మాకు తెలియకుండానే ఏదన్నా తప్పులు చేస్తున్నామో, లేక పల్లవికి ఆ పెళ్ళి టైము ఇంకా రాలేదో, లేక మాకెవ్వరికీ తెలియని కారణం ఇంకా ఏదన్నా వుందేమో నాకు తెలియదు కానీ పల్లవికి మేం చూసిన సంబంధాలలో ఒక్కటి కూడా కుదరలేదు. ఇంతలోనే పల్లవి తిరిగి అమెరికా వెళ్ళిపోవాల్సిన రోజు రానే వచ్చింది. వెళ్ళేముందు పల్లవితో ఫ్రాంక్‌గా పెర్సనల్‌గా నేను మాట్లాడాలనుకున్నాను.

'పల్లవీ! చాదస్తం అంటూ మీ అమ్మ మీద విసుక్కుంటున్నావు కానీ కాస్త మా పాయింట్ ఆఫ్ వ్యూకూడా ఆలోచించు. చదువులో నువ్వెంత పైకి వచ్చినా అందరితోపాటుగా నీక్కూడా పెళ్ళీ, పేరంటంచేయాలని కోరటం తప్పంటావా? పోనీ నీ దృష్టిలో ఎవరైనా వున్నారేమో చెప్పు నీ కోరికని, ఎన్నికని మేము కాదనము. అంతే కానీ ఇలా పెళుసుగా జవాబులు చెప్తుంటే అమ్మ ఎంత బాధపడుతోందో ఆలోచించు తల్లీ' అనునయంగా అన్నాను నేను.

'అమ్మని బాధ పెట్టడం నా ఉద్దేశం కాదు మామయ్యా! నన్ను చూస్తే చాలు, అమ్మకి పెళ్ళి తప్ప ఇంకో విషయం గుర్తురాదు. దేశం కాని దేశంలో ఒక్కదాన్నీ వుంటున్నాను. ఎన్నో టెంషన్లు వుంటాయి. అస్తమానూ పెళ్ళి అంటూ నా వెంటపడుతూంటే విసుగ్గావుంది. నేను పెళ్ళిచేసుకోనని అనటం లేదు. నాకు నచ్చిన వ్యక్తిత్వం వున్నవాడు కనపడి నరోజున తప్పకుండా చేసుకుంటాను. ఈ లోపల ఆలస్యం అయిందంటూ నన్ను ప్రెషర్ చేయకండి మామయ్యా! ఆలస్యం అవటం ఏమిటి? ఈ రోజుల్లో 30 ఏళ్ళు దాటిన ఆడపిల్లలకి చాలామందికి పెళ్ళిళ్ళు కావటం లేదు. ఎవరినో ఒకరిని చేసుకోక తప్పదని అనుకోవటం నాకు నచ్చదు. నాకు నచ్చినవాడు దొరికేదాకా నేను వేచివుంటాను. అంతదాకా మీరు కూడా నన్నేమి అనకండి. అన్ని విషయాలలోనూ ఇంత సూటిగా వున్నదాన్ని నా దృష్టిలో ఎవరైనా వుంటే మీకు చెప్పనా? అలాంటిదేమి లేదు. వున్న రోజున మీకు తప్పకుండా చెప్తాను. నన్ను నమ్మండి మామయ్యా!' పల్లవి కూడా చాలా నిదానంగా, చాలా శాంతంగా జవాబు చెప్పింది.

నాకు తెలియని విషయాన్ని నాకు విడమర్చి చెప్పినట్లుగా అనిపించింది నాకు. ఎంతసేపూ పెళ్ళి కావటంలేదు అని ఆందోళనపడుతున్నాము తప్ప పల్లవి చెప్పిన విషయాలేవి మేమెప్పుడూ ఆలోచించలేదు.

అమెరికా వెళ్ళిపోయేరోజున పల్లవి వాళ్ళమ్మ కాళ్ళకి దణ్ణం పెట్టి మెల్లిగా అంది, 'నా గురించి అనవసరంగా వర్రీ అవకమ్మా! నీకు మన ఫామిలీకి చెడ్డ పేరు తీసుకొచ్చే పనులేవి నేను చేయను. నా నడవడికవలన సిగ్గుపడవలసిన అవసరం మీకెన్నడూ రాదు. నాకు నచ్చిన వ్యక్తి కనిపించిన పుడు పెళ్ళిచేసుకోవటానికి నాకెలాంటి అభ్యంతరమూ వుండదు. బహుశా ఇంతదాకా ఆ టైము ఇంకా రాలేదేమో! అందరిలాగే నాకూ పెళ్ళయేరోజు ఆ దేవుని దయవలన వస్తుంది. అంతదాకా ఓపిక పట్టు. నా మాట నమ్ము అమ్మా! నువ్వనవసరంగా ఇలా నా గురించి దిగులు పడుతూంటే నేనక్కడ అంత దూరంలో మనశ్శాంతిగా ఎలా వుండగలను? ధ్యాసగా ఎలా చదవగలను?' తల్లిని కౌగలించుకుని ఈ మాటలు అంటున్నప్పుడు పల్లవి కళ్ళు చెమర్చటం నేను గమనించకపోలేదు. సావిత్రి కూడా కూతురి వెన్ను నిమురుతూ మౌనంగా కళ్ళుతుడుచుకుంది.

అంతవరకూ పల్లవి మీద కోపంతో రగులుతున్న సావిత్రి మనసు మీద పల్లవి మాటలు పన్నీరుజల్లుగా పనిచేసాయి. కానీ పల్లవి సెకండ్ మాస్టర్స్ అయిపోయిన తర్వాత కంప్యూటర్ సైన్స్ లో పి.ఎచ్.డీ. ప్రోగ్రాంలో జాయిన్ అవుతున్నానని చెప్పినపుడు సావిత్రి చల్లారిన కోపం మళ్ళీ ఆజ్యం పోసిన అగ్నిలాగా పైకిలేచింది. సంబంధాలు చూడటం ఇంకొంచెం ఎక్కువ చేయగా మా దృష్టిలోకి వచ్చిన సంబంధం వివరాలు అన్ని పల్లవికి చెప్తే, ఇప్పుడు, ఇదుగో ఇలాంటి రెస్పాన్స్ వచ్చింది దాని దగ్గరనుండి.

దీర్ఘమైన ఆలోచన్లో మునిగిపోయిన నేను సావిత్రి మాటలతో మళ్ళీ ఈ లోకంలోకి వచ్చాను.

'టూ క్వయెట్ అట. అందరూ దీనిలాగా వసపిట్టలు వుంటారా? చదివిన చదువు ఇదేనా దీనికి నేర్పింది? అన్నయ్యా! ఓ అన్నయ్యా! ఏమిటి ఆలోచిస్తున్నావు? నేను అమెరికావెళ్ళే ప్రయత్నాలు చెయ్యి. ఇన్నాళ్ళు నుండీ నువ్వు చెపుతూ వుంటే నేను అశ్రద్ధ చేస్తూ వచ్చాను. ఇంక ఇప్పుడు నేను వెళ్తే తప్ప లాభం లేదు. దాని నెత్తిమీద కూర్చుని ఆ మూడు ముళ్ళూ వేయించేస్తే తప్ప ఇంక దీనికి పెళ్ళి కాదు. ఒకటి తర్వాత ఒకటిగా డిగ్రీలు సంపాదించేస్తే అయిపోతుందా? పెళ్ళీ, పేరంటం అక్కర్లేదా? మొగుడు, సంసారం లేకుండా ఆ డిగ్రీలను తోడుగా పెట్టుకుని జీవితం అంతా గడిపేస్తుందా?' సావిత్రి ఆవేశంగా అంటోంది. అప్పటికప్పుడు అమెరికా రెక్కలు కట్టుకొని ఎగిరి వెళ్ళి కూతురి మీద ఆ అక్షింతలు వేసెయ్యాలన్న ఆత్రం కనిపించింది సావిత్రిలో. సరే, సావిత్రి కోరుకున్నట్లుగానే త్వరలోనే ఆమెని అమెరికా పంపించాము. కానీ నాలుగునెలలు వుండాలన్న ప్లాన్ వేసుకుని వెళ్ళిన సావిత్రి నెలన్న రన్నా కాకముందే అక్కడ చలి, మంచుకి దగ్గు, ఉబ్బసం, బ్లడ్ ప్రెషర్ ఎక్కువై, ఆరోగ్యం దిగజారేసరికి భయపడుతూ తిరిగివచ్చేసింది.

'పోనీ అక్కడ డాక్టర్లకి చూపించుకోలేక పోయావా సావిత్రీ! వైద్య సదుపాయాలు అక్కడ చాలా బాగుంటాయని అంటారు కదా!' అని నేనంటే, 'అక్కడ మెడికల్ ఇన్స్యూరెన్స్ విషయాలన్నీ చాలా గందర గోళం అన్నయ్యా! స్టూడెంట్‌గా వున్న పల్లవి దగ్గర నా ఇన్స్యూరెన్స్ కోసం ఖర్చుపెట్టేంత డబ్బెక్కడుంటుంది? అక్కడకి కొన్ని టెస్ట్‌లు ఏవో చేయించింది. ఇంకా పరీక్షలు ఏవో చేయాలన్నారు. వీటన్నటికీ ఎంత డబ్బు ఖర్చవుతుందో, అదీగాక పరిస్థితి ఇంకా విషమించి మరీ పూర్తిగా మూలపడితే ఈ ప్రయాణం కూడా చేయలేనేమో అని భయమేసి వెంటనే వచ్చేసాను. అదీగాక అక్కడ మనలాంటి వాళ్ళు వుండలేరన్నయ్యా! ప్రతీ దానికీ ఇత రులమీద ఆధారం. ఇంట్లోంచి కదలటానికి లేదు. పలకరించే వాళ్ళు కూడా వుండరు. పల్లవి పొద్దున్న ఇంట్లోంచి వెడితే రాత్రి బాగా పొద్దుపోతే తప్ప వచ్చేదికాదు. ఈ లోపు నా ప్రాణం పోయినా పట్టించుకునే నాథుడులేడు. పడుచువాళ్ళకీ, ఆరోగ్యవంతులకే నన్నయ్యా ఆ దేశం' అంటూ పాపం సావిత్రి తన బాధనంతా వెళ్ళబోసుకుంది.

ఆ తర్వాత సావిత్రి ఆరోగ్యం బాగా దెబ్బతింది. ముఖ్యంగా పల్లవి పెళ్ళి గురించే ఆమె బాగా వ్యథచెందుతోందని నాకు తెలుసు. 'రేపు నాకే దన్నా అయితే దీని సంగతి ఆలోచించి పట్టించుకునేవారెవరు అన్నయ్యా? తనకంటూ ఒక మొగుడు, తనదంటూ ఒక జీవితం లేని వారిని ఎవరు మాత్రం వారి సంసారాలు వదిలేసి ఎంతకని చూస్తారూ? ఈ మొండిది ఎవరూ లేని దిక్కులేనిది లాగా వుండిపోతుందా?' అంటూ సావిత్రి మాటిమాటికీ కళ్ళనీళ్ళు పెట్టేసుకునేది.

సావిత్రి పడే బాధ నేను చూడలేకపోయాను. 'సావిత్రీ! పల్లవి దిక్కు లేనిది ఎలా అవుతుంది? మనమంతాలేమూ? అసలు నువ్వు అనవసరంగా లేనిపోనివి వూహించుకుంటున్నావు కానీ ఇప్పుడు ఆ వయసులో పెళ్ళికాని ఆడపిల్లలు చాలామందే వున్నారు. ఆలస్యం అయిందని బాధ పడుతున్నావే కాని ఆడపిల్లలు చాలామందే వున్నారు. ఆలస్యం అయిందని పడుతున్నావే కానీ ఇన్నాళ్ళు నిరీక్షణ ఫలితంగా మంచివరుడు వస్తాడేమో, ఆలోచించు' అంటూ రకరకాలుగా నేను సావిత్రిని ఓదార్చేవాడిని.

మొదట్లోనేమో పల్లవి చదువు, అమెరికా, అవకాశాలు, భవిష్యత్తు అంటూ ఏవేవో చెప్పింది. ఇప్పుడేమో వ్యక్తిత్వం పెరిగి, ఇన్నేళ్ళుగా ఈ స్వతంత్రానికి అలవాటు పడిన తర్వాత ఒక పట్టాన ఎవ్వరూ నచ్చటం లేదు. అర్హతలు పెరగటంతో పాటు ఆశలు కూడా పెరిగాయి. ఎక్స్‌పెక్టేషన్స్ పెరిగాయి. ఏ మాత్రమూ సర్దుకుపోలేని అసహనమూ, ఎందుకు సర్దుకు పోవాలి, నాకేం తక్కువ అన్న అహంకారమూ పుష్కలంగా వచ్చాయి. పైగా దగ్గరుండి చెప్పి, శాసించే పెద్దతోడు ఎవ్వరూ లేకపోవటంతో ఏ నిర్ణయమైనా స్వతంత్రంగా తీసుకుని, దాని పరిణామాలని ఆలోచించకుండా అమలు పెట్టేయడం బాగా అలవాటయిపోయింది.

ఈ కారణాలన్నీటి వలన పల్లవి విషయంలో పరిస్థితిపై మా కంట్రోల్ పూర్తిగా పోయింది. ఇవన్నీ ఆలోచించి ఈ సమస్యా పరిష్కారానికి ఇంక నేను అమెరికా ప్రయాణానికి సిద్ధమయ్యాను. అక్కడ జీవన విధానం, అలవాట్లు, ఇన్స్యూరెన్సులు ఇవన్నీ సావిత్రి విపులంగా చెప్పటం వలన నాకు బాగానే అర్థమయ్యాయి. దీర్ఘంగా ఆలోచిస్తే భయంగానే వుంది. కానీ మా అమ్మాయి వీటి గురించి ఏమి భయపడవద్దని చెప్పింది. అన్నీ తను చూసుకుంటానని, వెంటనే ప్రయాణం కమ్మని ఎప్పటినుండో చెప్తోంది. ఇన్నాళ్ళూ దాని మాటలు అశ్రద్ధ చేసినా, ఇంక ఇప్పుడు పల్లవి కోసమన్నా వెళ్ళక తప్పదు. ఏదో ఒక మంచి సంబంధం నిశ్చయమయ్యేవరకు ఇంక అక్కడనుండి రాకూడదని గట్టి నిర్ణయం తీసుకున్నాను. సావిత్రి ఈ మాట విని ఎంతో సంతోషించింది. 'లలిత పెళ్ళి కూడా నువ్వే చేయించావు. పల్లవిది కూడా నువ్వే చేయించి పుణ్యం కట్టుకో అన్నయ్యా' అంది ఎంతో ఆశగా. బాధ్యతంతా నాకు అప్పగించేసి బరువంతా అప్పుడే తీరిపోయినంత తేలికగా ఫీలయింది. పాపం, నా పిచ్చి చెల్లెలు.

పల్లవి జీవితగీతాన్ని పల్లవిలోనే వుంచేయకుండా అనుపల్లవి, చరణాలు కూడా అతి తియ్యగా పలికించమనీ, అతి మధురమైన మజిలీ వైపు మలుపు తిప్పమనీ ఆ భగవంతుని మనసారా ప్రార్థిస్తూ అమెరికా వెళ్ళటానికి విమానంలో అడుగు పెట్టాను. ******

## ముందు జాగ్రత్త

అందమైన ఆడపిల్లలు వున్నారు ఎందరో ఈ ఊర్లో
కాని ముగ్ధమోహన సౌందర్యములో సరికారు నీకెవ్వరూ
ఓ అందాలభరిణ ఓ అపరంజిబొమ్మా
నీ ముందు వారందరు తోలుబొమ్మలే
నన్నువలచి పిలిచిన వారెందరో
కాని నా ప్రేమపూరిత హృదయకవాటాన్ని
మొట్టమొదటిగా తెరవగలిగింది నవ్వు ఒక్కదానివే
నీ నవ్వు వెయ్యి వసంతాల విరిజల్లు
నీ చూపులు చక్కెరవింటివాడు సంధించి విడవిన పూలతూపులు
ఓ చిలుకకొలికీ నీ పలుకులు పన్నీటి తుషారపు తుంపరలు
నీ అడుగుల సవ్వడి వినినంతనే నా హృదయంలో రేగును అలజడి
తాళజాల ఈ విరహం మనజాలను నీవులేకుండా ఈమహిలో
రావే రావే నా చక్కని చెలియా
వచ్చి నన్ను నీ అక్కున చేర్చుకో నీ అంతరంగాన నిలుపుకో
పుణ్య పడతివిలే నాకు పాదపూజలు చేసుకో
అమ్మ తోడుగా చెప్తున్నా అడ్డు పెట్టనని
కాని ఒకమనవి–అనవసరపు గొడవలలో తలదూర్చి
నా కొంపమాత్రం ముంచకు......

–ఎస్.ఎస్.ఎస్. మూర్తి
**Hyderabad, AP.**

# సత్యమే దైవం

డా. సుదర్శన్‌రాజ్, Toronto, Canada

మనం నివసించే భూగోళము మహా విశ్వంలో ఒక అణువు. విశ్వం గురించిన రహస్యాలు, విశ్వాన్ని సృష్టించిన విశ్వకర్మగురించి తెలుసుకోవాలన్న జిజ్ఞాస ప్రతి మానవునిలోను నిగూఢంగా ఇమిడివుంది. సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు ఒక పొందికలో ఉండడం, గ్రహాలు సూర్యునిచుట్టూ ఒక రీతిలో తిరగడం, జీవం లేవనుకునే పర్వతాలు పెరగడం, చరాచరులొకరిమీదొకరు ఆధారపడడంలాంటి విశేషాలు చూసి ఈ ప్రకృతిని, ఈ విశ్వాన్ని సృష్టించిన మహత్తర శక్తి ఏదో ఒకటి వుందని, ఆ శక్తిని గురించిన వివరాలు తెలుసుకోవాలని మానవులు యుగయుగాలుగా ప్రయత్నిస్తున్నారు. అటువంటి జిజ్ఞాసాపరులలో మహాత్మాగాంధి ఒకరు.

మహాత్మాగాంధి మొదట్లో 'దైవమే సత్యం' అనేవారు. కాని రానురాను ఆయనకి 'దైవమే సత్యం' అనేకంటే, 'సత్యమే దైవం' అనడం సబబనిపించిందిట. ఎందువలనంటే దేవుడున్నాడా లేడా, ఉంటే ఎలాగుంటాడు అనే సందేహం వచ్చిందిట కాని, సత్యం మాత్రం ఎప్పుడూ వుందని ధృఢ నమ్మకం కల్గిందిట. ఈ సత్యం మామూలు వస్తువులాంటిది కాకుండా, పరిశుద్ధమైన జ్ఞానమనిపించిందిట. ఈ జ్ఞానమే విశ్వాన్నంతా పరిపాలిస్తోంది, పోషిస్తోంది. కాబట్టి ఆ జ్ఞానమే ఈశ్వరుడు, ప్రభువు, పరిపాలకుడు, జగన్నాటక సూత్రధారి.

'దేవుడులేడనే వారు పెక్కుమంది ఉంటారు కాని, సత్యం లేదనుకునేవారు లేరు. మనమంతా ఆ సత్యం యొక్క వెలుగు రవ్వల సముదాయం ప్రసరించే కాంతి ఆ మహత్తరకాంతి శక్తియే దైవం' అంటారు గాంధీజీ.

దేవుడు ఒకడే. ఐనా అతని రూపాలు బహువిధంగా వుంటాయి. చిన్న నలుసునుంచి మహా పర్వతాల దాకా జీవులతో సహా ప్రతిదాంట్లోను దేవుడు ఉన్నాడు కాబట్టి, దేవుడిలోనే సర్వం వుందని ఋజువౌతోంది. కాని పామరునికి దేవుడు నిర్వికారుడంటే నమ్మలేడు, నమ్మడు. కాబట్టి, ఒక మనిషి రూపంలోనో, ఒక విగ్రహం రూపంలోనో చూపించాలి. కాని మనిషి బ్రతికి వున్నప్పుడు దేవుడంటే వారికి నచ్చదు. 'చచ్చినవాడు కళ్ళు చారెడు' అన్నట్లు, ఆ దైవగుణాలున్న వ్యక్తి మరణించిన తర్వాత గాని దేవుడుగా గుర్తింపబడడు. రాముడు, కృష్ణుడు, షిర్డి సాయిబాబా ఈ కోవకి చెందినవారే.

'ప్రేమయే దైవం',' శుభ్రతే దైవం',' అహింసే దైవం', 'శాంతియే దైవం', 'సత్యమే దైవం' అని ఇలా పరిపరివిధాలుగా దైవం పరిగణించబడింది. ఉదాహరణకి 'ప్రేమ'ను తీసుకుంటే వేర్వేరు రకాల ప్రేమలున్నాయి. కాని సత్యం ఎల్లప్పుడు ఒకటే. సత్యం అంటే నిజం, అబద్ధం అనే పదాలలోని అర్ధంకాకుండా 'సత్యం' మార్పులేదని, ఎల్లప్పుడూ స్థిరముగా ఉంటుందని గుర్తించాలి. ఈ సత్యం ఒక్క దేవుడికే వర్తిస్తుంది. దేవుడంటే పురుషుడని, స్త్రీ జాతి వారిని నిరసనగా చూస్తున్నారని అనుకుంటారేమోనన్న ధ్యాసతో దేవుడు, దేవత అనకుండా దైవం అందాం.

ఈ దైవం సర్వాంతర్యామి (omnipresent), సర్వజ్ఞుడు (omniscient), మరియు సర్వశక్తిసంపన్నుడు(omnipotent). 'ఇందు కలడందు లేడని సందేహము వలదు' అని ప్రహ్లాదుడన్నట్లుగా ప్రతి జీవరాశిలోను, అచర వస్తువులోను ఉన్నది దైవం. ఇటీవల ప్రపంచంలో జరిగిన గణేశ విగ్రహాలు, శివలింగాలు, నందులు పాలు త్రాగడం జీవం లేని రాతి బొమ్మల్లో కూడా దైవం ఉందని నిర్ధారణైంది.

మానవులు జీవరాశికి చెందుతారు కాబట్టి మనలోనూ దైవం ఉందన్నమాట. దైవం సర్వాంతర్యామి కాబట్టి మనం దైవంలో ఉన్నామన్నమాట. అది ఎలాగని అనుకోవచ్చు. మనం గాలి పీలుస్తున్నాము. అంటే గాలి మనలో ఉందన్నమాట. మరి గాలి ఎక్కడ వుంది? మన చుట్టూరా వుంది, మనలోనూ ఉంది. ఇది గ్రహించగల్గితే దైవం సంగతి కూడా సులభంగా బోధపడుతుంది.

సత్యమే దైవం. సంస్కృతంలో 'సత్' అంటే సత్యమనే అర్ధంకాక 'ఉనికి' లేదా 'ప్రాణి' అనికూడా అర్ధాలున్నాయి. దైవమే 'సత్', దైవమొకటే ఉంది. ఆ సత్యమొకటే విశ్వంలో శాశ్వతం. తక్కినవన్నీ మిథ్య. ఈ విశ్వాన్ని నడిపేదే సత్యం.

ప్రతీ మానవునిలోనూ ఉన్న ఆత్మయే సత్యం. ఆత్మయొక్కటే శాశ్వతం. శరీరానికి మరణ జన్మాలున్నాయి కాని ఆత్మకి లేవు. ఈ జీవాత్మ (జీవులలో ఉండే ఆత్మ) పరమాత్మ (universal intelligence)లో ఒక భాగం. ఈ ఆత్మనే 'బ్రహ్మన్' లేక 'బ్రహ్మము' అంటారు. ఈ బ్రహ్మమే సత్యం. జీవరాశుల్లో ఆత్మగా ప్రజ్వలిస్తోంది ఈ బ్రహ్మము. ఈ బ్రహ్మమునకు మార్పు లేదు. ఈ ఆత్మను వర్ణించడానికి తగిన పదజాలములు లేవు. వర్ణింప శక్యము కాని బ్రహ్మమే సత్యము.

'బ్రహ్మ సత్యం, జగత్ మిథ్య' అని అద్వైత వేదాంతము చెబుతోంది. అద్వైత వేదాంతం చెప్పేవి ముఖ్యంగా మూడు సూత్రాలు.1. 'బ్రహ్మన్' ఒక్కటే స్థిరమైనది, నిజమైనది. 2. ప్రపంచమంతా మిథ్య. 3. ఆత్మ 'బ్రహ్మన్' తప్ప వేరేది కాదు.

'సత్యం జ్ఞానం అనంతం బ్రహ్మమ్' అనే లోకోక్తి మరొకటుంది. భగవద్గీతలో అర్జునుడితో కృష్ణుడంటాడు.

'నేను ఈశ్వరుడిని, నీవు జీవుడవు, ఈ జగత్ (ప్రకృతి) ఈ మూడు కూడా అన్ని వేళలందు, సర్వకాలములందు ఉన్నాయి. ఈ మూడు సృష్టికి ముందూ వున్నాయి. ఇంకా మున్ముందు కూడా ఉంటూనే వున్నాయి. భౌతిక శరీరాలలో తాత్కాలిక మార్పులు వస్తున్నప్పటికీ ఆత్మలో మాత్రం మార్పుండదు. కాబట్టి మార్పు లేని ఆ బ్రహ్మమే, ఆత్మయే నేను. అదే సత్యం. ఈ సత్యానికి అంతం ఉండదు. కాబట్టి 'అనంతం'. ఈ ఆత్మకి తెలియని విషయముండదు. అదే 'జ్ఞానం'. అందువల్ల సత్యం, జ్ఞానం, అనంతం అంతయు బ్రహ్మయే.'

అయితే మానవుని మరణానంతరం ఈ ఆత్మ ఏమౌతుంది అనే సందేహం రావచ్చు. ఒకే ఒక సూర్యుడున్నాడు. ఈ మానవ శరీరం నీటికుండతో పోల్చవచ్చు. సూర్యకిరణాలు అనేక కుండలలో నీళ్ళ మీదపడి ప్రసరిస్తున్నాయనుకోండి. ఒక కుండ పగిలినంత మాత్రాన ఆ నీళ్ళలో పడిన సూర్యకిరణం కనబడనంత మాత్రాన ఆ కిరణం లేదనగలమా! అలాగే పరమాత్మ మానవులలో జీవాత్మగా ప్రసరిస్తోంది. ఒక మానవుడు మరణించిన మాత్రాన పరమాత్మ లేదనగలమా! పరమాత్మ ఎల్లప్పుడూ ఉంది. అదియే సత్యం.

'అసతోమా సద్గమయ
తమసోమా జ్యోతిర్గమయ
మృత్యోర్మా అమృతంగమయ' అని ప్రార్ధిస్తుంటాము.
'అసత్యాన్నుంచి (మిథ్యనుంచి) సత్యాన్ని నడుపు
అంధకారం(అజ్ఞానం) తొలగించి వెలుగు (జ్ఞానం) లోకి తీసుకురా,
మరణాన్నుంచి తప్పించి మోక్షమియ్యి' అని ప్రార్ధిస్తున్నాం.
ఓం శాంతి శాంతి శాంతిః

*****

# Arya International Communications Corporation

ARYA COM™

# Call India 59¢ Per Minute

**24 Hours / 7 Days a Week**
**$ 100 Prepaid Calling Card**

**ANY TIME / ANY DAY**

- *No Switching* • *No Monthly Fee*
- *No Minimum Usage Required*
- *Call From Any Phone To Any Number In INDIA*

**Make check for $ 100 payable to ARYA COMMUNICATIONS and mail to the address below:**

## ARYA INTERNATIONAL COMMUNICATIONS CORP.

261 Central Avenue, Jersey City, NJ 07307
Tel: (201) 792-9600 • Fax: (201) 792-9659

# 1-800-746-3920

*Wanted: Agents/Distributors*

**MAJOR MERGE OF THE TWO LEADING COMPANIES**

Mr. SRINIVAS POLAVARAPU
**PACIFIC CONTRACTS, INC.**
PARSIPPANY, NEW JERSEY

&

Mr. VISHNU DEVNANI
**INT'L TEL. & COMMUNICATIONS**
JERSEY CITY, NEW JERSEY

# మెఱుపులు - ఐక్యరాజ్య సమితి

వేమూరి వేంకటరామనాథం , Piscataway, NJ

నేను ఇటీవల ఇండియా నుండి తిరిగి వచ్చే విమానయాత్రలో నా ప్రక్కన కూర్చున్న ఒక ఇటాలియన్‌తో సంభాషణ మొదలయింది. ఆయన అభిజ్ఞ పత్రికా విలఖరి. ఆయన మాటలు వినటానికి సరదాగానే ఉన్నాయి. ప్రపంచాన్ని బాగు చేసే మార్గాలలో మొట్టమొదటిది, ఆయన నిశ్చితమైన ఊహలో - యునైటెడ్ నేషన్సును (ఐక్యరాజ్య సమితిని) రద్దు చేయటం. అంత దారుణమైన శస్త్ర చికిత్స దేనికయ్యా అన్నాను. "అంతే, అది అతి వ్యయభూయిష్ఠమయిపోయింది. అయినా అది చేయవల సిన పని యేముంది, ప్రభుత్వాలు తమంత తామే చేయాలి గాని" అన్నాడు.

ఆ వాక్యాలు వింటే నాకు నవ్వు వచ్చింది. ఆర్థిక, రాజకీయ, సాంఘిక విశేషాలపైన ఏదో కొంత జ్ఞానం గల అలాంటివారే యీ విధమైన ఊహలకు లోనైనారంటే, ఐక్యరాజ్య సమితిని గుఱించి వారికి గల అభిప్రాయాలలో ఏదో లోపం ఉండి ఉండాలి. ఇలా నేను అనటం, నేను ఇరువది అయిదు ఏళ్ళుగా అందులో వృత్తిగతంగా సంబంధం కల్గి ఉండటం చేతకాదు, ఆ సంస్థ యొక్క ఆంతర్యం నిక్కమైన ప్రయోజకత్వం ఎందఱో చదువుకున్న, తెలివితేటలు గల పెద్దమనుష్యులకే అవగతం కాలేదన్నమాట .

మొట్టమొదటిగా ఒక అల్పమైన విమర్శనను స్పృసించి వదలివేద్దాం. ఆ సంస్థ పరిపాలనలో, నిర్వహరణలో అధిక సంఖ్యాకులు న్నారని వారిపైని ఖర్చు తగ్గించే అవకాశం ఆవశ్యకత ఉన్నాయని, చాలామంది అభిప్రాయ పడటం మనం అప్పుడప్పుడు గమనిస్తూనే ఉన్నాము. ఇందులో కొంత సత్యం లేకపోలేదు. అయితే అందులోని సత్యం మిగత ఏ పెద్ద సంస్థకైనా సాధారణంగా వర్తించేదే. అమెరికన్ గవర్నమెంటును గుఱించి జెనరల్ ఎకౌంటింగ్ ఆఫీసువారు ప్రకటించే నివేదికలను చూస్తే యీ విషయం తేట తెల్లమవుతుంది. ఈ దొసగుకు తగిన మందు ఏమంటే, వలసిన సంస్కరణలు తేవటం. ఇవి యూ.యెన్‌లో ఆచరణలో ఉండనే ఉన్నాయి. 1988 నుండి అందలి ఉద్యోగాలు 10 శాతము తగ్గినాయి. 1992 నుండి ఉన్నతోద్యోగుల సంఖ్య 25 శాతము తొలగించబడ్డది. ప్రతిదినము వ్యయావరోహణకు, ఉద్యోగుల ఉత్పాదక శక్తి-ఆరోహణకు ప్రయత్నాలు జరుగుతూనేఉన్నాయి.

అతి వ్యయం కారణంగా సంస్థను మూసివేయటం బుద్ధిమంతుల లక్షణం కాదు. కాలివ్రేలికి పుండు పడితే, కాలును కోసి వేస్తామా?

ఇక యూ.యెన్ ఎందువలన ప్రయోజకమైన సంస్థ అన్న ప్రశ్నను ఉదాత్తమైన స్థాయిలో చర్చించుదాం.

ప్రప్రథమంగా బలిష్ఠ దేశాలు (అమెరికా, ఇంగ్లండు, జర్మనీ వంటివి) తమ ప్రత్యేక ప్రభావాలను నిరాటంకంగా ప్రదర్శించే అవకాశం యూ.యెన్. కొంత వఱకు తగ్గిస్తుంది. ఉదాహరణకు అమెరికా యూ.యెన్. బడ్జెటులో నాలుగవ వంతు భరిస్తుంది - భరించాలి, ఒప్పుదల ప్రకారం, కాని యింతవఱకు ప్రపంచ శాంతికి పట్టం గట్టే యీ ప్రముఖ దేశం యూ.యెన్.కు 1.5 బిలియన్ డాలర్లు బకాయి పడిఉంది. ఇలాటి పెద్దదేశాలలో ఒక దృక్పథం దీనికి కారణంగా మనం పరిగణించ వచ్చును. అదేమంటే, ఇంత ఎక్కువ శాతం బడ్జెటును భరిస్తున్నాం, తమకు జెనరల్ ఎసెంబ్లీలో ఒకటే వోటు, చిన్నమాలీకి, పనామాకు, టోగోకు కూడా ఒక్కొక్క వోటు. ఎసెంబ్లీలోని నిర్ణయాలు ప్రజాస్వామ్యం దృష్ట్యా మెజారిటీ వారి చేతిలో ఉంటాయి గదా, చిన్న చిన్న దేశాలు - యూ.యెన్‌కు. ఎక్కువ డబ్బు చెల్లించని దేశాలు తప్ప యిచ్చ వచ్చినట్లు తీర్మానాలు చేయవచ్చును, పెద్ద పెట్టుబడిదారులకు అది యిష్టం లేకపోవచ్చును. ఈ పరిస్థితి వారికి గిట్టదు. ఇక్కడ మనం గమనించ వల సిన చిత్రమైన అంశం ఏమంటే, ప్రజా స్వామ్యం ఆచరణలో పెడుతూ, ధనశక్తికి సంబంధం లేకుండా మనిషికి ఒక వోటు అన్న సూత్రం తమ రాజ్యాల పాలనలో అవలంబించే యీ ప్రముఖ దేశాలు యూ.యెన్. దగ్గఱకు వచ్చేసరికి, దృష్టి వైపరీత్యం ప్రదర్శిస్తాయి.

ఆర్థిక, సైనిక బలంతో ముడి పెట్టని అతర్జాతీయ నిర్ణయాలను సాధ్యంచేసేది ఒక్క యూ.యెన్ మాత్రమే. ఇంతే కాదు, యూ.యెన్. క్రమక్రమంగా అనేక సాంఘిక, ఆర్థిక రంగాలలో వెనుక బడ్డ దేశాలకు వివిధ రీతుల సాహాయ్యం చేస్తుంది. ఈ సహాయ ప్రదానం ఎంత ఫల వంతమయితే, పెద్ద దేశాల స్వార్థం-ఆశయాలకు అంత ఆటంకం. వాక్యం కొంచెం జాగ్రత్తగా అర్థం చేసికోవాలి.

యూ.యెన్. వారి సాహాయ్యం విశాలంగా రెండు విధాలని చెప్పవచ్చును. ఒకటి ప్రభుత్వాలకు, దేశాల కు మానవ సాంకేతిక ప్ర జ్ఞలను ఇనుమడింప చేయటం. ఎన్నో చిన్న దేశాలలో, వెనుకబడ్డ దేశాలలో, ఈ విధమైన దిగుమతికి ఎంతో ఆవశ్యకత ఉన్నది. అయితే, యీ దిగుమతికి కొన్ని ఆహ్లాదకరమైన వైశేష్యాలు ఉన్నాయి. దానికై ఆ దేశంవారు ఖర్చు పెట్టనక్కర లేదు. ఇది నిజానికి చాల స్వల్పమైన అంశం. అంతకు మించిన దేమంటే, ఈ సహాయం దేశం యొక్క నిజమైన అవసరాలను బట్టి నిర్ణయించ బడుతుంది, అంతేకాని, యిచ్చేవారి స్వంత లాభాన్ని బట్టి కాదు. పైగా, ఈ సహాయ కార్యక్రమాల మూలోద్దేశ్యం - త్వరలో ఆ దేశంలోని ప్రజ సాయం పొందిన రంగాలలో నిష్ణాతులై యిక అలాంటి సహాయం దిగుమతి చేసికోకుండా ఉండాలి యని. ఒసగబడే సాంకేతిక సహాయం ఏ దిక్కునుండి అత్యుత్తమని తోస్తుందో అక్కడనుండే రాబట్టబడుతుంది. అభివృద్ధి చెందుతున్న దేశాల నుండి కూడ సాంకేతిక నిష్ణాతులను రప్పించవచ్చును.

ఇక రెండవ ప్రత్యేకత - యూ.యెన్., దాని వివిధ భాగాల సహాయ కార్యక్రమాల వల్ల దేశాలకు ఎలాటి సాహాయ్యం లేక, యంత్ర సామగ్రి, ఎక్కడనుండి తెప్పించు కోనటం తమ నిజమైన ప్రయోజనాలకు అనుగుణమో, యేవిదమైనని అంతగా సమంజసం కావో, క్రమంగా తెలు

స్తుంది. ఇందువలన, కొంతగానైనాప్రముఖ దేశాల స్వార్థం కొంతవఱకు అరికట్ట బడుతుంది.

ఇపుడు సులభంగా అర్థం అవుతుంది గదా, యూ.యెన్. వివిధ రంగాలలో చేసే సహాయ కార్యక్రమాల ను తగ్గించ వలెనని కొందఱు ముఖ్యంగా ప్రముఖ దేశాలవారు వాదించటంలోని అంతరార్థం. అయితే మనం ఒకటి మఱచి పోరాదు. యూ.యెన్. తన కార్యక్రమాల ద్వారా ప్రముఖ దేశాలకు సంపూర్ణమైన ప్రత్యామ్నాయంగా తయారు కాలేదు ఎన్నడూ. కావలసిన అంతర్జాతీయ పారస్పర్యం, వాణిజ్యం, సాంకేతికమైన ఎగుమతులు దిగుమతులు ఎంత బృహత్పరిమాణంలో ఉన్నాయో తెలిసికొంటే, యూ.యెన్. చేయగల్గినది కేవలం వంటలో ఉప్పుగల్లు మాత్రమే సమానమని మఱచిపోరాదు. అయితే ఆ ఉప్పు లోనే ఉన్నది మిగత వంట యొక్క స్వరూప నిర్ణయం. ఇది అన్ని ప్రముఖ దేశాల కంపెనీలకు ధనార్జన పరులైన వారికి గిట్టదు గదా. యూ.యెన్. ఇవన్నీ ఎందుకు చేయాలి అని ఒక పల్లవి ప్రయోగిస్తూ ఉంటారు.

యూ.యెన్. కార్యక్రమాలలో అంతర్జాతీయ సాంకేతిక సహాయానికి ప్రాధాన్యం ఉన్నది. రెండు దేశాల మధ్య జరిగే కార్యక్రమం కన్న – అందులో ఒకటి వెనుకబడి అసహాయ పరిస్థితిలో ఉన్న దేశం ఇది. ఆశయంలో, ఆచరణలో, ఫలితంలో ఉత్తమ మయినదనడంలో సందేహం లేదు.

చివర నొక మాట. యూ.యెన్. యొక్క ముఖ్యాదర్శం ప్రపంచంలో శాంతి నిలిచి యుండటం, పొడుచుకు చచ్చే కత్తిని పొలం దున్నే హలంగా మార్చటం. దీనికి, యుద్ధ సామగ్రిని అమ్మి డబ్బు చేసికో చూసే వ్యాపార దృష్టికి, చాల భేదం ఉంది. కొన్ని ప్రముఖ దేశాలు యుద్ధ పరికరాల ఎగుమతులతో ఎంతో ధనార్జనం చేస్తున్నాయి. పోట్లాడుకునే యిరు పక్షాలవారికి కూడ మందుగుండు సామాను అనేక రీతులుగా సరఫరా చేయగల చాకచక్యం వారికున్నది. శాంతి భద్రతల కోసం యూ.యెన్. చేసే ప్రయత్నాలకు, వారి లాభ చింతనకు, ఎంతో వ్యత్యాసం గదా. కొన్ని ఏళ్ళుగా మండిపోతున్న బోస్నియాను ఉదాహరణగా తీసికొందాం. అందులోని వివిధ వర్గాలకు వెనుక కోడి పుంజుల ఆటలో వలె ప్రముఖ రాజ్యాలు బహిరంగంగా గాని, పరోక్షంగా గాని నిరంతరం కనులు తెఱుచుకుని ఉన్నాయి. యూ.యెన్. యొక్క సత్ఫలితాలు వారి ప్రవర్తనల మీద వివిధ దేశాలు పంపే శాంతి సైనికుల సంఖ్య మీద ఆధారపడి ఉంటుంది.

కేవలం వాద దృష్ట్యా యూ.యెన్ ఏమి చేయగలదు? అన్న ప్రశ్న నిజంగా యూ.యెన్.ను సభ్యదేశాలు ఏమి చేయనిస్తాయి అన్న స్వరూపంతో మనం అర్థం చేసికోవాలి. మానవాభివృద్ధికి, యుద్ధం స్థానంలో శాంతియుత రాజకీయ నిర్వహణకు, దోహద మిచ్చే అంతర్జాతీయ సాధనం యూ.యెన్.

నా పుస్తకమొకటి 1989లో యూ.యెన్. కు అంకితమిస్తూ నేను వ్రాసి న అంకిత వాక్యం గుర్తు చేస్తాను.

'మానవ జాతికి గల ఏకైక సజీవ ఆశ ఐక్యరాజ్య సమితి .' వెనుక బడ్డ దేశాల ప్రగతికి ఉత్తమ తమ దోహదం యూ.యెన్, స్వార్థం అంటని సహాయ కార్యక్రమం నిర్వహించగల సంస్థ యూ.యెన్, అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య కూడ పరస్పర సాంకేతిక కార్యక్రమాలను కూర్చగల ఉదార వ్యవస్థ యూ.యెన్.

క్రిందటి అర్థశతాబ్దంలో మతో ప్రపంచ యుద్ధం చెలరేగలేదంటే యూ.యెన్. శాంతి సంభాషణలకు గాను ఏర్పరచిన వేదికయే కారణమని చెప్పవచ్చును. అంతిమ విశ్లేషణలో యూ.యెన్. యొక్క సార్థక్యము దాని సభ్యుల పరస్పర సహృదయత మీద ఆధారపడి ఉంటుంది.

## మాటాడరా

మాటాడరా...మౌనమేలరా ||మాటాడరా||
నన్నుబ్రోవ ఇంక జాలమేలరా ||మాటాడరా||

పంచసద్గురు సన్నుతావతారా
సంచితభవము హరించవేరా
'పతితపావన' బిరుదుకాదె నీకు
నన్ను బ్రోవకుండుట న్యాయమా ||మాటాడరా||

ఆర్తావనా అఖిలపావనా నా
ఆర్తిబాపగా కాలయాపనా
పిన్నవాని వేగ పిలిచిబ్రోవక
మిన్నకుండుట నీకు న్యాయమా ||మాటాడరా||

ఎన్న నీవుగాక బ్రోచువారెవరు
నన్నుగావరా కరుణాలవాల
నిన్నేనమ్మిన చిన్నవానిని
చిన్నబుచ్చుట నీకు న్యాయమా ||మాటాడరా||

నిన్ను తెలియలేక నిన్ను చేరలేక
ఎన్నో జన్మలెత్తి వేసారితిని
గాసిచెంది ముక్తిగోరిచేర రాగ
'త్రోసిరాజ' నుట నీకు న్యాయమా ||మాటాడరా||

– మంత్రవాది శ్రీరామమూర్తి
Edison, NJ

# మనుషులూ, మనస్తత్వాలు


దేవరకొండ శ్రీనివాస రావు

Wappingers Falls, NY, 12590.


*To the best of the author's knowledge, this is a novel experiment in Telugu literature: Most sentences in this article are either Telugu aphorisms ('saametalu') in themselves, or contain one. Aphorisms are a good way to teach cultural aspects to children; if there is sufficient interest, this experiment could be extended to other topics as well. – DSR.*

‘లోకులు పలుకాకులు’ అని వాపోయిన కవీశ్వరుడు ఏదో ఒక సందర్భంలో ‘లోకులు పలు విధంబులు’ అని కూడా నొక్కి వక్కాణించే వుంటాడు. కుడి చెంప వాయగొడితే ఎడమ చెంప చూపించే సత్తెకాలపు సాత్వికుల దగ్గరనుంచి గుడినీ, గుళ్ళో లింగాన్నీ స్వాహా చేసే దుర్మార్గుల దాకా మన సమాజంలో భిన్న మనస్తత్వాలు, అభిరుచులూ గల మనుషులు బియ్యపు గింజల్లో వడ్ల గింజల్లా కలిసిపోయి వుంటారు. ‘ఆచారం, ఆచారం, అన్నంభొట్లు అని మొత్తుకుంటుంటే, పెద్ద చెరువు కుక్క ముట్టుకుంది గురువుగారూ’ అనే వెర్రిబాగుల వెంగళప్పలు ఒక వేపైతే, ‘పాగా, పంచకట్టు చూసి పేర్రాజవనుకున్నా, వీర్రాజువటోయ్ గవర్రాజు’ వంటి అసందర్భ ప్రేలాపంతో పాయింటుని అష్ట వంకర్లు తిప్పి మనని విసిగించే పెద్దమనుషులు ఇంకొక వైపు. ఇటువంటి వారిద్దరు ఒకచోట కలుసుకుంటే ఆ పరిస్థితి ఎంత గందరగోళంగా వుంటుందో వేరే చెప్పనక్కరలేదు. దున్నపోతు ఈనిందంటే దూడని కట్టెయ్యమన్నట్టు సందర్భోచితాలకు హారతి కర్పూరం ఇచ్చేసినట్టే.

అలా అని మనుషులందరూ బంగారు గొడ్లు కాదు. మిన్ను విరిగి మీద పడినా తొణక్కుండా, బెణక్కుండా తమ దారిన పోయే ప్రజలు గీతా సారం అలవర్చుకున్న కర్మ సన్యాసులో, ‘దున్నబోతే దూడల్లోకి, మేయబోతే ఎడ్లల్లోకి’ వెళ్ళి చేరే అతి బద్ధకస్తులో చెప్పడం కష్టమే! అసలు ‘సావిడంతా కాలిపోతోంది జంగందేవరా అంటే, నా ముష్టి చిప్ప నా దగ్గరే వుందిగా’ అని విసుక్కుని అవతలకి తిరిగి పడుకునే బద్ధకపు పోతురాజులు మానవాళి దుర్గతికి ప్రధాన కారణం అనడంలో సందేహంలేదు. జాగ్రత్తగా పరిశీలిస్తే, బద్ధకానికీ, స్వార్థానికి చాలా దగ్గర సంబంధం వున్నట్టు ఇట్టే గ్రహించవచ్చు. తమ ఒళ్ళే తమకి బరువని వాపోయే మనుషులు అవతలి వ్యక్తికి సహాయం చేస్తారని ఆశించడం అడియాశే అవుతుంది. సహాయం చేయరు సరి కదా, ఇంటికి నిప్పంటుకుని ఏడుస్తున్న మనిషి దగ్గరికి వెళ్ళి చుట్టకి నిప్పడిగే ఘటికులు ఈ రకం ప్రజలు. చిన్ని నా పొట్టకు శ్రీరామ రక్ష అనే ఆలోచనే తప్ప, ఎంగిలి చేత్తో కాకినైనా తోలుదామన్న ధ్యాసే వీరికి కలగదు. రెక్కాడితే గాని డొక్కాడని మనుషులు చీమల్లా నిరంతరం శ్రమిస్తూ సంసార సాగరం ఈదుతుంటే, ఈ బద్ధకస్తులూ, స్వార్థపరులూ జలగల్లా వారిని పీడిస్తూ వుంటారు.

మన సమాజంలో ఇంటి బయట మనుషుల మనస్తత్వాలకి, ఇంటిలోపల వారి నడవడికకి చాలా తేడాలుంటాయని మనం ముఖ్యంగా గమనించాలి. ప్రత్యేకంగా మగవారిలో ఈ ఇంట-బయట తేడాలెక్కువ – బయట పులుల్లా వుండేవారు ఇంట్లో పిల్లుల్లా వుండవచ్చు. మగవాళ్ళ విజయాలవెనుకా, వారి పతనాల వెనుకా కూడా ఆడవారు తప్పకుండా వుంటారనేది జగమెరిగిన సత్యం. గాంధీజీ వంటివారు వారి భార్యల సహకారం వల్ల గొప్పవారైతే, అరిస్టాటిల్ వంటివారు భార్యల గయ్యాళితనంవల్ల గొప్పవారయ్యారు. ఇప్పటి సమాజంలో ఆడవారు ప్రత్యక్షంగా ఎన్నో సాధించినా, నిజానికి పూర్వం వారు పరోక్షంగా సధించిన విజయాలు ఏ మాత్రం తక్కువ కాదు. భర్తకి అన్ని విధాలా సహకరిస్తూ, ‘కార్యేషు మంత్రి’ లా వ్యవహరించే భార్యలున్నట్టే, ఇంట్లో భర్తని నానా హింసలూ పెట్టి, ‘మొగుణ్ణికొట్టి మొగసాలికెక్కే’ భార్యలూ వుంటారు. యుద్ధానికి వెళ్ళిన భర్తలు తిరిగిరాలేదని అందరూ బాధపడుతుంటే, ‘ఏడ్చేదాని మొగుడొస్తే నా మొగుడూ వస్తాడని’ మొండికేసుకూర్చున్న గయ్యాళిగంపతో ఏ మనిషికీ పెద్దగా సుఖంవుండదు! పైగా, ‘తాగేవాడే కడతాడు తాళ్ళపన్ను’ అన్నట్టు, ఇంటికి పెద్ద మొగుడే కదా ఆయనే అన్నీ చూసుకుంటాడని సన్నాయి సణుగులు సణుగుతూ వూళ్ళో పెత్తనం చేసే ఆడవాళ్ళు కూడా సంసారులను ముప్పుతిప్పలు పెడుతుంటారు.

ఎప్పుడూ తమ బాకా తామే వూదుకుంటూ, తమ కుంపటీ, తమ కోడిపెట్టా లేకపోతే వూళ్ళో తెల్లవారదనుకునే పురానా పెద్దమనుషులు కూడా మనకి తగుల్తూనే వుంటారు. వెనకటికో మునీశ్వరుడు ఇలా డాంబికాలకు పోయే త్రిశంకు స్వర్గం సృష్టించాడని పురాణాలు మనకి చెప్తున్నాయి. సృష్టికర్త చేసిన పని తానూ చేయడానికి పూనుకుని ఈ మునీశ్వరుడు తన తపశ్శక్తి అంతా ధారపోసి, నక్షత్రం అవ్వాల్సినదిపోయి నక్షత్రకుడిగా మనకి గుర్తుండిపోయాడు. ఇలా కొంతైనా సత్తా వుండి గర్వంతో విర్రవీగే వారు కొందరైతే, అసలు ఏమీ లేకుండా మిడిసిపడే ఓటి కుండలు మరి కొందరు. మహాకవిగారన్నట్టు ‘అంతా తమ ప్రయోజకత్వం, తామే భువికధీనులమని’ ఖాళీ విస్తరాకుల్లా ఎగిరెగిరి పడుతుంటారు మనలో కొందరు. పొట్టకోస్తే అక్షరం ముక్క లేక, పంచ పాండవులు ఎంతమంది అంటే, మంచం కోళ్ళల్లా ముచ్చటగా ఇద్దరు అని ఒక వేలు చూపించే వారికి కూడా తమ విద్వత్తు మీద ఎనలేని నమ్మకం వుండడం సహజమే! ఏదేమైనా, గొప్పవాడికి ఉప్పు దొరక్కపోయినా చీమకి చక్కెరకి కరువు వుండదన్నట్టు, అణిగి మణిగి వుండే మనుషులే జీవితంలో రాణిస్తారని చరిత్ర నిస్సంకోచంగా నిరూపిస్తోంది. కానీ పాపాలు పండిపోయిన ఈ కలి కాలంలో మంచితనంతో పాటు కొద్దో గొప్పో లౌక్యం కూడా అత్యవసరం. వడ్డించేవాడు మనవాడే కదా అని కడ పంక్తిన కూర్చుంటే మాడే డొక్కతో ఇంటికెళ్ళడం ఖాయం. ‘ఎప్పటికెయ్యది ప్రస్తుతమప్పటికా మాటలాడి’, సందర్భోచితంగా పనులు చక్కబెట్టుకునే మనుషులే ఈ రోజుల్లో నెగ్గుకురాగలుగుతారు. తాడిని తన్నే వాడుంటే వాడి తల తన్నే వాడు తప్పకుండా వుంటాడన్నట్టు, ఒక మనిషి ఎంత సాధించినా, తమకంటే ముందర ఎంతో మంది మహాత్ములు మానవాళి సౌభాగ్యానికి అహర్నిశలూ శ్రమించారని తెలుసుకున్నప్పుడే జీవితంలో సుఖమూ, శాంతీనూ!

# యోర్హే లూయీ బోర్హెస్ కవితలు

పి.వి.జి.

## మేఘాలు

ప్రశాంతమైన పర్వతాలు సంచరిస్తున్నాయి గాలిలో
శోకభరితమైన ఆ పర్వతశ్రేణులు
విచారగ్రస్తమైన కంబళి వంటి నీడతో పగటిని కప్పేస్తున్నాయి.
అవే మేఘాలు
అరుదయిన వింతవింత రూపాలు
మహాకవి షేక్స్పియర్ గమనించాడొక ఆకారాన్ని
భయంకర భూతంలాంటిదాన్ని.
ఆ మధ్యాహ్నపు మేఘం ఒకటి
ఇంకా ప్రజ్వరిల్లుతోంది తనిమాటల్లో
నేడుకూడా మనం చూసుకోటానికి.
అసలు మేఘాలేమిటి?
కల్లోల సమన్విత శిల్పాలా?
తనసృష్టికి అవసరమైన ఆకారాలూహించుకోడానికి
దేవుడికి కావాలేమో.
అనంత విశ్వంలోని అంతర్భాగాలని
కలిపి కుట్టే అల్లికలో దారాలేమో?
తిరిగొస్తున్న ఉత్తి "శూన్యం" ఏమో,
వాటిని చూస్తూ కూర్చునే మానవుడిలా!

## మామూలు సరుకులు

చేతిబెత్తం, తాళంచెవుల గుత్తి, కొన్ని కోయిన్స్,
ఈజీగా వచ్చేసే తాళం,
పుస్తకాల వెనక పేజీల్లోవ్రాసిన చిరువ్రాతలు–
ఉపయోగంలేనివి
నాకు మిగిలిన ఈ నాలుగునాళ్లలో చదవబడనివి–
కార్డులు, చదరంగం బల్ల
పేజీలమధ్య నలిగి ఎండిన పువ్వులతో
ఉన్న ఆల్బములు,
మరచిపోదగని సాయంత్రానికి–
ప్రస్తుతం మరచిపోయినా–
స్మారకచిహ్నం.
పశ్చిమాన భ్రమగా మండుతున్న
సంధ్యారుణ కాంతి అద్దం.
బోలెడు సరుకులు –
ఒక ఫైలు, ఒక అట్లాసు, ద్వారాలు
మేకులు, త్రాగటానికి గ్లాసులు–
మనకివన్నీ బానిసలు.
ఏదో రహస్యం దాచుకున్న మూర్ఖులవి!
మనం వెళ్ళిపోయినా అవి బతికే ఉంటాయి,
తెలుసున్నట్లు, గుడ్డితనం
మనం పోయామని తెలీదు.

## ఇంకేఁవక్కర్లేదు

తెరుచుకోని ద్వారం ఒకటి ఒకవీధిలో
ఇంటినెంబరు కాలింగ్ బెల్‌తో సహా
గతించిన స్వర్గం గుర్తు తెస్తుంది.
సాయంత్రపు సూర్యుని కాంతి
సోకగానే నాకోసం తెరుచుకోదింక.
పగలు పగిలి ముక్కలవుతూంటే
రాత్రి తనకౌగిలితో కూర్చే భద్రతలో
చెయ్యవలసిన పని పూర్తిచేసుకుని
మక్కువతో నాకోసం నిరీక్షించే కంఠం
వినపడదింక నాకు.
నా రాతే వేరు.
పనిలేని బద్ధకపు ఘడియలు, అస్పష్టమైన జ్ఞాపకశక్తి
సాహిత్యాన్ని పాడుచేస్తూ పరిశ్రమ
చివరిలో ఊహలకందని చావు
ఇక నాకు కావలసింది సమాధిపై రాయి మాత్రమే
దాని మీద రెండే రెండు తారీఖులు
ఇంకేఁవక్కర్లేదు

## నిరీక్షణ

డోర్‌బెల్ మ్రోగి వాళ్ళు తలుపుతీసి
నువ్వులోపలికడుగెట్టే లోపల
ఆత్రుతతో నిండిన ఆ క్షణంలో
ఒకదాని తర్వాత మరొకటి వరుసగా
లెక్కలేనన్ని, రకరకాల పనులు
చేసుకుంటుంది ప్రపంచం.
ఎన్నో అద్దాలమధ్య పరావర్తించే ప్రతిబింబాలు
ఎదిగే తరిగే నీడలు

వెళ్ళిపోయి తిరిగి కలుసుకునే అడుగులు
తలతిరుగుతుంది తలుచుకుంటే
ఎవరు లెక్క పెట్ట గలరు?
అవి లెక్క పెట్టడానికి సరిపడ
ఇసుక రేణువులుకూడా  లేవీ లోకంలో!
(నా బొమ్మెముకలగూటి మధ్య
రక్తప్రవాహ గడియారం కొలుస్తోంది,
నిరీక్షణతో బిగిసి కలవరపడుతున్న
కాలప్రవాహాన్ని.)
నీ రాకకు ముందు క్షణాన్నే
సర్వసంగపరిత్యాగొకడు తన జీవితాధరువు గురించి
కలగన వలసి వచ్చింది.
సుమత్రాలో పెద్దపులొకటి మరణించ వలసి వచ్చింది.
బోర్నియోలో తొమ్మండుగురు చచ్చిపోవలసి వచ్చింది.

## చిక్కు

దానికి ద్వారం ఉండదసలు
లోపలున్నావు నువ్వు
చుట్టూ ఉన్నదే ప్రపంచం
వెనక ప్రక్క, ముందు ప్రక్క అంటూలేదు
చుట్టూ ప్రహరీ కాని, రహస్య కేంద్రం కాని లేవు.
తిన్నగా పోయే నీ దారి
ఖచ్చితంగా రెండుగా చీలుతుంది
మరొకసారి చీలుతుంది
ఇంకొకసారి, ఇంకొకసారి ..
అంతులేని చీలిక
నీకు రానున్నది నిశ్చయం ఇనపరాయిలా
నిన్ను విచారించి శిక్షించే  జడ్జికూడా.
అంతులేని రాయిలా అల్లుకు పోయిన
చిక్కుని చీల్చడానకి
వివిధ రూపాలతో విజృంభించి వచ్చే
వృషభం లాంటి మనిషొకడున్నాడని మరచిపో
అలాంటి వాడు లేడసలు
ఈ నల్లటి చీకటిలో
క్రూరమృగాన్ని కూడా ఆశించకు.

## కవిత

కాల జల సమన్వితమైన నదిని చూసి
కాలమూ మరొక నదే నని గమనించి
నది మాదిరినే మనమూ దారితప్పిన వారమని
మన రూపాలూ నీళ్ళవలె మారిపోతూంటాయని
గమనించడం
తనే మరొక కలయినా 'మెలకువ'
తను నిద్రించటంలేదని  కలగంటుందని
మన శరీరాలు నిత్యం భయపడే చావు
చావు కాదు ప్రతి రాత్రి వచ్చే నిద్ర అని
గ్రహించడం
ప్రతి రోజునీ, ప్రతి సంవత్సరాన్నీ
మానవజీవితానికి చిహ్నాలని
గమనించి
అన్నేళ్ళ దారుణాన్ని
పాటగా, మాటలగొణుగుడుగా, గుర్తుగా
మార్చడం
చావులో  నిద్రని
సూర్యాస్తమయంలో విషాదమైన బంగారాన్ని
చూడటం–
అదీ, చావులేనిది బీదరికంలాటిది
కవిత్వం.
సూర్యోదయాస్తమయాలవలే
మళ్ళీ తిరిగి వచ్చేది కవిత్వం.
ఒకోసారి గమనించండి
ఏ సాయంత్రమో అద్దంముందు నుంచుంటే
ఎక్కడినుంచో ఏదో ముఖం
మనకేసి చూస్తున్నట్లుంటుంది.
మనకి మన ముఖాన్ని చూపించే
అద్దంలా ఉండాలి కవిత్వం.
వింతలేన్నో చూసి మొహమ్మొత్తిన యులిసెస్[1]
పచ్చని తన స్వంతవూరు ఇథకా చూడగానే
ప్రేమతో కళ్ల నీళ్లు బెట్టుకున్నాడట
కవిత్వం అంటే ఎల్లప్పుడు పచ్చగా శోభిల్లే
ఆ ఇథకా లాంటిది; వింతలు చూపేది కాదు.
కవిత్వం అంతులేని నది.
ఒక్కచోటే ఉన్నట్లే కనిపిస్తూ ప్రవహిస్తూ ఉంటుంది.
ఒకసారి ఒకలాగ మరోసారి ఇంకోలాగ
అస్థిరంగా ఉండే హిరాక్లిటస్‌కి అద్దంలా [2]
అంతులేని నది.

1. Ulysses is one of the Greek heroes, the central character of Homer's Odyssey.
2. Heraclitus is a Presocratic philosopher (480 B.C.) who thought that Nature was based on processs that take the form of a perpetual conflit of opposites, struggle and unity.

Jorge Luis Borges is an Argentinian writer, born in 1899. Brought up bilingually in Spanish and English, he wrote extensively in Spanish and did several translations into Spanish. Assured of a prominent place in world literature, he received several honors and awards. Throught his work, Borges explores real, mythicl and metaphysical worlds, seeking absolute truths, key words, and escape from the labryrinth of solitude and confusion. He began to lose sight in 1955 but continued his work till he died in 1986. Many , if not all, of his works, including poetry, prose and fiction, are available  in English translation.

# ప్రేమలేఖ వ్రాస్తే

ధూపాటి శేషకుమారాచార్యులు, Sarapaka, AP

'అదేం ప్రశ్నండీ ప్రేమలేఖ వ్రాసుకుంటారు వాళ్ళయిష్టం, వద్దంటానికి మనం ఎవరు' అన్న ప్రశ్నవేసింది మా ఆవిడ.

'ఆ భర్త ప్రేమగా వ్రాస్తే పర్వాలేదు కాని మనిషి మనస్సు తెలుసుకోకుండా పరాయి ఆడదానికి ఏడ్పించాలని వ్రాస్తే దాని పరిణామం చాలా వుంటుందన్నదే నా కథ సారాంశం' అన్నాను కొంటెగా!

అది సత్తుపల్లి బస్టాండు. కిటకిటలాడుతున్నది. మల్లెపూలని కొందరు, పాప్‌కార్న్, అనే పిలుపులతో చిన్నసైజు చేపలమార్కెటులాగ ఉంది. ఏలూరు బస్సుకోసం నరేంద్ర ఎదురు చూస్తున్నాడు. నరేంద్ర తాలూకాఆఫీసులో గుమాస్తాగా పనిచేస్తున్నాడు. అప్పటికి సాయంత్రం 3:00 గంటలయింది. పెళ్ళిచూపులకి వెళ్ళాలని పర్మిషన్ తీసుకొని మరీవచ్చాడు.

ఎదురు చూడటంమంటే చచ్చే చికాకు, బోరు. అందులో ఒంటరి ప్రయాణం. అంతనరకం ఇంకోటి లేదన్పించింది. బెంచిమీద కూర్చో లేక పోతున్నాడు. లేచి అటుఇటు తిరుగుదామనుకొన్నాడు. ఆర్.టి.సి. మీద విసుగు వచ్చింది. లేచి మెల్లగా ఎంక్వయిరీలోకి వెళ్ళాడు.

'ఏలూరు బస్సు ఎన్నింటికి వస్తుందండీ?' అన్నాడు.

'వస్తుందయ్యా రాక చస్తుందా! కాకపోతే కొద్దిగ నాలుగుగంటలు లేటుగ వస్తుంది కదా! వచ్చాక నీవు ఎక్కు' అన్నాడు కళ్ళజోడు సరిచేసుకుంటూ!

'వస్తుంది కాని దాని రైట్ టైం ఎంత?' అన్నాడు నరేంద్ర.

'చూడుబాబూ! ఏది రైటు టైంకి నడుస్తున్నాయి? రైళ్ళు నడుస్తున్నాయా, విమానాలు ఊహూ. ఇక బస్సులు ఎలావస్తాయి' అన్నాడు తెలివిగా సమాధానం చెప్పినందుకు మురిసిపోతూ!

వచ్చి బెంచిమీద కూర్చున్నాడు. ఆ చివర ఇద్దరు ముసలివాళ్ళు ఏదో మాట్లాడుకుంటున్నారు. అప్పుడే అక్కడికి లావణ్య వచ్చింది కూర్చుందామని. కాని ఈ చివర నరేంద్ర ఆ చివర పెద్దమనుషుల మధ్యలో ఖాళీ. ఆయిన కూర్చున్నది. ఒక చూపు విసిరాడు నరేంద్ర లావణ్యవైపు. ఇది సూటిగా గుండెల్లో గుచ్చుకున్నది మన్మధుడి వేసిన బాణంలాగ. అప్పుడే టేపురికార్డులో 'చూపులు కల్సిన శుభవేళ ఎందుకు నీకీ పరవశమూ' అనే పాట వస్తున్నది. లావణ్య ఏమన్నా తక్కువ తిన్నదా! తానుకూడ ఓరచూపు విసిరింది. అంతే ముందు కొంచెం సిగ్గన్పించింది. మళ్ళీ చూస్తే బాగోదేమో అనుకుంటూ చూసాడు. అటునుండి మళ్ళీ లావణ్య ఓ లుక్ వేసింది చిన్న స్మైల్ జత చేసి.

నరేంద్ర ఏలూరు దగ్గిర చిన్న పల్లెటూరులో వాళ్ళ నాన్నగారు వ్యవసాయం చూస్తుంటారు. వచ్చే జీతంకన్నా కోర్కెలు మెండు. తానొక కంపెనీ యజమానికి అల్లుడు కావాలని కారులు బోలెడు డబ్బు ఉండాలనే ఆశ ఎక్కువ. కాని అవి తీరవని నిరాశచెందేవాడు. అలాంటి నరేంద్రకు అమ్మాయి చూసాం పెళ్ళిచూపులకి రమ్మని ఉత్తరం రావడం అనుకోకుండా జరిగింది. కాని బస్టాండులో లావణ్యను చూసాక మనస్సు ఎందుకు లావణ్యని పెళ్ళి చేసుకుంటే అనే పాడు ఆలోచన వచ్చింది. ఆవిడగురించి వివరాలు అడిగితే అన్న ఆలోచన వచ్చింది. కాని టపీమని చెంపమీద దెబ్బ తగిలినట్లయింది వెంటనే ఈలోకంలోకి వచ్చాడు. పోని పేరడిగి తెలుసుకొంటే అనుకొన్నాడు. కాని ఎలా! ఒకవేళ సూటుకేసుమీద ఏమన్నా స్టిక్కరు ఉందేమోనని చూసాడు. ఉంది, ఎమ్. లావణ్య అని.

లావణ్యకు కూడా ఆలోచన ఉంది. ఒక్క ఏడ్పు ఏడ్పిస్తే. ఏదైనా రెండు చేతులు కలిస్తేనేకదా! చప్పట్లు మరొకపక్క వీళ్ళను గమనిస్తున్నారు మిగలినవాళ్ళు. 'మీరు ఎక్కడికి వెళ్ళాలి' అనిమెదలు పెట్టారు ఒకరినొకరు. ఇద్దరు ఏలూరే అని సంతోషించారు.

'మీరేంచేస్తుంటారు' అని అడిగింది లావణ్య.

'ఇంకేం నాగురించి వివరాలు అడుగుతున్నందంటే నాపైనే మనసయ్యిందా!' అనే పాట మనసులో పాడుకొన్నాడు.

'నేను తాలూకా ఆఫీసు టైపిస్ట్' అన్నాడు నసుగుతూ, సిగ్గు పడ్తూ.

'మరి మీరో అన్నాడు.'

'ప్రస్తుతం ఖాళీగా ఉన్నాను కాబట్టి మామయ్య, అత్తయ్య వాళ్ళింటికి వచ్చాను' అంది ఓర చూపు చూస్తూ.

'ఏమిటో ఈ పాడు బస్సు రెండు గంటలు లేటు' అన్నాడు వాచివంక చూస్తూ ధైర్యంగా.

'అవునండీ నాకు రాత్రంటే అసలే భయం ఎన్నింటకి వెళ్తానో ఏమో!' అని భయం నటిస్తూ.

'ఫర్వాలేదు. నేను దింపుతానులెండి మీ యింటిదగ్గిర' అన్నాడు కాలరు ఎగరవేస్తూ. ఇంకేం గ్రీను సిగ్నలు వచ్చినట్లు ఫీలవుతూ. ప్రక్కనున్న హోటలునుండి 'కారులో షికారు కెళ్ళే' అనే పాట వినవస్తున్నది. ఓసారి చూసాడు పాలబుగ్గలు వున్నాయో లేవోనని.

బస్సు లేటయినందుకు విసుగు తనకు లేడీతోడు దొరికినందుకు ఆనందం కలిగాయి మనస్సులో. రాత్రంటేనే భయం అంటుందేమిటీ, అని నవ్వుకోవాలనుకొన్నాడు. కాని పైకే నవ్వేసాడు. ఆ సౌండుకు ప్రక్కనున్న లావణ్య ఆచివరకూర్చున్న ముసలివాళ్ళు ఉరిమి చూసారు.

'కాఫీ తాగుదామా' అన్నాడు, ఏకవచనంతో.

'పదండీ' అంది లావణ్య.

ఇద్దరూ వెళ్ళారు. ఒకరి ఎదురుగా ఒకరు కూర్చున్నారు. కాని నరేంద్రమాత్రం ఎక్కడికో వెళ్ళిపోయాడు. లావణ్య తన ప్రక్కనే కూర్చున్నట్లు. ఫ్యానుగాలికి ముంగురులు అందమైన మోమును కప్పుతుంటే తన మునివ్రేళ్ళతో సరిచేసినట్లు. ఆవిడ నవ్విన నవ్వు పౌర్ణమినాటి చంద్రుడులాగ ఉంది. కాఫీ సిప్పు చేసాడు, నోరు కాలింది. దాంతో ఈ లోకంలోకి వచ్చాడు.

'ఛీఛీ అంతదూరంలో కూర్చోకపోతే ప్రక్కనే కూర్చోవచ్చు కదా!' అనుకొన్నాడు.

బిల్లు ఇచ్చి బయటకు వచ్చారు. మళ్ళీ వాచి వంక చూసాడు. 6.00 గంటలయ్యింది. కాని బస్సు రాలేదు. ఈ లోపుగా అడ్రస్సు అడిగితే పోలా అనుకొన్నాడు.

'మీరు ఏలూరులో ఎక్కడ వుంటారు?' అన్నాడు.

'ఏలూరులో పెద్దబజారు' అని అడ్రస్సు చెప్పింది తన తండ్రి బిజినెస్ మేన్ అని చెప్పింది. రెండు కార్లు, రెండు బిల్డింగులు ఉన్నాయి అంది. నరేంద్ర ఫీలింగ్ గమనిస్తూ.

భద్రాచలం నుండి ఏలూరు బస్సు వచ్చింది. ఎక్కి కూర్చున్నారు. నరేంద్ర కిటికి ప్రక్కనే కూర్చున్నాడు. దాని ప్రక్కనే ఉన్నా మూడో సీట్లో కిటికీ ప్రక్కనే కూర్చున్నది లావణ్య. అడ్రస్సు మర్చిపోతానేమోనని ఒక కాగితంపై వ్రాసుకొన్నాడు. తన అడ్రస్సు వ్రాసియిచ్చాడు. ఈసారి వచ్చినప్పుడు తప్పకుండా రమ్మని చెప్పి. లావణ్యకు మాత్రం అతనొక రోడ్డురోమియో లాగ కన్పించాడు.

బస్సు ఏలూరు చేరేసరికి 10.00 గంటలయ్యింది. కళ్ళు తెరిచి చూసాడు. లావణ్య అప్పటికే దిగిపోయింది. ఎక్కడ దిగిందోనని కంగారు పడ్డాడు. తర్వాత యింటికి వెళ్ళాడు. పెళ్ళి చూపుల విషయం చెప్పిన అమ్మ నాన్నలపై విరుచుకు పడ్డాడు. తానో అమ్మాయిని ప్రేమిస్తున్నానని చెప్పాడు.

'ప్రేమ, దోమని పిచ్చి పిచ్చి వేషాలు వేస్తే కాళ్ళు విరగ్గొడతానన్నారు.' తండ్రి తను చెప్పిన అమ్మాయిని చేసుకు తీరాలన్నాడు. తెల్లారాక పెళ్ళి చూపులకి వెళ్ళాలి అన్నాడు.

పెళ్ళిచూపులు జరిగాయి. అమ్మాయిని వారంలోపుగనే కోడలుగ చూసి మురిసి పోయారు నరేంద్ర తల్లితండ్రులు. అన్ని కార్యక్రమాలు పూర్తయ్యాయి. నరేంద్రకు ప్రేమలేఖ లావణ్యకు వ్రాసాడు. అందులో తాను ప్రేమిస్తున్నట్లు కాని ఆవిషయం తండ్రికి చెప్పిన లాభంలేకపోయిందని సినిమాల్లో వ్రాసిన విధంగా వ్రాసాడు.

ఆఫీసులో ఫ్రెండ్స్‌కు పెద్ద రిసెప్షన్ ఇచ్చాడు. తాను వచ్చిన 15 రోజులకు కోర్టు సామానులతో కోర్టుగుమాస్తా వచ్చాడు. డైరక్టుగా ఆఫీసరు దగ్గరకు వెళ్ళాడు.

'సార్ మిమ్మల్ని సార్ పిలుస్తున్నారు' అన్నాడు.

గబగబ లేచి రూంలోకి వెళ్ళాడు. 'రానాయనా రా. వీరు నీకోసం వచ్చారు. ఈయనే మీరడిగిన నరేంద్ర.' అన్నాడు

'అహ! అలాగా నేను ఏలూరు కోర్టునుండి మీకు సమన్ తీసుకొచ్చాను. తీసుకొని సంతకం చేయండి.' అన్నాడు.

'నేనేం తప్పు చేశాను.' అన్నాడు ప్రేమలేఖ వ్రాసిన సంగతి మరిచి పోయి. సమన్ తీసుకొని చూసాడు. మర్నాడు 10:00గంటలకి హాజరు అవ్వమని ఉంది.

ఆరోజు సాయంత్రం బయలుదేరాడు. మర్నాడు కోర్టుకు వెళ్ళాడు. జడ్జిగారు 'చూడండి నరేంద్రగారూ మీరు ఒక అమ్మాయితో కాదు ఒక లేడి సబిన్స్పెక్టరుతో అసభ్యంగా ప్రవర్తించి ప్రేమలేఖ వ్రాసినందుకుగాను మీకు సాయంత్రం కోర్టు అయ్యేవరకు కోర్టులో నిలబడటమే శిక్ష' అన్నాడు.

అప్పటికి తాను ఎంత పని చేసింది గుర్తుకు వచ్చింది.

కోర్టు అయింది. బయటకు వచ్చిన నరేంద్రకు మెట్ల దగ్గిర మారుతి కారు ఉంది, ఎవరికోసమో ఎదురుచూస్తున్నది. మెట్లుదిగి తిన్నగా కారు దగ్గిరకు వెళ్దామనుకుంటుండగ జడ్జిగారు వెళ్ళడం ఆవిడ డోరు తీసి ఎక్కి వెళ్ళడం జరిగింది. ఆ తర్వాత ఎవరో చెప్పారు జడ్జిగారమ్మాయి ఎస్.ఐ.గ చేస్తున్నదని అమ్మాయిలను ఏడ్పించే అబ్బాయిల పనిపట్టడమే కార్యక్రమంగ పెట్టుకొన్నదని చెప్పారు. అప్పటికిగాని నాకు బుద్ధిరాలేదు అని ఫ్రెండ్సుకు జరిగింది చెప్పాడు.

## NAVAJEEVAN BLIND RELIEF CENTER (REGD)

**Saptagiri Ashram, P.O. Tiruchanur**
**Tirupati - 517 503, AP (Ph. 25992)**

**Founded in 1979, the Center rehabilitated 1700 blind people, arranged 219 Cataract operations and 19 Cornea transplantations, and distributed 1800 eye glasses so far. Today the Center's activities expanded to meals to blind children, orphans, and elderly, primary school for blind, a hostel for the blind and orphans, and a home for the aged. The future plans include a rural Medi Care Center with specialized eye care, senior citizen home "Vana Prastha", and mobile health care units -- Vision on Wheel (a Rs. 5 lakhs project) for the rural poor and Vision on River Boat (a Rs. 4 lakhs project) for Adivasi people.**

**Your contributions will do wondors to these needy people. Rs. 700 will provide one day "Annadan" on your selected day, and Rs. 7000 endowment will provide this service on that day every year. Rooms in the medical center will be named after the donor's name for large contributions. Please contact the Navajeevan Center for details.**
***OM NAMO SRI VENKATESAYA.***

***- K.S. Acharya, Founder/President***

## HEART AND HAND FOR THE HANDICAPPED

P.O.BOX 520230, FLUSHING, NY 11352

***25 Years of Dedicated Service to Less-Able Children***

## Vegesna Padmavathi School for Physically Handicapped

6/91 Saroor Nagar, Hyderabad, 500 035 Tel. 875884

As a **donor-designated project** of HHH, Vegesna Padmavathi School was started with 8 disabled children in July 1989. Since then, the school has grown remarkably and transformed into a comprehensive rehabilitation institute under the dedicated and dynamic leadership of Sri Siromani Vamsee Ramaraju.

Currently, 147 children receive academic education in English medium (I-VIII grades), physiotherapy, psychologic counseling and vocational training (tailoring, embroidery, dyeing, shoe-making). The children participate in various co-curricular activities - music, drama, games and sports and express their many talents in Theater Workshops. In 1993, three child-artists ~ Lakshmi Priya, Subbarayudu and Ranjit Kumar, proved their abilities by giving 29 excellent performances all over in U.S.A.

Under '**Project Polio Surgery**' of HHH, 40 children of the school had corrective surgery in 1993-'95. This year, 25 children are scheduled for surgery. A Prosthetic and Orthotic unit was set up for caliper making and repair.

The school needs your support for:
Computer training program ($5000)
Transportation - minibus ($14,000)

Words can not describe the impact of the generous contribution of the supporters and the dedicated services of the staff on lives of the children. One has to see it to believe it! Please visit the school during your next trip.

For further information and donor-designated projects, please call:
**Dama Venkaiah** (718)762-7173

# నా రాముడు

– రాధికా శాస్త్రి, Princeton Junction, NJ

కవి సమ్రాట్ శ్రీవిశ్వనాథ సత్యనారాయణగారు శ్రీమద్రామాయణ కల్పవృక్ష మహాకావ్యమును రచించి ఆంధ్రవాణికొక యపూర్వాలంకారమును సమర్పించిరి, కవి సమ్రాట్టులు వాల్మీకి కథావిధానమునే యనుసరించుచు తమకు తోచిన కొన్ని కల్పనలను కావించి ఆ కావ్యముననల్ప శిల్ప సంభృతముగా సంతరించిరి. ఆదికవి శ్రీమద్రామాయణమున నిక్షేపించిన కవితా కథా శిల్ప రహస్యము మసంఖ్యాకములు. శ్రీవిశ్వనాథగారు వానినవగాహనము చేసుకొని ఆ మహాకావ్యమునకు వ్యాఖ్యాన ప్రాయముగా తమ కావ్యమును రూపొందించిరి. వారి శైలి మిక్కిలి ప్రౌఢమైనది. అందుచే శ్రీమద్రామాయణ కల్పవృక్షమునందలి శిల్ప సౌందర్యమును, కవితా రహస్యములను అవగాహన చేసికొనుట సామాన్యులకు క్లేశకరముగానే యుండును.

శ్రీసత్యనారాయణగారి మిత్రుల కోరికపై వారు శ్రీమద్రామాయణమును తామెట్లు వ్రాసినదియు వివరించుచు ఆకావ్యమందలి ముఖ్య విశేషములను విరించుచు 'నా రాము'డను పేర ఈ చిన్న కావ్యము నావిష్కరించిరి. ఈ గ్రంథమును కవిగారు పది భాగములుగ విభజించి వాటికి పది శీర్షికలు పెట్టిరి. ఆనందమయుడు, ఆనందమూర్తి, అవతారమూర్తి బాలరాముడు, కోదండరాముడు, అయోధ్యారాముడు, దశరథరాముడు, జానకీరాముడు, రఘురాముడు, ఆత్మారాముడు అనునవి ఆ పది శీర్షికలు.

మొదటి మూడును రాముని పరబ్రహ్మతత్వమునకు సంబంధించినవి. పరబ్రహ్మము ఆనందమయము. ఆ ఆనందము ననుభవించుటకే యోగులు తపశ్చరణముచే పరబ్రహ్మ సాక్షాత్కారమునకై యత్నించుచుందురు. బ్రహ్మానందము స్వరూపము తైత్తరీయమున విశదీకరించబడినది. బ్రహ్మానందమయుడు. శ్రీరాముడు పరబ్రహ్మము. అందుచే ఆయనయు ఆనందమయుడే. కవి సమ్రాట్టులకు తీవ్రధ్యానస్థితిలోనున్నప్పుడు భుజమున కోదండము, పార్శ్వమున సీత, పాదసన్నిధిని ఆంజనేయుడు గల శ్రీరామచంద్రుడు కనిపించెడివాడు. వారు శ్రీమద్రామాయణమును రచించి విశ్వేశ్వరుని కంకితము చేసిరి.

శ్రీరాముని దివ్యసౌందర్యమును కాంచిన వారతినికి వశంవదులై పోదురు. ఈ రహస్యము రావణుడెరుగును. అతడు రాముని యుద్ధమునందు మాత్రమే చూచెను. అప్పుడాతని హృదయము కోప తాప ద్వేషాది భావములతో నిండి యుండుటచే, ఆ భావములు భగవంతుని తెలిసికొననీయవు. అవి భగవంతుని వ్యక్తిని మరుగుపరచు తెరలు. రావణుని వంటివారికి భక్త్యైకాగ్రతా పరిపూర్ణులైన నిరహంకార భక్తుల అనుభవములు కలుగవు. కవి సమ్రాట్టులు స్వామి విషయమున నిరహంకారులు.

సృష్టి, స్థితి, లయములు బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల కార్యములు. స్థితి రక్షణ పరాయణుడై విష్ణువు రావణుని వధించుటకు రాముడుగా నవతరించెను. అనగా తైజస మూర్తియైన విష్ణువు పాంచభౌతిక మూర్తియైన రాముడుగా జన్మించినాడు. మూర్తులు భిన్నమైనను యిరువురి శక్తి వివేకములొక్కటే. భగవంతుని అవతారమునకు మానవుల జన్మలకు బేధమున్నది. మానవులు కర్మాధీనులై దేహము తాల్తురు. భగవంతుడు లోకరక్షణార్థమై స్వతంత్రముగ నవతరించును. రాముని అవతారమూర్తిత్వమట్టిది.

పైని ఈ కృతియందలి మొదటి మూడు శీర్షికల గూర్చి చెప్పబడినది. మిగిలిన యేడు శీర్షికలు రామునికి లోకమునగల వివిధ నామములకు సంబంధించినవి. ఈ యేడు శీర్షికలలో కవి సమ్రాట్టులాయాపేరుల యౌచిత్యమును వివరించుచు రాముడొనరించిన మహాకావ్యములను, వాల్మీకి కథలో ప్రదర్శించిన మహా శిల్పమును ప్రకటించి యున్నారు.

బాలరాముడు విశ్వామిత్రునితో యాగ సంరక్షణకై వెళ్ళి, ఆగ్నేయాస్త్రముచే సుబాహుని భస్మీకృతుని చేసెను. దగ్గఱనే యున్న మారీచుడు కూడ ఆ అగ్ని వేడికి దగ్ధుడై పోవలయును గాని అతడట్లుకాలేదు. రాముడాతని వాయవ్యాస్త్రముచే కొన్ని వందల యోజనముల దూరమున విసరివైచెను. ముందు కథలో మారీచుడు నిర్వహింప వలసిన కార్యమెంతో యున్నది. రామాయణ కథయందు బంగారు లేడికి గల ప్రాధాన్య మపరిమితము. అది లేనిచో కథయే లేదు. అందుచే మారీచుని కవి వాయవ్యాస్త్రముచే దూరమునకు విసరివైచెను. ఇది యతడు తెలిసి చేసిన శిల్పము. అతడు భవిష్యత్కథకిచ్చుట బీజ నిక్షేపము కావించినాడు. సీత మహాశక్తి. రావణ సంహారము చేయించుట ఆమె పని. ఆ శక్తికి లొంగి రాముడా పని చేసినట్లు కనిపించును. ఆ శక్తి ఆదేశింపక పోయినచో విష్ణువు విష్ణువు కాడు. 'శివశ్శక్త్యాయుక్తః యది భవతి శక్తః ప్రభవితుమ్'. శివుడే కాదు. విష్ణువు కూడ అంతే.

రామునికి కాలు తాకుటచే శిల అహల్యయైనది. అహల్య శ్రీరాముని స్తుతించినది. అతడు శ్రీరాముడని యామెకెట్లు తెలిసినది? ఆమె పొరపాటు పడి కొంత తప్పు చేసినను తపఃశ్శక్తి యంతయు కొల్పో లేదు. ఆమె మహా పతివ్రత, యోగిని. భర్తృశాపానుభూతితో నామె పాపము పటాపంచలైనది. ఆమె శ్రీరాముని వెంటనే గుర్తింప జాలినది. శ్రీరాముడాత్మేజుడు. అతని పాదములు చూడగనే ఆమె గుర్తు పట్టినది. ఆమె భక్తి ప్రపత్తువట్టివి.

శివధనస్సును పలువురు వంచలేక అవమానితులై వెడలిపోయిరి. గురునానతిచే రాముడు దానిని తాకగానే యది విరిగెను. అతడు పరమేశ్వరుడని దానికి తెలియును.

లోకమును ధానుష్కులనేకులున్నారు. కాని నామమునకు ముందు కోదండ శబ్దమును చేర్చి వాడు నాచార మొక్క రాముని విషయముననే కానవచ్చుచున్నది. అతని కోదండ విద్యా కౌశలము విలక్షణమైనది. అతడు బాణ ప్రయోగాబ్ధి. బాణమెట్లు వేయునో తెలియదు. అతని బాణము పరశురాముని తపోలోకములు చీల్చెను. విల్లెక్కు పెట్టి సముద్రము నేయబోగా నది భయపడి దారినిచ్చెను. విచిత్ర చంక్రమణము లోనర్చు వాలి హృదయమున గ్రుచ్చు కొనునట్లుగా రాముడు బాణమును ప్రయోగించెను. సప్తతాళ భంజన మాశ్చర్యకరమైనది. అది రాముని ధనుర్విద్యా కౌశలమున కుదాహరణముగా చెప్పుదురు. రాముని బాణమెట్లు పోవునో యెవ్వనికిని తెలియదు. అది ఆయన ఇచ్ఛ ననుసరించి పోవును. ఆయన బాణములు పోవు పద్ధతిలోని విలక్షణత్వమే ఆయనకు కోదండరాముడను ప్రతిష్ఠ తెచ్చినది. అతని ధనస్సు నిమిత్త మాత్రము. అతడు కాకాసురునిపై గడ్డిపోచ అభిమంత్రించి విసరగా అది బ్రహ్మాస్త్రమయ్యెను. అతనికి వింటితో పని లేదు. కోదండ శబ్దమునకు దేని చేత క్రీడింప బడుచున్నదో అది యనివ్యుత్పత్తి.

ఋషులు విష్ణువు దశరథుని కుమారుడుగా పుట్టి రాజ్యము చేయునని చాల ఏండ్లుగా చెప్పుచుంటిరి. దానికే రామరాజ్యమని పేరు. అయోధ్యా ప్రజలాతని యవతారమునకై యెదురు చూచు చుండిరి. వారి మనస్సెప్పుడును యా స్వామి యందే నిలిచి యుండెడిది. రేపు పట్టాభిషేకమనగా ప్రజలకు రాత్రి నిద్దురు లేదు. మరునాడు పట్టభంగవార్త వచ్చినది. వారికి ప్రాణములు పోయినట్లైనది. రాముడడవి కరుగుచుండ నయోధ్యయందలి ప్రజలు అతని రథము వెంటనరిగిరి. వారు వట్టి ప్రజలు కారు. మహా భక్తులు. రాముడు వారిని బహు విధముల నోదార్చి, వారి కాత్మ యొక్క నిత్యత్వమును, శాంతిక్షమలను బోధించెను. తన్ను దహరాకాశమున నిల్పుడని అతడు వారికుపదేశించెను. అయోధ్యయందలి సర్వ ప్రజల హృదయములందు నా రాముడుండెను. అయోధ్యారాముడనగా నర్థమిది.

పితృనామ పూర్వకముగా కుమారులను పిలుచు సంప్రదాయము సూర్యవంశరాజులలో లేదు. ఒక్క ధశరథరాముని యందే కనిపించుచున్నది. అతడు పదిపనులు పెట్టుకొని యవతరించెను. ఎచ్చట పుట్టిన తన పనువలన్నియు జరుగునో అచ్చట అవతరింప వలెను. అతడు విష్ణు భక్తుడు, అశ్వమేధ యాజి అయిన దశరథునికి జన్మించెను. దశరథుడు తన సర్వస్వము కొడుకుగా భావించెను. రావణుడెన్నో దుష్ట కార్యములు చేసెను. రాముడాతని సంహరింప వలయును. సీత పూర్వజన్మము న రావణుని చంపింతునని ప్రతిజ్ఞ చేసినది. వేదము సీతయై పుట్టి రామునిచేనతని చంపించెను. దేవుని యెడ వ్యగ్రత కలవానికి కాని మోక్షము లభింపదు. గోపికా, గుహ, విభీషణాదు లిందుకుదాహరణములు. దశరథు ని యందట్టి వ్యగ్రత కలదు. భగవంతునిమోక్షార్థునొనరించెను. రామాయణమున భగవంతుడెతఇన వట్టి ఆమావతారము. ప్రేమతో నీ యవతారమెత్తెను. ఈ యవతారమున కనేక కారణములు. అందులో రావణ సంహారముతో పాటు దశరథునకు కొడుకై పుట్టుట ప్రధానమైనది. అందుచే దశరథరాముడను నామ మన్వర్థము.

సీత వేదతత్వము. రాముడు మారీచుని దూరముగా త్రోసినదామె పని కోసమే. సీత సర్వమహః సుమ పేటికాకృతియైన పరాశక్తి. కర్తవ్యమునంతను సీత రామునిచే చేయించినది కనుకనే వాల్మీకి రామాయణమునకు 'సీతాయాశ్చరితం మహత్' అని నామాంతరమిడి యున్నాడు. సృష్టియందు కావలసిన దైవముతో కూడిన శక్తికిని, సామాన్య మానవశక్తికిని బేధమున్నది. దుష్టశక్తి ప్రకోపించినపుడు, దుర్గా దేవి కాని విష్ణువు కాని కల్పించుకొని ఆ దుష్ట శక్తుల నడంచి లోకమును సరియైన స్థితి యందుంచవలయును. రావణుడు పరమ శివభక్తుడు, శాక్తేయుడు, సర్వ వేదార్థ పరిజ్ఞాత. అందుచే నతనిని సంహరించుటకు రామునికి వేదతత్వ సాహాయ్యము కావలయును. అందుచే వేదతత్వమైన సీతయు రాముడును కలిసి యవతరించిరి. రామాయణ కథ యంతయు శక్తి మహత్యముపై నాధారపడియున్నది. మంధర, కైక, సూర్పణక, సీత మున్నగు వారందరు శక్తి చిహ్నములు. వీరు చేసిన కార్యములపై కథ యంతయు నడచినది.

రావణుడు యక్ష, రాక్షస, కిన్నరాదుల వలన తనకు మృత్యువు కలుగ రాదని బ్రహ్మవలన వరము పొందెను. నర వానరుల సంగతి యాతడెత్తలేదు. బ్రహ్మ అతని బుద్ధిని కప్పి వేసెను. అందుచే విష్ణువు రావణ సంహారమునకై నరుడుగా నవతరించెను. వేద తత్వాకృతియైన వైదేహి రామునిచే రావణుని చంపించెను. రామాయణమున నిట్టి సూక్ష్మాంశముల నెన్నిటినో వాల్మీకి నిక్షేపించి యుంచెను. రాముడు లంకకు వచ్చి రావణుని చంపి జానకీరాముడయ్యెను. జనకుడు బ్రహ్మవేత్త. అతని కూతురు జానకి. జానకీరాముడనగా బ్రహ్మజ్ఞాన సహితుడనియు నర్థము.

రామునకు రఘురాముడను పేరున్నది. ఆ వంశము రఘువంశము. దానికి రామవంశమను పేరు రాలేదు. రఘువు (రాముని ముత్తాత) కాలాతీతుడు, పరమ వైరాగ్య సంపన్నుడుత్యాగశాలుడు. వశిష్ఠుడు చెప్పిన గథ విని రాముడు తన వంశమునకు రఘువంశమను పేరేల వచ్చెనో గ్రహించెను.

తత్వ పరిశీలనము చేయు రాములు ముగ్గురుగా కనిపింతురు. రావణ సంహారము చేసిన రాముడొకడు. రెండవవాడు వేద తత్వ సంరక్షణ మొనరించిన జానకీరాముడు. మూడవ వాడు దశరథ పుత్రుడైన రఘురాముడు. కొన్ని వేలయేండ్లు పాలించిన వాడే రఘురాముడు. రాముని స్వరూపము చిత్ర విచిత్రముగా కనిపించును. ఒకప్పుడతడు దేశకాలములకు బద్ధుడు, ఒకప్పుడు వానికతీతుడు, ఒకప్పుడు వానిని నియమించు శక్తిగల మోక్షాధికారి. అతడు సీత యభిలాష ననుసరించి ఒక్క రావణునికాక తద్వంశము నంతను నిర్మూలము కావించెను. అవతారమైన రాముడు, మానవుడైన రాముడు సులభముగా తేలిపోవలసిన పని కింత రగడ పెంచినదని సీతచే నగ్ని ప్రవేశము చేయించిరి. సీత నగ్ని యేమియు చేయలేదని వేదమూర్తియు, విష్ణుమూర్తియునైన రామునికి తెలియును. మానవుడైన రఘురామునికి తెలియదు. మహాశక్తి స్వరూపిణియైన సీత రాముని కాతడు చేసిన పనుల ననుసరించి యతనికి ఫలముల నొసంగినది. తాను భూమి లోనికి చొచ్చి అతని నెట్లు శిక్షింప వలెనో అట్లు శిక్షించినది. సీత భూప్రవేశము చేసిన పిమ్మట మిగిలిన రాముడు వట్టి రఘురాముడు. లవ,కుశుల తండ్రియైన రాముడు.

ఆత్మారాముడను భాగములో కవి సామ్రాట్టుల స్వీయ చరిత్ర ఉన్నది. చిన్నప్పటినుండియు వారికి రాముడు దేవుడు. వారి తండ్రిగారు తరుచుగా భారత భాగవత పురాణములనే చెప్పించుచుండిరి. తత్ఫలముగా వారి హృదయమున కృష్ణుడు కూర్చుండ వలయును. వారి ఊరిలోనున్న యింకొక దేవుడు వేణుగోపాలస్వామి. ఆ స్వామి యున్న కవిగారికి ప్రాణము. వీరందరిని త్రోసి రాజని శ్రీరాముడు వారి హృదయ పీఠము నధిష్ఠించెను. ఆ రాముడు వారిచే కల్పవృక్షము వ్రాయించుకొనెను. వేయి పడగల వంటి గ్రంథము నొక నెలలో పూర్తి చేయగా, కల్ప వృక్షము వ్రాయుటకు ముప్పది ఏండ్లు పట్టినది. రాముడు వచ్చి హృదయమున కూర్చునపుడే కల్పవృక్ష రచన సాగెడిది.

కవిసమ్రాట్టులు తమ గ్రంథములో శివకేశవులను గూర్చి యెంత వ్రాసిరో, శక్తిని గూర్చి కూడ నంత వ్రాసిరి. ఆత్మారాముడన నెవ్వరో భగవత్తత్వ మెట్టిదో, ఆనందముననేమో, ఈ భాగమున వారనుభవ పూర్వకముగా విశదీకరించి యుండిరి.

రస సిద్ధుడైన మహాకవి శ్రీవిశ్వనాథ సత్యనారాయణగారు వారాంధ్ర వాఙ్మయమున నొక యుగమును సృజించిరనుట అతిశయోక్తి కానేరదు.

* * *

డా. దివాకర్ల వేంకటావధానిగారు తమ గురువర్యులు శ్రీసత్యనారాయణగారి 'నారాము'డను కావ్యమునకు గుర్వారాధన బుద్ధితో దానిని ముద్రించునపుడు సరిచూచి (వ్రాతప్రతి) పీఠిక వ్రాసిరి. పైన చెప్ప బడిన దంతయూ డా. దివాకర్లగారి పీఠికనుండి సంక్షిప్తంగా సేకరించబడినదే. ఆ పీఠిక కావ్యం కన్నా మిన్నగా ఉండి సులభ శైలిలో సామాన్యుల కవగాహనము చేసికొనుటకు అవకాశము చిక్కినది. శ్రీ కవి సమ్రాట్టుల 'నా రాము'డను కావ్య రచన ఉద్దేశ్యమదే అయినను, శ్రీ దివాకర్లగారి పీఠిక ద్వారా తత్ఫలం చేకూరింది. కవి సమ్రాట్టుల గ్రంథానికి పీఠిక వ్రాయగల సమర్థులు డా. దివాకర్ల.

## నరసింహా!

*నరసింహా! నరసింహా!*
*వరాహగిరి సింహా!*
*అరహరియై అరనరుడై వెలసిన*
*అభయంకర సింహా!* *నరసింహా!*

*చిరుప్రహ్లాదుని కరుణించి*
*సురల మునుల పరిపాలించి*
*వరగర్వముతో చెరలాడే*
*అసురుని దునిమిన రణసింహా!* *నరసింహా!*

*ఉగ్రరూపమా? స్వామి!*
*ఆగ్రహమా! ఇది ఏమీ?*
*చందనచర్చల సేవలతో*
*శాంతించవయా ఘనసింహా!* *నరసింహా!*

*హిరణ్యకశిపుని మరోరూపమే*
*మాలో పెరిగే అరిషడ్వర్గము*
*ఏవయ్యా నీ కోరలు? ఏవీ! నీ గోరులు*
*అరివీరభయంకర సింహా!* *నరసింహా!*

– దూసి ధర్మారావు
*Srikakulam, AP*

# పిల్లలు

శ్రీనివాస ఫణికుమార్ . డొక్కా

అదేమిటో, ఈమధ్యన పిల్లల్ని వొకసారి చూడాలనే కోరిక పెరిగి పోతోంది. ఆఫీసులో పనిలేకుండా తీరికగా వున్న ప్రతిసారీ ఎందుకో మనసు పిల్లలవైపు పోతోంది. బస్టాపులో బస్సుకోసం నిలబడ్డపుడు కూడా యిదే పరిస్థితి.

పెద్దాడు వెళ్ళి నాలుగేళ్ళయింది. రెండోవాడు వెళ్ళి రెండేళ్ళయింది.
ఏంచేస్తున్నారో? ఎలావున్నారో??
వారం వారం ఫోనులు చేస్తారు. వాళ్ళమాటలు వినగానే, ఎంతో దగ్గరగా యిక్కడే ఎక్కడో వున్నారనిపిస్తుంది. కానీ కంటికి కనపడరు.
మీకేమిటండీ, మహారాజులాగ ఇద్దరు పిల్లల్ని అమెరికా పంపించేశారు, దర్జాగా కాలుమీద కాలేసుకు కూర్చోక--, అటూంటారు అందరూ. కానీ వాళ్ళకేం తెలుసు నాబాధ. పిల్లలు వెళ్ళిపోయాక నా బలమంతా ఎవరో లాగేసుకున్నట్లు అనిపిస్తోంది.

నేను చాలా తప్పు చేశాననిపిస్తోంది. నిజమా? కాదనే అనిపించింది నాకు (అప్పుడు). అగ్రికులంలో పుట్టిన మధ్యతరగతి వాడికి యీ దేశంలో అడుక్కునేందుకు కూడా అవకాశం దొరకటంలేదు. స్వప్రతిభతో వుద్యోగాలు రావడంమాట అటుంచి కనీసం చదువు కొనేందుకైనా వీలులేకుండాపోతోంది.
-ఎం.సి.ఎ లో నాకు స్టేటు లో 10వ ర్యాంకు వచ్చినా యూనివర్సిటీ కేంపస్ లో సీటు యివ్వరట నాన్నా -- అని చిన్నా డు అంటూంటే ఎంత బాధ పడ్డాననీ.... అప్పుడు అనిపించింది, వీళ్ళని ఎలాగైనా వేరే దేశానికి పంపి చదివించాలని. వాళ్ళ అదృష్టం బాగుండి స్కాలర్‌షిప్పులతోటి అమెరికాలో చదువుకొనే అవకాశాలు వచ్చాయి, వాళ్ళు వెళ్ళి పోయారు. కనీసం వాళ్ళ భవిష్యత్తైనా బాగుంటుందని పంపించేశాను. అది ముమ్మాటికీ తప్పుకాదు. కానీ మరి ఇదేమిటి? రోజురోజుకీ ఇంత దిగాలు పడిపోతున్నాను. సరే, యింట్లోవుంటే, నేనూ, అదీ, బాధ పడడం తప్ప వేరే ఏదీ వుండదని, కాసేపు అలా తిరిగి వద్దామని అవధాని మేష్టారింటికి బయలుదేరా.

అవధానిగారిల్లు, మా పక్కవీధిలో వుంది. నేను వెళ్ళేసరికి మాష్టారు గుమ్మందగ్గర కూర్చుని పురుకోస, మామిడాకులతో కుస్తీ పడుతున్నారు. నన్ను చూడగానే....
---రావోయి మూర్తీ, ఏమిటి ఎనిమిది గంటలకే దర్శనం. ఏదైనా విశేషమా?---అన్నారు.
---ఏముంటుందిమేష్టారూ, ఏదో సెలవు కదా, ఏమీతోచక, ఏం చేస్తున్నారో చుద్దామని వచ్చా. ఏదో తోరణం కడుతున్నట్లున్నారు. పండగా? - అనడిగా.
---పండగేమరి. యివాళ మా సుధాకర్ పుట్టినరోజు. వారంక్రితమే గ్రీటింగ్సు పంపించాం. ఈపాటికి అందేవుంటాయి మావాడికి యింతలో వంటింట్లోంచి పార్వతమ్మగారు హడావిడిగా వచ్చారు.
---ఏంబాబూ, పిల్లలు కులాసా? అంటూ కాఫీ అందించారు.
కాఫీ తాగుతూ, అంతా గమనిస్తున్నాను. వీళ్ళబ్బాయి సుధాకర్ కూడా అమెరికా లోనే వుంటున్నాడు. అతని పుట్టినరోజుకి యిక్కడ వీళ్ళింత హడావిడి చేస్తూంటే ఆశ్చర్యం వేసింది. కొంచెం కుతూహలం కలిగింది.
---మేష్టారూ, మీరేమీ అనుకోకపోతే..నేను యివాళ మీతో గడుపుదామని వచ్చాను - అన్నాను.
---దాందేముందోయ్, కాసేపట్లో బిర్లామందిరానికెళ్ళి మావాడిపేర అర్చన చేయించాలి. యింటికెళ్ళి అమ్మాయిని కూడా తీసుకురా. అందరం కలిసే వెడదాం - అన్నారు మేష్టారు.
అంతా తిరిగి యింటికి చేరేసరికి నాలుగైంది. --నీతో మాట్లాడాలి, సరిగ్గా అయిదుగంటలకల్లా రమ్మని చెప్పి వెళ్ళిపోయారు మేష్టారు. ఎందుకో నాకర్థం కాలేదు. సరిగ్గా అయిదుగంటలకి వెళ్ళాను. ఎంతో ఉత్సాహంగా కనిపించారు మేష్టారు.
---రావోయ్, మేడమీదికెడదాం - అంటూ పైకి దారితీశారు.

---మాదు మూర్తీ, నువ్వు దేనిగురించి ఆలోచిస్తున్నావో నాకు తెలుసు. పిల్లలగురించేగా నీ ఆలోచన. వాళ్ళని తలచుకొని మీరు, మిమ్మల్ని తలచుకొని వాళ్ళూ బాధపడడం కాదయ్యా యీ సమస్యకి పరిష్కారం. అయినా వాళ్ళెక్కడికి వెళ్ళారనీ, వొక్కసారి కళ్ళు మూసుకో. కళ్ళయెదుటే కనిపిస్తారు. మనుషులు వొకచోట వుండడం కాదయ్యా ముఖ్యం. వాళ్ళకి మనం, మనకి వాళ్ళూ వున్నామనే తలపుని సజీవంగా వుంచినంతకాలం వాళ్ళెక్కడికి వెళ్ళలేదనే అర్థం. మామటుకు మాకు, మాసుధాకర్ యెక్కడికీ వెళ్ళలేదు. అందుకే, వాడు యిక్కడ వున్నప్పుడు వాడి పుట్టినరోజు ఎలా జరిపేవాళ్ళమో యిప్పుడుకూడా అలాగేచేశాం. ఇంకోవిషయం. నిన్ను అయిదు గంటలకు యెందుకు రమ్మన్నానో తెలుసా? ఇందాకా మావాడికి పెద్ద వుత్తరం రాశాను. రాసినంతసేపూ వాడితో మాట్లాడుతున్నట్లు, వాడిని కలిసినట్లూ అనిపించింది. అందుకే నాకు యిప్పుడు ఎంతో హాయిగా, సంతోషంగా వుంది. ఇప్పుడు నీ సమస్యకి సమాధానం దొరికిందనుకుంటాను - అన్నారు నవ్వుతూ.

---నిజమే మేష్టారూ, నేనూ ప్రయత్నించాలి - అంటూ శెలవు తీసుకొని యింటికి చేరా.

---మీకు నిన్న లెటర్ వచ్చిందంకుల్ - అంటూ యింటివాళ్ళబ్బాయి వో కవరు అందించాడు.

దస్తూరీ చూసి పోల్చుకున్నా, అది నాన్న రాసిన వుత్తరమని. తీసి చదవసాగా.

---సూరినీ, కోడల్నీ ఆశీర్వదించి వ్రాయునది. ఇక్కడ అంతా క్షేమం. అక్కడ నువ్వూ, కోడలూ క్షేమమని తలుస్తాను. పిల్లలు యెలావున్నారు? వుత్తరాలూ గట్రా రాస్తున్నారా? ఇక్కడికి యెప్పుడు వస్తారుట? ముఖ్యవిషయం. వచ్చే పాడ్యమీ బుధవారం నీ పుట్టినరోజు. ఏదో మాకు తోచింది పంపుతున్నాం. ఛాదస్తమని కొట్టిపారేయక, నువ్వూ కోడలూ బట్టలు కొనుక్కోండి. ఇంకో విషయం. వీలుచూసుకుని ఓసారి యిక్కడికి రండి. అది చూడాలని గోలపెడుతోంది. మిగిలిన విషయాలు మామూలే.

వుంటాను.

ఇట్లు,

మీ నాన్న రామభద్రయ్య---

మేష్టారి మాటల్లోనిజం నాకిప్పుడు బోధపడింది.......

వెంటనే కాగితం తీసుకుని పిల్లలకు వుత్తరం రాయడం మొదలుపెట్టా.

*******

జనవరి నెల తెలుగుజ్యోతి లోని సమస్య 5 కు పూరణ :

సమస్య : దుఃఖము లోన మున్గి బహు తోషమునొందెను జానకీ సతీ..

పూరణ : రామభద్ర, ఫణికుమార్ డొక్కా, అట్లాంటా, జార్జియా.

ఉత్పలమాల :

లేఖితమాయె నీచరిత లోకములన్నియుఁ జాల మిచ్చవే,<br>
వైఖరి చిత్రమీ జనుల వాక్కును తీర్పుగ నాదరించెనే,<br>
పుంఖితమాయె నన్నుు రఘురాముని కీర్తి మయూఖరేఖలన్,<br>
దుఃఖము లోన మున్గి బహు తోషమునొందెను జానకీ సతీ..

లేఖితమాయె = లిఖించబడినది,

పుంఖితమాయె = వ్యాప్తినొందెను,

కీర్తి మయూఖ రేఖలు = యశశ్చంద్రికలు

శ్రీరాముని చే వనవాసమునకు పంపబడిన సీతావేదనను వర్ణించే ప్రయత్నం. సీత, లక్ష్మణునితో చెబుతున్నట్లుగా చిత్రీకరించడం జరిగింది.

## ఉగాది

చిగురాటాకులు తెగమెక్కి<br>
మత్తుగ ముద్దుముద్దుగ<br>
గానముచేసే కోకిలలు<br>
చేదుమందుకు అలవాటుపడి<br>
ఉగాది పచ్చడి చేదుకల్గదాయె<br>
మంగళ కరవాగి, మామిడి<br>
తోరణాలు ముంగిట కట్టి<br>
నూతన వస్త్రాలను కట్టి<br>
నీఆహ్వానం నకు ఎదురుచూస్తున్నాయి<br>
త్వరగా కదలిరావమ్మా ఉగాది లక్ష్మి

- దూపాటి శేషుకుమారాచార్యులు

Sarapaka, ,A.P.

# When you journey home, discover the India you've never seen.

India beckons you home with the promise of reunions and remembered places. It is a chance to visit the scenes of stories passed down through the generations. And trace the steps of your forefathers through the ancient monuments and temples of your heritage.

India takes you on an adventure through history and tradition, culture and custom. A journey that reaches from the heights of the Himalayas to the beaches of Goa. From modern Bombay to the sands of Rajasthan. A journey from past to present that enriches your future.




**india**

**Experience the adventure**

☐ **Yes! Please send me information on the India I've never seen before.**

Name ____________________

Address ____________________

City ____________ State ______ Zip ______

Mail to: Government of India Tourist Office
30 Rockefeller Plaza, 15 North Mezzanine
Dept. MH, New York, NY 10112

Or call: New York 212-586-4901
Los Angeles 213-380-8855

# ఆవాహన....సీరియల్.

...ముదిగొండ శివప్రసాద్

(గత సంచిక తరువాయి)

## 7

శ్రావణ పూర్ణిమ వచ్చిరంది.

మాధవరావు గొడుగు వేసుకొని వేయిస్తంభాల గుడికి వచ్చాడు సాయంత్రం.

ఆకాశం నిండా మేఘాలు.

సన్నగా జల్లుకూడా పడుతున్నది.

మాధవరావు ఈ నెలరోజుల్లో బాగా చిక్కిపోయాడు. టైఫాయిడ్ రోగి లేచి నడుస్తున్నట్లుగా బలహీనంగా నడుస్తూ గుడి లోపలికి వెళ్ళాడు.

శిథిలమంటపం దగ్గరికి వెళ్ళాడు.

వాన జల్లుకు బండలు తడిసి వున్నాయి.

సన్నటి పాముల్లాగా వాననీళ్ళు విరిగిన రాళ్ళమధ్యకు జారుతున్నాయి.

మాధవరావు గడియారం చూచుకొని, ఓ రాతిమీద కూర్చున్నాడు.

అక్కడ కొంచెం పొడిగా వుంది.

గొడుగు ముడిచాడు.

చల్లటి గాలులు రివ్వున వీస్తున్నాయి.

'ఏ క్షణాన్నైనా తుఫాను రావచ్చు. కనీసం ఈమె కన్పడే పదిహేను నిమిషాలూ రాకపోతే చాలు' అని దేవుడికి దణ్ణం పెట్టుకున్నాడు.

బహుశా చంద్రోదయమయ్యే వుంటుంది.

కాని నీలంరంగు నీళ్ళు కడుపునిండా తాగి, ఎత్తైన పొట్టలతో ప్రసవానికి సిద్ధంగావున్న నల్లని స్తన భాగం కల మేఘాలు చంద్రుణ్ణి పూర్తిగా కప్పివేశాయి.

మాధవ్ గడియారం చూస్తూ కూర్చున్నాడు.

శిథిల మంటపంలో మెరుపులు మెరిసినట్లనిపించింది.

శిల్పమూర్తి కదిలినట్లనిపించింది.

క్షణంతో కామసాని మాధవ్ ముందు సాక్షాత్కరించింది.

మాధవ్ ముఖం నల్ల కలువ అయింది.

కామసాని శ్రావణ లక్ష్మిలా వెలుగుతున్నది.

మాధవ్ చాతకంలా కూర్చున్నాడు.

"సోమూ! నీగత జీవితమే నీవు మరచిపోయావా?" అన్నది వస్తూనే.

"ఆఁ - ఆఁ!" అన్నాడు మాధవ్.

"పాలమూరులో నీవు జన్మించిన కొద్ది కాలానికే తల్లిదండ్రులు స్వర్గస్థులైనారు. మల్యాల గుండయ్య అప్పటికింకా అమ్మగారి కొలువులో చేరలేదు. గుండయ్యగారి ధర్మపత్ని కుప్పమ్మ నిన్నుచూచి ముచ్చటపడి చేరదీసి స్తన్యమిచ్చింది. 'మల్యాల కుప్పమ్మ కొడుకు మల్యాల సోమేశ్వరుడే అవుతాడు కాని, భళ్ళాళ సోమేశ్వరుడని వాడిని పిలవకండి' అని కుప్పమ్మ అందరితోనూ అనేది, ఆ చిన్న తనమంతా నీవు మరచిపోయావా సోమూ?".

"అవును. కొంచెం, కొంచెం గుర్తుంది. చిన్నప్పుడే మనిద్దరం కలిసి ఆడుకునే వాళ్ళం".

"చాల్లే నీ చమత్కారం - వెర్రికుదిరింది, తలకు రోకలిచుట్టు అన్నాడట ఒకడు వెనుకటికి ఇలాగా -

ఇదేనా జ్ఞాపకం రావడం??

చిన్నప్పుడు నన్నెక్కడ చూచావు నువ్వు?

నేను పాలమూరుకెందుకు వచ్చాను?

మా అమ్మ నాకప్పుడు అంతఃపురంలో ప్రేరణనృత్యం నేర్పుతూ వుండేది."

మాధవ్ చెవులు రిక్కించుకొని వింటున్నాడు.

ఆకాశం గర్జిస్తున్నది మధ్య మధ్య.

కామసాని మళ్ళీ మొదలుపెట్టింది.

"మల్యాల గుండయ్యగారు అమ్మగారికి దండనాయకుడైనాడు. పాలమూరు నుండి వారి కుటుంబం ఒరుగల్లు వచ్చేసింది. నీవు దేవర కొండవద్ద ముదిగొండ అగ్రహారంలో విశ్వేశ్వర మందిర నిర్మాణానికై ఉలిచేతబట్టి, మిగిలిన శిల్పులతోబాటు పాలమూరినుండి వలసవెళ్ళావు. సోమూ? జ్ఞాపకం తెచ్చుకో".

"ఆఁ-ఆఁ! కొంచెం, కొంచెం జ్ఞాపకమొస్తున్నది".

"విశ్వేశ్వర మందిర నిర్మాణం జరుగుతున్నప్పుడు నీవు చెక్కిన లతలను విశ్వంభర శివాచార్యులవారు చూచారు ఒకనాడు. నాయనగారే శివాచార్యులవారిని స్వయంగా వెళ్ళి ప్రార్థించడంతో, శివాచార్యులవారు ఓరుగల్లు నుండి వచ్చారానాడు. ఆలయమంతా పరిశీలించారు.

నీవు చెక్కిన లతలు గురువుగారి దృష్టి నాకర్షించాయి.

"ఎవరు చెక్కారు వీటిని?" అని ప్రశ్నించారు రాజగురువు.

"భళ్ళాల సోమేశ్వరుడని మావాడు చెక్కాడు" మీ శిల్పుల నాయకుడు నిన్ను రాజగురువుకు పరిచయం చేశాడు.

విశ్వంభర శివాచార్యులవారు నిన్ను తీక్షణంగా ఒకసారి పైనుండి కిందికీ, కింది నుండి పైకీ చూచారు.

"చిరంజీవీ! నీవా ఈ లతలను చెక్కింది? చాళుక్య శిల్ప కళలో కొత్త రీతిని ఎలా కనిపెట్టావు బాబూ?" అని ప్రశ్నించారు నిన్ను.

"ఏమో నాకు తెలియదు. ఇలా చెక్కితే బాగుంటుందని అనిపించింది. చెక్కాను" అన్నావు నీవు. గుర్తుందా?..."

"ఆఁ-ఆఁ"

అప్పుడు రాజగురువు ఏమన్నారు?

"సోమేశ్వరా! చిరుతకూకటినాడే ఇలాంటి శిల్ప నైపుణి ప్రదర్శించడం గురుముఖంగా నీవు నేర్చుకున్న విద్యకాదు. పూర్వజన్మ సుకృతం. శివానుగ్రహం" అని నిన్ను ఆశీర్వదించారు. నీవాయన పాదాలకు శరణుచేశావు.

అప్పుడు నీలోకి ఏదో విద్యుత్తు శివాచార్యవారి నుండి ప్రవహించి నట్లనిపించిందని నాతో చెప్పావు, గుర్తుందా?"

"అలా నీతో చెప్పానా?"

"చెప్పలేదా సోమూ - నీవు చెప్పకపోతే ఈ విషయాలన్నీ నేను చూచానా ఏమిటి?"

"ఔను. చెప్పే వుంటాను?"

"చెప్పేవుంటాను కాదు సోమూ - చెప్పావు. మనిద్దరికీ పరిచయం అయిన తర్వాత ఒకనాడు సంపెంగ వనంలో చెప్పావు".

"ఈ సంపెంగ వనం ఎక్కడ?" అని మాధవ్ అడుగుదామనుకొని, ఏమనుకుంటుందోనని ఊరుకున్నాడు మళ్ళీ.

కామసాని మళ్ళీ చెప్పడం మొదలు పెట్టింది.

"గణపతి దేవ సార్వభౌములకు బీజాక్షరసహిత పంచాక్షరిని ఉపదేశంచేసిన రాజగురువు విశ్వంభర విశ్వేశ్వర శివాచార్యులవారి స్వగ్రామం ముదిగొండ. ప్రభువులవారి కోరికమీద శివాచార్యులవారు రాజధానికి వచ్చినా, తన అగ్రహారం మీద ఆయనకు మమకారం తీరలేదు. ఆయన దయవల్లనే నేటికీ అగ్రహారంలోకి ఐదువేల ఆరాధ్య కుటుంబాలకు, నిత్యజీవనావసరానికై కావలసిన సమస్త సాహిత్యం నాయనగారే ఇస్తున్నారు".

నాయనగారంటే గణపతిదేవుడని మాధవ్ అర్థంచేసుకున్నాడు.

సాహిత్యమంటే, భోజనపదార్థాలని తెలంగాణంలో వ్యావహారిక రూపం వున్నట్లు మాధవ్ లోగడ, ఒకసారి విని వున్నాడు.

"విశ్వంభర విశ్వేశ్వర శివాచార్యులవారు నిన్నుగుర్చి ప్రభువులవారికి ఏకాంతంలో చెప్పారు. "గణపతిదేవా! భళ్ళాళ సోమేశ్వరుడు దేవశిల్పి - కుమారస్వామి అవతారం. మన కాకతీయ సామ్రాజ్యపు దేవాలయవైభవం కోసం పరమశివుడే ఈ చిన్నవాణ్ణి కైలాసం నుండి పంపించాడు. రాజధానిలో వుండదగ్గ ప్రజ్ఞాశాలి ఈ బాలుడు" అన్నారు.

నాయనగారు ఇందులూరి అన్నయ్యగారినీ, మల్యాలగుండయ్యగారిని పిలిచి ఏవో రాజకీయాలు మాట్లాడుతూవున్న సందర్భంలో దేవాలయాల ప్రసక్తి వచ్చింది.

"వివాహ సంబంధాల ద్వారా రాజకీయ బాంధవ్యాలను పెంపొందించుకోవడం ఒక వ్యూహం. అలాగే ఆలయాలద్వారా, కళలద్వారా ప్రజలలో సమైక్యతను సాధించడం ఒక అంతరంగిక వ్యూహం. వీటిని మనం అనుసరించి, కాకతీయ రాజ్యాన్ని సుస్థిరం చేయాలి" అన్నారు ఇందులూరి అన్నయ్య.

అప్పుడు ప్రభువులు స్వయంగా నీ ప్రసక్తిని వాళ్ళవద్ద తెచ్చారు.

"శివుడు మనకోసం మన సామ్రాజ్యం కోసం దేవశిల్పులను పంపిస్తున్నాడు" అని నీ గూర్చి నాయనగారు వాళ్ళతో అన్నారు.

అది విన్న మల్యాల గుండయ్య ఫక్కున నవ్వాడు.

"వాడు మా పెంపుడు కొడుకు" అని నీ బాల్యాన్ని గూర్చి ప్రభువులవారితో చెప్పాడు గుండయ్య.

"అట్లాంటిది మన రాజధానికి ఎందుకు తీసుకురాలేదు నువ్వు ఆ బాలుణ్ణి?" అని ప్రశ్నించాడు నాయనగారు.

"నేనే స్వయంగా తెస్తే ఆశ్రిత పక్షపాతమని అనరా? స్వయం ప్రభతో తనంతతానే సోమేశ్వరుడు పైకి రాగలడని నా విశ్వాసం. అది అప్పుడే నిజమయిందికూడా!" అన్నాడు మల్యాల గుండయ్య.

ఈ విధంగా నీవు రాజధానికి నాయనగారిచే పిలిపించబడ్డావు. సోమూ! ఈ విషయమంతా ఒకసారి నీ సమక్షంలోనే నాయనగారు రుద్రమదేవిగారితో చెపుతుండగా విన్ని, నీవు నాతో సంపెంగ వనంలో కలిసినప్పుడు చెప్పావు. గుర్తొస్తున్నదా?"

"ఆఁ - ఆఁ! జ్ఞాపకం వస్తున్నది దేవీ! నీవు చెపుతుంటే అన్నీ కలలోలాగా గుర్తుకొస్తున్నాయి".

"నిజంగా, జ్ఞాపకం వస్తున్నదా?" కామసాని ఆనందబాష్పాలు రాల్చింది.

మాధవ్‌ను రెండుచేతులతోనూ కౌగిలించుకుంది, కామసాని చేతులు మాధవ్‌కు తగిలీ తగలనట్లనిపించింది.

ఏదో వెలుగు తన చర్మం మీద పాకినట్లు -

ఏదో వెన్నెల గడ్డకట్టి కరచరణాద్యవయవాలతో నిలిచి తన్ను స్పృశించినట్లు-

"సోమూ! నిజంగా నీకు జ్ఞాపకశక్తి మళ్ళీ వచ్చిందా? నేనెంత అదృష్టవంతురాలిని" కామసాని మాధవ్ కళ్ళలోకి చూస్తూ, "అదే నిజమయితే "చామక్కా! స్వామివారి సేవకై ఒక గర్భనృత్యం చెయ్యి" అని రుద్రమ్మగారు మా అమ్మను అడిగింది.

మా అమ్మ స్వయం భూకళ్యాణమంటపంలో పాత్రగొండ్లి అభినయిస్తున్నది.

మా అమ్మ నృత్యానికి రాణీవారూ, రాజకుమార్తెలూ పరవశం చెందుపోతున్నారు.

నేను కొంచెంసేపు చూచి, మంటపంనుండి ఇవతలికి వచ్చాను.

నాకెందుకో ఆలయంలోని కొత్త నిర్మాణం చూడాలనిపించి ఆలయం వెనుకకు వెళ్ళాను.

వరుసగా ఒక్కొక్క మూర్తినీ చూస్తూ ముందుకు నడిచాను.

ఆశ్చర్యం!!

నీవొక పద్మాకార శిల్పంమీద తల ఆనించి ఆకాశం వంక చూస్తూ కూర్చున్నావు. గుర్తుస్తున్నాదా సోమూ?"

"ఆఁ-ఆఁ!"

"నీ చూపు మామూలు మానవుల చూపులాగా లేదు. ఏదో దివ్య వీక్షణమది. స్వర్గలోకంలోని ఇంద్రుని సుందర మందిర శిల్పాన్ని చూస్తూ, దానిని భూలోకంలో స్వయం భూమందిరంలోకి దింపాలని ప్రయత్నిస్తున్నట్లుగా వుంది ఆ చూపు. సోమూ! నేను వచ్చి నీకు కొంచెందూరంలో కూర్చున్నాను.

"ఏయ్ ఎవరు నువ్వు?" అని గట్టిగా రెండు మూడుసార్లు పిలిస్తేనే కాని నీవీ లోకంలోకి రాలేదు.

తపోభంగంచేసిన అప్సరవైపు ముని చూచినట్లు నీవు నావైపు చూచావు.

సోమూ గుర్తుందా??

ఆనాడు ముంగర, కమ్మలు, భవిరెలు అలంకరించుకొని వున్నాను. శ్రీవన్నియ చీరెకట్టి, వాయుమేఘపు రవిక తొడుక్కొన్నాను. కాంచీనూపురం కదులుతూవుండగా, నేను లేచినిలబడి ఓ నృత్యభంగిమలో నిన్ను ప్రశ్నార్థకంగా చూచాను.

నీవు నన్నప్పుడు విచిత్రంగా చూచావు.

ఓహో! ఏమి చూపు సోమూ! ఎన్ని జన్మలకూ మరచి పోలేని చూపు!

అప్పుడు మన మధ్య జరిగిన సంభాషణ గుర్తుందా?"

"గుర్తు రావడం లేదు దేవీ..."

"అయితే విను -" కామసాని ఏదోచెప్పబోయింది. చెప్పబోతూ చెప్పబోతూ తటాలున అదృశ్యమైంది. మాధవ్ నివ్వెరబోయి గడియారం చూచుకున్నాడు. పదిహేను నిమిషాలైపోయింది.

# 8

మళ్ళీ పూర్ణిమ వచ్చింది.

మాధవ్ ముందు కామసాని ప్రత్యక్షమై కథ చెప్పడం మొదలు పెట్టింది.

"సోమూ! ఆనాడు నిన్ను చూచిన తొలినాడు నేను పులకించి పోయాను".

"ఏయ్. ఎవరు నువ్వు?" అని ప్రశ్నించాను.

నీవు బదులు పలుకకుండా నా వంక చూస్తు వూరుకున్నావు.

"ఎందుకిట్లా ఏకాంతంలో కూర్చున్నావు?"

జవాబులేదు.

"మహారాణివారు పుత్రికాపరివార సమేతంగా శివార్చనకు వస్తున్నారట! నీవేదో ఇక్కడ కూర్చున్నావు".

ఈ మాటకు కంగారు పడ్డావు.

లేవబోయావు.

నేనే ఆపాను.

"ఇంకా రాలేదులే - రాబోయే ముందు చెపుతాను. ఇంతకూ నీవెవరు?"

"భళ్ళాల సోమేశ్వరుడు నాపేరు. శిల్పం నా వృత్తి".

"ఏం చేస్తున్నావిక్కడ?"

"పద్మాలు చెక్కుతున్నాను".

"ఏ శాస్త్రం ఆధారంగా?"

"మీకు శిల్ప శాస్త్రం తెలుసా?" ఎదురు ప్రశ్న వేశావు.

"కొంచెం... కొంచెం".

"భరతాన్ని అభినయాన్ని శిల్పం కింద మారుస్తున్నాను. ఈ పద్మాలకవతల దీపలక్ష్మి శిల్పం చూడండి. ఆ పక్కనే స్థానక, చారి, రేచక, అంగాహార, కరణ, ప్లవన భ్రమరాది విన్యాసాలు వరుసగా గోడ మీద ఎలా చెక్కుతున్నానో".

సోమూ! నీవు చెపుతున్నదీ నిజమే! నాట్య శాస్త్రాన్ని శిలలో నిక్షిప్తం చేస్తున్నావు. నేను నివ్వెరపోయాను. ఎందుకంటే సోమూ! మా అమ్మ చామకాంబకు కూడా తెలియని కొన్ని శాస్త్ర రహస్యాలు అప్పుడే శిల్పం కిందికి పరివర్తన చేశావు.

అందులో కొన్న భంగిమలు మాత్రం మా అమ్మ నాకు అప్పటికే నేర్పించింది. దానిని బట్టి నేనూహించాను. నీ శిల్పానికీ ముఖానికీ బొత్తిగా సంబంధంలేదని గ్రహించాను.

నీవు చూడడానికి అతి సామాన్యంగా వున్నావు.

కాకుంటే అందంగా వున్నావు కలలు కంటున్న పెద్దపెద్ద కళ్ళతో.

నీ అమాయకమైన కళ్ళలో అంత శాస్త్రం దాగివుందా?

నీ మనసు ఇన్ని అభినయ రహస్యాలను మధించిందా?

ఎప్పుడు?

ఈ జన్మలోనేనా?!

నీవు మాత్రం వెర్రిబాగుల వాడిలా పద్మానికంటిపెట్టుకొని కూర్చున్నావు.

నీ ముఖం చూస్తుంటే నాకెందుకో తమాషా పట్టించాలనిపించింది.

"ఊఁ! ఆలయ పూజారులు అమ్మవారి రాకముందు నీకు చెప్పలేదా, ఇక్కడ వుండకూడదని?"

"తెలియదు. నేనిక్కడ వున్నట్లు పూజారులు చూడలేదేమో!"

"మంచిది. నేను చెపుతున్నాను కదా ఇప్పుడు".

"మీరు...?"

"నేను ఇందులూరి అన్నయ్యగారి సోదరిని"

నీవప్పుడు భయంతో వణికిపోయావు సోమూ! ఇందులూరి అన్నయ్యగారి మేధాశక్తి చూచి రుద్రమదేవి అప్పటికే తన కుమార్తె రుయ్యమ్మగారిని అన్నయ్యకిచ్చి వివాహం చేయాలని నిశ్చయించుకున్నది. ఈ విషయం అందరికీ తెలిసిపోయింది. నీకు కూడా తెలుసు కాబట్టే భయపడ్డావని గ్రహించాను.

వినయంగా నమస్కరించి వెళ్ళబోయావు.

పోనీయకుండా అడ్డం నిలిచాను -

"నేను నీతో మాట్లాడాలి కూర్చో".

"నాతోనా!" భయంతో అన్నావు.

"అవును, నీతోనే".

"అన్నయ్యగారి సోదరీ మణులు మీరు. నా బోటి సామాన్యునితో మాట్లాడేందుకే ముంటుంది?"

"ఉన్నది..."

నీవు నా వేపు ప్రశ్నార్థకంగా చూచావు.

ఆచూపులో అనుమానం, భయం, అమాయకత్వం, పసితనం.

"చూడు, నీ పేరు సోమేశ్వరుడన్నావు కదూ? నిన్ను నేను సోమూ - అని పిలుస్తాను. సోమూ! మా సోదరులు రుయ్యమ్మగారిని ప్రేమిస్తున్నారు. కాని మా కులం వేరు, రాణి గారి కులం వేరు. అలాంటిది, ఈ ప్రేమ ఫలిస్తుందంటావా? ఈ వివాహం చేయవచ్చునంటావా?"

"అమ్మాయిగారూ! ఇవన్నీ చాలా చాలా పెద్ద విషయాలు. నేను చాలా చిన్నవాణ్ణి. వీటిని చర్చించేందుకు తగను".

"కావచ్చు. కాని నాకు నీ అభిప్రాయం కావాలి. అంటే ఈ విషయాలగూర్చి మా రాజధానిలో సామాన్యుడు ఏమనుకుంటాడో వినాలని మా అభిప్రాయం."

"అలా అయితే మీరు భోజరాజులా మారు వేషం వేసుకుని సంచారానికి వెళ్ళండి. అంతేకాని ఇందులూరి అన్నయ్యగారి చెల్లెలు వచ్చిందంటే మాత్రం ఎవరూ చెప్పడానికి సాహసించరు!"

నీవు చెప్పిన మాటకు నేను అప్రతిభురాలనైనాను.

"నీకు తగిన పారితోషికం ఇస్తాను, చెప్పు!" అన్నాను నేను.

నీవు నవ్వావు. ఆ నవ్వులో ఏదో తిరస్కారం వుంది. అభినయ శాస్త్రం తెలిసిన నేను నీ మనోభావాలను ముఖ దర్పణంలో తేలికగానే పోల్చుకున్నాను.

"ఏం మాడలంటే నీకంత నిర్లక్షమా?"

"కాదు. కాని మాడల కోసమే అన్ని పనులూ చేయలేను నేను. ఉదాహరణకు ఈ శిల్పాలు చెక్కడం. ఇది మా నాయనగారు గుండయ్యగారి ఆజ్ఞతోనే, గణపతి దేవులవారి ఆజ్ఞతోనే చేస్తున్నానని అనుకోవద్దు. నాలో తెలియని ఏదో తపన ఇలా రాళ్ళను చెక్కుతుంటేనే కాని తీరడం లేదు. అందుకే ఈ చెక్కడం".

"ఏమిటీ! మల్యాల గుండయ్యగారు మీ నాయనగారా?"

"అవును."

ఇప్పుడు ఆశ్చర్య పడటం నా వంతయింది. సోమూ! నిన్ను ఆట పట్టిద్దామని నేను ఇందులూరి అన్నయ్యగారి చెల్లెలిని అన్నాను, కానీ తీరా నీవు గుండయ్యగారి కొడుకుననే సరికి అప్పుడు నాకు భయం పట్టుకుంది. గుండయ్యగారి శక్తి నాకు బాగా తెలుసు. రుద్రమ్మ దేవిగారికి అన్నయ్యగారు మేధా స్థానమయితే గుండయ్యగారు కుడిచెయ్యి.

సోమూ!

అప్పుడు నీవు వివరంగా నీ బాల్యాన్ని గూర్చి, శివాచార్యుల వారు నీ శిల్పాన్ని ప్రశంసించి రాజధానికి తీసుకురావడం గూర్చి నాకు చెప్పావు.

సోమూ! నీవు మాట్లాడుతుంటే రాతికోటపైన గిజిగాడు ముక్కుతో గూడు అల్లుతున్నట్లుంది.

ఏకశిలలోని సంపెంగ తోటలో హరిణాలు గడ్డి పరకలు కొరికినట్లుంది.

భద్రకాళి చెరువులో హంసలు సుతారంగా నడుస్తున్నట్లుంది.

సోమూ! గుర్తుందా ఇదంతా?"

"ఆఁ-ఆఁ! గుర్తొస్తున్నది".

"అలాగా! సంతోషం. అయితే అప్పుడేం జరిగిందోచెప్పగలవా?"

"చెప్పలేను".

కామసాని నిట్టూర్చింది. కొంచెం ఆగి మళ్ళీ చెప్పసాగింది.

"బాగా గుర్తుకు తెచ్చుకో. అప్పుడు ఆలయానికి ప్రదక్షణం చేస్తూ అమ్మగారూ, అమ్మాయిగార్లూ, మా అమ్మ అటు వచ్చారు. నిన్నూ, నన్నూ చూచారు. ఆలయపూజారి వణికి పోయాడు.

అప్పటికి బాగా చీకటి పడింది.

గుడిలో రత్న దీపాలు వెలిగాయి.

ఆముదపు ప్రమిదలతో రత్నాలు గుడిని పట్టపగలు చేస్తున్నాయి.

"ఎవరితడు?" రాణీగారు ప్రశ్నించారు.

కాగడాలు పట్టుకున్న చెలికత్తెలు సమీపానికి వచ్చారు.

నీ గూర్చి, పూజారి భయపడుతూ, భయపడుతూ చెప్పాడు.

"సోమేశ్వరుడు ఇక్కడ వున్నాడని నాకు తెలియనే తెలియదు మహారాణీ! అపరాధం మన్నించండి".

మహారాణి నావైపు చూచింది.

అప్పుడామె స్త్రీ వేషంలోనే వున్నారు. వీణావళి రవికె, మరకత పట్టుచీరె ధరించి వున్నారు.

నీవు రాణీగారికి నమస్కరించావు.

మల్యాల గుండయ్యగారికీ, నీకూ గల అనుబంధాన్ని పూజారి రాజుగారితో చెప్పాడు.

"అలాగా!" అని రుద్రమదేవి చిరునవ్వు నవ్వారు.

ఆమె ముఖాన దరహాస చంద్రిక వికసించడంతో నా లోపలి భయాంధకారం పారిపోయింది.

"ఏయ్ పిల్లా! ఏం చేస్తున్నావిక్కడ?" రాణీగారు నన్నుచూచి ప్రశ్నించారు.

"ఇక్కడేదో విచిత్ర శిల్పవిన్యాసంవుంటేనూ, చూస్తున్నాను" మెల్ల మెల్లగా అన్నాను.

"ఏదీ విచిత్ర శిల్ప విన్యాసం? ఈ సోమేశ్వరుడేనా?" రాణీగారు ఆ మాట అనగానే నా గుండె ఝల్లుమంది.

సోమూ! రాణీగారు ఏ ముహూర్తాన ఆ మాట అన్నారో కాని నీవే నాబతుకుకొక విచిత్ర శిల్పవిన్యాసానివైనావు.

రాణీగారు ముందుకు సాగారు.

వెంటనే ముమ్మడమ్మగారు -

రుయ్యమ్మగారు -

మా అమ్మ -

చెలికత్తెలూ -

పూజారీ -

నేనూ వారి వెంట వెళ్ళిపోయాను.

ఆ రాత్రి నాకు నిద్రపట్టలేదు.

నీ వు చెక్కుతున్న బొమ్మల గూర్చే ఆలోచిస్తూ పడుకున్నాను. తెల్లవార్లూ ఏవేవో కలలు.

నేనూ అభినయంపట్టి నిలుచున్నట్లు -

నీవు ఉలితో నన్ను శిలలో నిక్షేపిస్తున్నట్లు -

సోమూ!

ఆ తర్వాత తరుచు నేను ఆలయానికి వచ్చేదాన్ని -

నిన్ను పలుకరించేదాన్ని.

ఇలా కొన్నాళ్ళు జరిగాయి.

కాలంతోబాటు నా వయస్సూ పెరిగింది.

మనస్సుతోపాటు మమతా పెరిగింది.

శిల్పిగా నీ పేరూ పెరిగింది.

ఒకనాడు నీవు నన్నడిగావు -

"కామసానీ! ఆనాడు నన్నెందుకు భయపెట్టావు, నీవు ఇందులూరి అన్నయ్యగారి చెల్లెలినని?"

"నీవు చెప్పలేదా - గుండయ్యగారి కొడుకునని?"

"ఔను. గుండయ్యగారికి నామీద పుత్ర ప్రేమవుంది".

"అలాగే అన్నయ్యగారికీ నామీద సోదరి ప్రేమవుంది" అని నేను నవ్వాను.

"అన్నయ్య - రుయ్యమ్మల ప్రణయం ఫలించింది" అన్నాను నేను.

కావాలనే నేనాసంభాషణ మొదలు పెట్టాను.

"అలాగా!" అన్నావు నీవు.

"ఔను. అన్నయ్య బ్రాహ్మణుడు. అతడు, ఎంత రాజకుమార్తె అయినా రుయ్యమ్మను చేసుకోవడం సంభావ్యం కాదని కొన్ని వర్గాలు వ్యతిరేక ప్రచారం మొదలు పెట్టాయి. మూడు లక్షల సైన్యంతో వచ్చి ముట్టడించి కూడా పరాజయం పొంది పారిపోయిన దేవగిరి యాదవ మహాదేవరాజే ఈ అరాజకం సృష్టిద్దామని ప్రయత్నిస్తున్నాడని ఓ వార్త!

అయితే విశ్వేశ్వర శివాచార్యులవారు ఈ వివాహాన్ని సమర్థించారు. "రుయ్యమ్మ వీరశైవదీక్ష స్వీకరించింది. అన్నయ్యకూ దీక్షను ఇస్తాను. దీక్ష స్వీకరించిన వెంటనే ఆయన తన బ్రాహ్మణ కులాన్ని కోల్పోతాడు. రుయ్యమ్మ, అన్నయ్యలు వీరశైవ కులస్థులవుతారు. వారిది శివకులం, శివగోత్రం. సర్వకులాలకన్నా శ్రేష్ఠమైన స్వయంభూ కులం" అన్నాడు. అని విశ్వేశ్వర శివాచార్యుల వారు బసవేశ్వరుని కన్నడ వచనం ఒకటి చదివారు. ఆ వచనానికి అర్థమేమంటే -

"కాచగ కమ్మరి, ఉతికిన చాకలి
నేయసాలె వేదమ్మున బాపడు
కర్మచేతనే కులభేదమ్ములు
కులీను డొక లింగస్థుడేకదా!"

ఆ తర్వాత శివాచార్యుల వారు రుద్రమదేవికి మరొక వచనం చదివి వినిపించారు.

"డోహర కక్కయదే గోత్రమ్మో
మేదర చెన్నయదే గోత్రమ్మో
భక్తులైన మనదెల్లర దొకటే
ప్రభువగు సంగమదేవుని గోత్రము".

రుద్రమదేవి ఈ వచనాలు విని నవ్వింది.

"శివాచార్యా! మీరు దైవాంశ సంభూతులు. మీతో నేను తత్వ విషయాలలో వాదించలేను. మా బసవయ్యగారి కన్నడ వచనాలు విన్పించారు. ఎందుకంటే ఇది కులాంతరవివాహం కాబట్టి. కాని ఇక్కడ జరుగుతున్నది అనులోమ వివాహం! మనది శ్రౌత శైవం, బసవయ్యది లింగాయత శైవం. కేవలం నా సంతృప్తికోసమే మీరిలా అంటున్నారు" అన్నారు మహారాణి.

"శ్రౌతశైవంలో అన్నయ్య - రుయ్యమ్మల వివాహాన్ని నిషేదించే సూత్రాలేవీ లేవే?" అన్నారు శివాచార్యులు చిరునవ్వుతో.

రుద్రమదేవి మాట్లాడకుండా తలవంచుకుంది.

"సోమేశ్వరా! త్వరలో మన ఏకశిలలో కళ్యాణ వీణలు మ్రోగబోతున్నాయి" అన్నాను నేను.

అది విని నీవు నవ్వావు.

"నాకీ విషయం తెలుసు కామసానీ! కళ్యాణ వేదికా నిర్మాణానికై నాకు ఆజ్ఞ వచ్చింది" అన్నావు.

" అలాగా! నాతో చెప్పలేదే?" అన్నాను.

"చెప్పనిస్తేనా - నీవే చెపుతున్నావు వచ్చినప్పటి నుంచి" అన్నావు.

కొంచెం సేపు ఊరుకొని -

"ఈ పెళ్ళిపై నీ అభిప్రాయం ఏమిటి?" అని అడిగాను.

"పెద్దవారి పెళ్ళి. నా అభిప్రాయం ఏముంది?" అన్నావు.

"అలా కాదు. రుయ్యమ్మ, అన్నయ్యనెందుకు ప్రేమించింది?"

"ఏం? అన్నయ్య రుయ్యమ్మను ప్రేమించాడేమో?" అన్నావు నీవు.

నేను సిగ్గుపడ్డాను.

నీవే అన్నయ్యవైనట్టు, నేనే రుయ్యమ్మనైనట్లు, నాలో నేను కొన్ని క్షణాలు ఊహించుకున్నాను.

"ఇది కేవలం ప్రేమ వివాహమని నేను అంగీకరించను. కొంతవరకూ వీరశైవ వివాహం. మరికొంతవరకూ రాజకీయ వివాహం" అన్నావు నీవు.

"అంటే?" అని అడిగాను నేను.

"అంటే... అన్నయ్యగారు మహామేధావి. ఈ వివాహం తరువాత ఆయన మహారాణిగారి వద్ద అల్లుడుగాకాక ప్రధానమంత్రిగా వుండవచ్చు. అన్నయ్య ప్రభావంతో కొన్ని చుట్టు ప్రక్కల రాజ్యాలు మన కాకతీయ సామ్రాజ్యంతో మైత్రి నెరుపుతాయి" అన్నావు నీవు.

అదివిని, నేను నివ్వెరపోయాను.

సోమూ! నిజంగా నీవింతటి రాజకీయ తంత్రాన్ని ఎలా ఊహించగలిగావు? నేను కాదుగదా, మా అమ్మ చామకాంబ కూడా ఊహించలేని విషయమది!

"ప్రేమించి పెళ్ళిచేసుకోవడం మంచిదా? -
పెళ్ళిచేసుకొని ప్రేమించడం మంచిదా?"

అని అడిగాను.

"ప్రేమ, పెళ్ళి రెండూ వేరు వేరు పదాలు కావు, ఒకటే!" అన్నావు నీవు.

"ఎలా?" అని నేను ప్రశ్నించాను.

"మనస్సూ, బుద్ధీ, ఆత్మా - ఎప్పుడు మనం మరొకరితో లీనం చేస్తామో, అదే ప్రేమ. ఆ రకంగా లీనం చెయ్యడానికి పెళ్ళి తోడ్పడుతుంది.

ఒకవేళ ఆ రకంగా ముందు లీనమైతే పెళ్ళి ఆ తాదాత్మ్యానికి అధికార ముద్రనిచ్చి శరీరాలను కూడా కలిపేందుకు తోడ్పడుతుంది" అన్నావు నీవు.

"ఇలా నీవెక్కడ చదివావు?" అన్నాను నేను.

"చదువా! నేనెప్పుడు చదివాను?"

"మరి ఎలా చెపుతున్నావు?"

"ఇది చెప్పడానికి చదువెందుకు? మనస్సుచాలు"

"అయితే సోమేశ్వరా! నీవెప్పుడయినా, ఎవరినైనా ప్రేమించావా?" అసలు సంభాషణలోకి దింపాను.

"ఆఁ - ప్రేమించాను" అన్నావు నీవు.

నా గుండె గుభేలుమంది.

"రాణివాసం పిల్లనా?"

"కాదు కొండపిల్లను"

"కొండ పిల్లలెవరున్నారు ఏక శిలలో?... మైలసంతనాడు అడవులనుండి కొండలనుండి వచ్చిన ఎవతెనైనా చూచావా?"

"వాళ్ళు కాదులే..." అని కొంచెం ఆగావు.

"ఆ పిల్ల పేరేమిటో?" అనుమానంగా అడిగాను.

"గిరిజ" అని నవ్వుతూ నీవు చెప్పావు.

"గిరిజ... గిరిజ..." అని మనస్సులో రెండుమార్లు అనుకున్నాను.

నాకిక నీ దగ్గర కూర్చోబుద్ధి పుట్టలేదు.

చివాలున లేచాను, చక చకా నడిచాను.

"ఏయ్ పిల్లా!" అన్నావు నీవు, కాంచీనూపురం కదులుతూ పోతున్న నన్ను చూచి.

నేను నీవైపుచూచి ముక్కూ, మూతీ విరిచి సాగిపోయాను. జారుతున్న శ్రీవన్నియ పైటకొంగు సరిచేసుకొని - దూరం నుంచి నీవు నవ్వుతున్న శబ్దం నాకింకా ఇప్పటికీ చెవులలో మారుమోగుతూనే వుంది -

"సోమూ! నీకింత మతి మరుపు ఎలా వచ్చింది సోమూ?"

"ఆఁ! తర్వాత ఏం జరిగింది?" మాధవ్ ఆసక్తితో ప్రశ్నించాడు.

"తర్వాత ఏక శిలకుపోయి గిరిజ అన్న పేరుగల ఆడపిల్లలు ఏకశిలలో, ఉప్పరవాడలో, పానుగంటి వాడలో, బ్రాహ్మణవాడలో, మట్టివాడలో ఎక్కడ వున్నారా - అని విచారించాను. మైలసంతకూ, మడిసంతకూ పోయి కొండలనుండి, కోనల నుండి వచ్చి వ్యాపారం చేస్తున్న ఆడవాళ్ళ పేర్లన్నీ అడిగాను..."

"ఊఁ! తర్వాత?" మాధవ్ మళ్ళీ ప్రశ్నించాడు.

పదిహేను నిమిషాలు అయిపోయింది. కామసాని అదృశ్యమైంది.

## మాతృప్రేమ

అమ్మా! అమ్మ, అనే నీ ప్రేమ పిలుపు
అవనిలో ఎక్కడా దొరకని ఆనందాన్ని
అమృత నయాగరా జలపాతాలుగా
అణువణువు మానసిక, శారీరకమంతా కురిపిస్తుంది.

అవి ఇవి అది ఇది కావాలని
అక్కడకు, ఇక్కడకు తీసుకువెళ్ళమని
అలాఇలాఉండు అని చెప్పనే చెప్పను
అలసిసొలసి ఆయువుతీరి కనురెప్పమూసే వేళైనా.

అడుగుతాను మరిమరి అడుగుతాను
అరక్షణంకూడా తీరికలేని పనులున్నా
ఆ బంధాలు ఈ బంధాలు నిన్ను అల్లుకున్నా
అప్పుడప్పుడు అరసెకను అయినా అమ్మా! అనే నీ పిలుపు కావాలిఅని.

ఆ పలుకు వింటేచాలు నామది ఉప్పొంగి—
ఆనంద ఝల్లరులతో నా హృదయమంతా నిండి
అజ్ఞాన తిమిరాన్ని ఆవలకు త్రోసివేసి
అనంతకోటి వెలుగులతో నా హృదయ సూర్యుడు వెలిగిపోతాడు.

– రాజ్యలక్ష్మి రంగారావు
Jamaica Estates, NY.

## SWEET SIXTEEN

**Congratulations to *Smita* who celebrated her sixteenth birthday in February at Akbar. More than 200 physicians, pharmacists, and executives from pharmaceutical industry attended the celebration. Smita is in the top ranks at Newark Acadamy, Livingston, NJ doing 10th grade. Her parents, N.K. Rao Ramanadham and Aruna became our Life Members in the early days of TFAS. Her brother Mahesh is also seen in the picture.**




## పెర్వర్టెడ్ జీనియస్!

*ఒ అభ్యుదయకవీ!*
*విమర్శకాగ్ర చక్రవర్తీ!*
*కల్పవృక్షాల్ని కాదని,*
*విషవృక్షాల్ని ఆశ్రయించే అవివేకీ!*

*ఉన్న చిన్నబుర్రని*
*పరాయిదేశాలకి తాకట్టు పెట్టుకున్న*
*– కుహనామేధావీ!*

*మేలుకో!*
*ముంగిట్లో పంచభక్ష్యాలుంచుకుని,*
*అంగట్లో బెల్లంకోసం ఏడ్చినట్లు*
*విజ్ఞానానికి కాణాచి అయిన*
*సొంతభూమి వదలి*
*పరాయిపంచల ఎంగిలి కూటికి*
*ఆశపడతావెందుకో!*
*చేతనైతే,*
*పరం పరానుగతంగా మనవైన*
*సత్సాంప్రదాయ సంస్కృతీ మందసాల్ని*
*తెరిచి,*
*సువాసనలొలికే సాహితీమకరందాన్ని*
*సమాజానికి అందియ్యి!*
*లేకపోతే,*
*ఏమీతెలియదని తెలిసికూడా*
*అన్నీ తెలుసునని పల్కుతూ*
*ఆత్మవంచన చేసుకోకు!*

*-దివాకర్ పేరి*
*Fords, NJ*

Welcome

సుస్వాగతం

MEMBERS OF
TELUGU ASSOCIATION OF GREATER DELAWARE VALLEY, INC.
CORDIALLY INVITE YOU WITH FAMILY AND FRIENDS
FOR THEIR
UGADI, SILVER JUBILEE
AND
4TH NORTH AMERICAN TELUGU CULTURAL COMPETITIONS
IN
LIGHTMUSIC, FOLK DANCES, AND PLAYS

MAY 11, 1996

NORTH PENN HIGH SCHOOL

1340 VALLEY FORGE ROAD

LANSDALE, PA 19446

RECEPTION 12:00 NOON

CUTURAL COMPETITIONS

12:30 PM TO 9:00 PM

FREE SNACKS 12 TO 4 PM
(ONE (1) PER PERSON)

DINNER 5 PM TO 6:30 PM



**Executive Committee Contact Numbers**

| | |
|---|---|
| Patri Prasad | (215) 672-4365 |
| Vijay Rajkumar Guttha | (215) 699-7980 |
| Janardhana Rao Allada | (215) 362-9182 |
| Ramu Gedala | (609) 782-8274 |
| Harnath Doddapaneni | (215) 442-1499 |
| Balreddy Kamireddy | (302) 234-3132 |
| Damu Gedala | (609) 782-8274 |
| Srivalli Pillutla | (610) 363-1162 |
| Sarma Patibanda | (302) 453-1550 |
| Srinivas Pothukuchi | (215) 382-7319 |
| Krishnamraju Vegesna | (215) 361-8049 |
| Murty Kaza | (610) 799-3560 |
| Ratna Kosaraju | (610) 777-6556 |
| S.Narayanaswamy | (215) 222-0359 |
| Akkaraju Sarma | (215) 663-8252 |




**Do not go gentle into that good night**

మూలం: డిలాన్ థామస్          తెలుగు: కనక ప్రసాద్

నిదానంగా నడచిపోకండి నాన్నా
                    సంజ చీకట్లలోకి
నిప్పు రవ్వల వలే జ్వలిస్తూ రాలాలి చివరి వెలుగుల్లోకి
ఉదాసీనంగా ఒరిగిపోకండి నాన్నా
                    దిగులు కన్నులతోటి
వృద్ధాప్యమొక దివిటీలాగ మండాలి ఉద్దీప్తకాంతిలో
                    లోకాలు నిండాలి రాత్రివాలేసరికి

బుద్ధిమంతులు చివరిమజిలీలలో
                    తెలియనేతెలిసినా రాత్రిదేగెలుపనీ
నిదుర కన్నుల ముందు తమ నిర్వాణఖడ్గాలు
                    ఏ మెరుపులూ మెరిపించలేవనీ
ఉదాసీనంగా నడచిపోబోరుగా వాళ్ళు సంజచీకట్లలోకి

నీతిమంతులు తిమిర సాగర తీరాల వెంట తమ
చేతలే చిటి చిట్టి ప్రమిదలై నర్తించటం తెలిసి
నిప్పు రవ్వల్లాగ జ్వలిస్తూ తలలెత్తిపోరా చివరి వెలుగుల్లోకి

శక్తిమంతులు ఎగిరి దూరసంధ్యా గగన తారకా
                    హారాలు గుప్పిళ్ళతో తెచ్చి
ధరణి కాటుక కన్ను వెలిగింప కలలుగను
                    స్వాప్నికులు సాహసులు
త్రోవలోనే తళుకు రాలిపోయిన మాట
                    గమనించినా వాళ్ళు
కన్నీట తలవంచి నడచిపోబోరుగా సంజ చీకట్ల లోకి

దుఃఖజీవులు తుదకు మరణశయ్యల మీద
                    కన్నీళ్ళు తుడుచుకొని
శోకాశ్రుబిందువులు లోకాల నెరియలను
                    వర్షించటం చూసి
నిప్పురవ్వల వలె జ్వలిస్తూనే పోరా
                    చివరి వెలుగులలోకి

పెంజీకట్ల వెనుక జీమూత శిఖరాగ్ర
                    నిశ్శబ్దముల డాసి
శాపాలు దీవెనలు కలగలిపి రువ్వుతూ
                    నవ్వేటి కాలాంతకుని కేసి
నిదానంగా ఒదిగి నడచిపోకండి
                    నాన్నా సంజ చీకట్లలోకి
నిప్పురవ్వల్లాగ జ్వలిస్తూ రాలాలి
                    చివరి వెలుగుల లోకి

## L O V E

by Bulusu Lakshman

The winning smiles unfold the
closed lips which blot out
three felicitous words - I LOVE YOU.
And the words scamper back and forth
across the loom of imagination.

As time ticks away, multifacted designs
dance to life.

A flower blushing unseen, loosely
throws out its hue unbeholden,
depriving the languid butterfly
to squat on it.

Gold old peers awaken from
shuffled pages of history books, to
make audible their words
left unsaid.

Mute and dumb gods filter out
from prehistoric legends to get
immortalized in images, carved by
the art of sacrosanctity.

Somewhere in the sequestered wilderness
a benign lover strums his flute
with alliterations of welcome
to a reciprocating beloved -
To coagulate their love flowing in timely gestures, into
never melting dreams, in a silent embrace.

The country, in all its plumage
pops about, inbetween the vast amplitudes of
past and future.

Lastly, a feathered friend distills out
the sweet memories of
bygone days, whick tickled
with deeds of a friend indeed.

As I behold these sights
tears trickle down the cheeks -
Tears that glow like the dew
on blades of grass -
To enshrine
the flower blushing unseen, the gold
old peers, the mute and dumb gods,
the benign lover and
the reciprocating beloved, the country
spilled out in all its glory; and the feathered friend.

And as the dew gets devoured by
the gleaming rays of an early morning -
the I cannot beseech the YOU of
those three blotted out words.
For the glimmer of the visions seems
to fade into a darkness.
Darkness where the zither of
silence plays the elocution and strength
of the single syllable LOVE
flanked by I and YOU.

## మినీకథ

# వడ్రంగిపిట్ట



–ఆర్.ఎస్.కె.మూర్తి

**అప్పటికి అయిదారు గంటలుగా అతలాకుతలం అయిపోతూనే వున్నాడు ఆనందం మేస్టారు.**

**పాదు పదమూడు రూపాయిలకు ప్రలోభపడ్డాడు కదా, తన మాదు పగులుతుందని ఆయన కకావికలు అయిపోతూనే వున్నాడు – అప్పటికో అయిదారు గంటలుగా.**

స్కూలుకి వెళ్ళిందే తడవుగా వచ్చాడు సుబ్బారావు బ్లాక్ వారెంటులాంటి వార్తతో. "గురూగారు, మరో మూడొందలిచ్చుకోవాలి మీరు".

మా మేస్టార్లందరిలోకి పిన్నవాడు సుబ్బారావు. మార్చి నెల వచ్చిందంటే, మా ఎయిడెడు మేస్టర్లకు విద్యాశాఖవారితో బోలెడన్ని బేరసారాలు అవసరమవుతుంటై. అవన్నీ సుబ్బారావే చూస్తుంటాడు మా స్కూల్లో.

ప్రభుత్వంవారు సంవత్సరం పొడుగూనా, డి.ఎ. శ్లాబ్‌లు పెంచుకుంటూ పోతుంటారు గదా – ధరల అదుపునకు, ద్రవ్యోల్బణం తగ్గింపునకు. మిగతా అందరు ఉద్యోగులూ ఏ నెలలో పెరిగిన డి.ఎ. ఆ నెలలోనే పుచ్చేసుకుంటుంటారు. మా ఎయిడెడు మేస్టర్లది – మాదో ప్రత్యేక హోదా. అన్నీ కలిపి బకాయిల పేరుతో మేము మార్చి 31న పుచ్చుకుంటూవుంటాం. ఆనాటికేదన్నా ఫ్రీజ్ వస్తే, మరునటి సంవత్సరం మార్చి 31న అందుకుంటూ వుంటాం. పెరిగిన డి.ఎ. ఏ రెండు శాతమోనే అయినా, ఇట్లా బకాయిలుగా పుచ్చుకునేసరికి అది ఏ రెండుమూడు వేలో అవుతుంది – ఒక్కో మేస్టరికి. అంత డబ్బూ అయ్యవార్లకి ఉత్తపుణ్యానికి ఇవ్వడం బాధాకరమవుతోంది జిల్లా విద్యాశాఖవారికి. కని పెంచిన కూతుర్ని కోన్‌కిస్కా (అల్లుడు)గాడికి అప్పజెప్పవలసివచ్చినట్టు వారు బాధపడిపోతారు పాపం! అంచేత వారా బకాయిల్లో బోనస్‌లు పుచ్చేసుకుంటారు. అట్లా వారు ఏడో, పదో లక్షలు ఏడాదికి కతికేస్తుంటారు.

మొన్న హైద్రాబాదు వెళ్ళేముందే చెప్పాడు సుబ్బారావు. "గురూగారూ, ఓ రెండొందలు ఇచ్చివెళ్ళండి. ఎందుకైనా మంచిది". ఇచ్చాడు, ఆనందం మేస్టారు. హైద్రాబాదు నుంచి వచ్చాడో లేదో అదనపు కేటాయింపులు. విద్యాశాఖవారు రేట్లు పెంచేశారుట. ఒక్కో ఎస్.ఆర్. (సర్వీస్ రిజిస్టర్)కి నాల్గు వందలు ఫ్లాట్ రేట్ పెట్టేశారుట. ఎల్.ఎఫ్. ఆడిట్‌వారికి తలకో వందవెరసి ఐదు వందలు. ఇచ్చింది రెండు వందలు పోను కరబాకీ. మూడొందలు. లెక్కలు చెప్పాడు సుబ్బారావు.

తప్పతుందా మరి!

తప్పించుకునే మార్గం మా రాఘవయ్య మేస్టారికి తెలును. లంచాలివ్వడం తప్పనాయనా అని ఆయన నీతులు బోధిస్తాడు. నలుగురితోపాటు తనకెట్లాగూ బకాయిలు వస్తయిగదా! ఆయన వాటా కూడా మిగతావారే వేసుకుంటారు – ఏడు తరాలవారికి ఆశీస్సులతో.

* * *

అదనపు డిమాండుతో అటూయిటూ అయిపోయిన ఆనందం మేస్టారుని ఆ తర్వాత కాసేపటికి ఆలోచనల తేనెటీగలు కుట్టసాగినై.

అవును మరి, ముష్టి పదమూడు రూపాయిలకు కక్కుర్తిపడితే ఏమవుతుంది మరి! దేవుడు లేడూ, ధర్మం జయించదూ – కన్నాంబగారి డైలాగు గుర్తుకొచ్చింది ఆనందం మేస్టారికి.

నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్‌లో వస్తూ విజయవాడ వరకే బెర్తు తీసుకున్నారాయన. మార్నింగ్ స్కూళ్ళు కదా! సికింద్రాబాద్ నుంచి ఆరుగంటల్లో విజయవాడ వచ్చే ఆ ఎక్స్‌ప్రెస్ అక్కడినుంచి బందరు చేరడానికో ఆరు గంటలు తినేస్తుంది తాపీగా, తీరికగా. అంచేత విజయవాడలో దిగి బస్సుకి వెళ్ళి బడికి అందుకోవాలనే ఆలోచన ఆనందం మేస్టారికి. తీరా మోస్తే తన బెర్తు చుట్టూ అంతా ఒంటరి ఆడవాళ్ళే. తన ముసలితనం తనకో అదనపు సావకాశం ఇచ్చింది ఆడవాళ్ళ మధ్య. ఒక మగవాడన్నవాడు అక్కడున్నాడనే బెరుకే లేకుండా వాళ్ళంతా క్రిందా మీదా పడడం, అవీఇవీ ఏవీ సర్దుకోకుండా విరగబడడం – అదంతా ఆయన ముసలి ప్రాణాలను కూడా జివ్వుమనిపించింది. వాళ్ళంతా పాలకొల్లులో గృహ పరిశ్రమలేవో నిర్వహిస్తారుట. ఢిల్లీలో వ్యాపారాలు చేస్తుంటారు. వాళ్ళ కబుర్లూ– కాకరకాయలూ అవన్నీ ఏవో ఉద్రేకపెట్టినై ఆనందం మేస్టార్ని. అందుకే ఆయన ఆ రైలులోనే బందరెళ్ళిపోవాలనుకున్నాడు – కం వ్వాట్ మే అన్న సాహసంతో. ఎట్లాగూ రిటైరు కాబోతున్నాను గదా హెడ్మాస్టరు గారు ఏమంటారులే అనే దిలాసాతో.

కానైతే అట్లా ఆ పడ(తు)కల బోగీలోనే ప్రయాణం కొనసాగించాలంటే మరో 58 రూపాయిల టిక్కెట్ తీసుకోవాలన్నాడు టి.సి. 80 కిలోమీటర్లకు 58 రూపాయిలా! అమ్మ జాఫర్‌షరీఫ్ అని గొల్లుమన్నది మేస్టారి హృదయం. గంటు పెట్టుకుంది ఆయన ముఖం.

ఆ ముసలి ముఖంమీదేదో జాలి కలిగినట్లున్నది కుర్ర టి.సి.కి. పోన్లెండి మేస్టారూ, బెర్తు చార్జీ తీసేస్తాను. ఓ 23 రూపాయిల టిక్కెట్ కోస్తానని కన్సెషన్ ఇచ్చాడా కుర్రాయన, భూమి కబ్జాదారులకు దాని ఖరీదులో 25 శాతం కన్సెషన్ ఇచ్చినట్టుగా. రంగు పుంజుకుంటున్నది ముఖం. ఇంతలో పాలకొల్లు జట్టులో అందరికంటే మరీ విశృంఖలంగా తనను రాత్రంతా ఊరించిన ఓ అమ్మడు అందుకొంది. "టిక్కెట్లు రాయటాలు, కోయటాలు ఎందుకు సార్! ఆ టి.సి.గారికో పది రూపాయిలివ్వండి" కట్నం బేరం కుదిరిన పెళ్ళికొడుకులా సిగ్గుపడిపోయాడు కుర్ర టి.సి.

అట్లా ఓ పది అతనికి కొట్టి తానో పదమూడు కొట్టేశాడు ఆనందం మేస్టారు. జాఫర్‌షరీఫ్‌గారి కిట్టీ నుండి! పగలబడి నవ్వుతూ విరగబడి తుళ్ళుతూ మురిపించే అంగనల మధ్య మరో రెండు గంటల మురిపాలకోసం.

* * *

అవునుగాని సుబ్బారావ్, మన డబ్బు మనకివ్వడానికి కూడా ఈ గుమాస్తాలను మేపటమేమిటోయి. ఎప్పటికి పోతుందో ఈ దురన్యాయం? అన్న ఆనందం మేస్టారి ప్రశ్నకాని ప్రశ్నకు సమాధానం సుబ్బారావు చెప్పలేదు.

"నువ్వు 13 రూపాయిలకు కక్కుర్తిపడడం మానేసినప్పుడు" టక్కున సమాధానం చెప్పింది వడ్రంగిపిట్ట మనసు! బండబారిపోనటువంటి ధర్మ చింతన ముక్కుతో!

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

NEETHA CORALS

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

(718) 779-2947

LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna Metlife

(908) 821-0873

3084 Highway 27
Kendall Park, NJ 08824

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

TELUGU FINE ARTS SOCIETY

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

తెలుగు కళా సమితి

## MEMBERSHIP APPLICATION FORM

19___(New/Renewal)

MEMBER: ____________________
(Dr./Mr./Mrs./Ms.) Last First

SPOUSE: ____________________
(Dr./Mr./Mrs./Ms.) Last First

____________________
Maiden Name

CHILDREN/: DATE OF BIRTH ____________________

ADDRESS: ____________________
No. Street

____________________
City State/Zip Code

PHONE: ____________________
Home Office

OCCUPATION: ____________________
Member's Spouse's

**I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)**

SIGNATURE:________________ DATE:________

**MEMBERSHIP: ( ) LIFE $150 ( ) FAMILY $25/YR**
**US RATES ONLY ( ) SINGLE $20/YR ( ) STUDENT $15/YR**
**CANADA: ADDITIONAL $50 FOR LIFE AND $10 FOR OTHER MEMBERSHIPS**

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
450 Westend Ave. # 60, North Plainfield, NJ 07060

Children of the members automatically becomes members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

*********************************************

Change in Address:
Name:____________________
Address:____________________

City/State/Zip Code____________________

____________________

**F96047901:**Brother seeks correspondence for sister, 31, 5'4", M.S., employed in New Jersey (willing to relocate), software engineer, slim, attractive, trained in carnatic music, from Telugu brahmin, vegetarian gentlemen. Call (908) 975-9894.

**F96048001:**Uncle invites response for pretty, slim, 26/5'6" Telugu Padmashali family oriented, educated girl. Widowed 4 years ago with two daughters (ages 3 and 4 years), but the grandparents and great grandparents are willing to adopt the children if an alliance ensues. No bars, widowers, divorcees with or without children welcome. Please call (914) 961-4318.

**F96048101:**Engineer brother invites corespondence from 25 to 30 years professionals for sister living in India, 23/5'5" slim, beautiful, educated (Law), Hindu. Caste no bar. Call 908-940-0265.

**F96017404:**Telugu Brahmin parents invite alliance for their daughter, Ph.D.,(USA), 29 yrs, 5'4" working in NYC from same caste, well qualified non-Harithasa professionals with good family background and values, prefarably from East Coast. Pl. Contact: Mrs. K. Malathy, (718) 855-4401.

**F96017504:** Telugu niyogi brahmin parents invite correspondence fromparents of telugu brahmin boys (subsect no bar) 24-26 yrs age, U.S Citizen, Green card or H1 Visa holders for their daughter 21 years. Final Pre Med. Pl.w.r.to "Athreya" 2240 Foot Hill Drive, #E112, Salt Lake City, UT 84109, Ph: (801) 466-2975.

**F96017604:** Parents looking for alliance from Telugu Brahmin professionals for their daughter, 23 yrs. 5'3",fair, pretty, currently pursuing Masters degree. Born and raised in US with strong traditional indian values. Seek a non-smoker, teetotaller, vegetarian US Citizen or PR, Please respond with biodata and photo to the following address.

**F96027703:** Alliance invited from Telugu Brahmin professionals, 25-29 yrs. for a very fair, pretty sister, 23 yrs. Final year law student. Pl.cl.(201) 945-5463 for further details

**F96027803:** Alliance invited from Telugu Brahmin boy for a Telugu Brahmin girl, 28 yrs, very fair and beautiful, Engineer and MBA, well employed in east coast. Vegetarian, Very short marriage annulled. Pl. reply to the following address.

**M95125705:** Sister invites correspondence for 26yrs. 6' tall and handsome, MS Comp. Sc. Engr brother working in Texas from professional Telugu, Brahmin, Non-Bharadwajasa gotra, tall and good looking girls. Pl. Cl. (516) 689-8927 or send biodata to 22 Hillside Rd. Stonybrook, NY 11790.

**M96015804:** Alliance invited for handsome, Telugu Brahmin male, 26 yrs. 5'3½", pharmacist, raised in Canada. Seeking a university degree holder/professional, intelligent, charismatic Hindu Brahmin Telugu woman with indian values. Please call (519) 641-6825.

**M96015904:** Alliance invited from attractive, educated, vegetarian with a fine blend of Indian and Western culture Telugu Brahmin girls for a 34 yr. old, Ph.D., handsome Telugu Brahmin Professional. Pl. w.r.to following address.

**M96016004:** Brother invites correspondence fromeducated women (USA/India) for 44 yrs. US Citizen, Ph.D. Engr in a leading corporation. Widower with two children. No bars. Please call (908) 369-4790.

**M96026103:** Telugu Brahmin (Bharadwaja) parents invite alliance fo son 28 yrs, 5'6" tall, US citizen, computer science professional, well settled with six figure income. Modern and broad-minded family. Caste no bar. Pl. Cl. (609) 716-1767.

**M96026203:** Telugu Brahmin parents invite correspondence from Telugu Brahmin girls with professional background, 21-24 yrs, US. Cit. or PR for their US born son, raised with traditional values, 26 yrs, 5'6", non-smoker, resident physician. Biodata & recent photograph requested to following address.

Address for Corres: 1 Wood Lake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent. **TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.**

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters, daughters and sons) the matrimonial ad appears **SIX (New Policy for 1996 as per the request of the membership.)** consecutive times free of charge. If they would like to contiue the ad for another three times in a batch, a written request has to be made. This is only to avoid repetition for a longer period. For non-members, the ad donation is $5 per insert. **We request the members not to insert on behalf of not-immediate family**

---

**Coding: 1st ltr., Male or Female, Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial Number, Next digit: No times it appeared.**

## *TFAS Welcomes the Members of the Dwaram Trust*

**We are very pleased to announce the arrival of members of the Dwaram Trust -- Dwaram Mangathayaru, Dwaram Srinivasa Rao, Dwaram Bhavanarayana Rao, Dwaram Lakshmi, and Guntuku Venkata Rao -- on April 10, 1996 in New York. As you recall, the Dwaram Trust received The Rajalakshmi Award and Dr. K.V.Rao & Jyothi Rao Award in 1993. Their music concert in New Jersey will be on June 8, 1996 at the Hindu Temple, Bridgewater. They will enthrall the audience with fabulous violin concert in the tradition of the great violin maestro Sri Dwaram Venkata Swamy Naidu garu.**

**Rama K. Jonnada**
**President, TFAS**

## ANSWERS TO THIS MONTH 20 QUESTIONS

1. God Poseidon, king of the sea whose anger stirred up the water and caused earthquakes.
2. The Richter scale.
3. Charles F. Richter
4. The theory says that the earth's crust is made up of many huge plates that are always moving?
5. This theory explains how earthquakes occur. When all the plates are moving the rock is bending slowly. When the rock can bend no further, it breaks and snaps into it's original shape. This is an earthquake.
6. The point on the ground directly above the focus.
7. Primary(P) waves; Secondary(S) waves and Long(L) waves.
8. It is a place where four out of five earthquakes occur.
9. A place where two plates meet.
10. The San Andreas fault in California. It's 700 miles long.
11. It happened on July 28,1976 and it measured 8.2 on the Richter scale.
12. Six and above
13. A Mercalli scale.
14. Italian seismologist Giuseppe Mercalli.
15. When an earthquake originates deep inside the earth, the waves go through water as well land. This is called a tsunami.
16. Tsunami word that means harbor wave.
17. In the Mediterranean on the island of Cyprus, the city of Kourion was wiped in A.D. 365,
18. A tsunami.
19. The Transasmerica Building.
20. A few minutes.


# VIJAYA CORALS

**CORALS/PINK CORALS,JADES,PEARLS**

***AMERICAN DIAMONDS,RUBIES,SAFFIRES,EMERALDS***
***TURQUOISE,TIGER EYE,HEMATITE,GARNETS***
**CORAL ROSES,JADE LEAVES**
**GRADUATED CULTURED PEARL NECKLACES**
***OTHER COSTUME JEWELRY***

**AT DISCOUNT PRICES**

**CALL VIJAYA**
**BY APPOINTMENT ONLY**
**MAIL ORDERS ACCEPTED**
**(718) 523-4022**






Sekhar Vemparala MBA, CFP

## American Express Financial Advisors Inc.

# When You Empty Your Desk, Should You Empty Your 401(k)?

Regardless of why you left your job, don't leave your 401(k) behind; it could limit your options and restrict your financial flexibility at a time when you may need it most.

Discuss your changes and your options with someone who's part of your future, not your past. Call today for a free, no-obligation consultation.

*Personal advice for personal change.*


**Sekhar Vemparala MBA, CFP**

**61, South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652**

**(800) 437-8526**


AMERICAN EXPRESS®

FINANCIAL ADVISORS

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

**HOURS**

| | | |
|---|---|---|
| Mon. – Fri. | : | 10 am - 6 pm |
| Saturday | : | 10 am - 2 pm |

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member ASTA American Society of Travel Agents